ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 10.06.2025 | సంపుటి :11 సంచిక : 322 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

సామాన్యుని స్వరం
జనంసాక్షి tv
JANAMSAKSHI TV

### శాఖల కేటాయింపు, మార్పుచేర్పులపై

# అధిష్టానంతో సీఎం సమాలోచనలు



**కార్యవర్గ విస్తరణపైనా పార్టీ పెద్దలతో చర్చించనున్న ముఖ్యమంత్రి**

**అసమ్మతి రాగాన్ని కూడా అధిష్టానం ముందుంచే యత్నం**

**హైదరాబాద్(జనంసాక్షి):**మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల మిగతా 2లో..

### సీఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్

**మంత్రి వర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు**

2లో

### కొనసాగుతున్న బుజ్జగింపులు

**మల్‌రెడ్డితో మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు**

---

### ఇంజనీర్ల సూచన మేరకే

# ప్రాణహిత స్థల మార్పు



**సీడబ్ల్యూసీ, మహారాష్ట్ర అభ్యంతరాలతోనే తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చాం**

**నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం • కేబినెట్ ఆమోదంతోనే ప్రాజెక్టుకు ఆమోదం**

- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీశ్ వాంగ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని వెల్లడి

**హైదరాబాద్(జనంసాక్షి):** మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజనీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. మిగతా 2లో..

**'కాళేశ్వరం'ను మరో దేశంలో నిర్మిస్తే**

### చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేది

2లో

**కేసీఆర్‌ను బద్నాం చేయడమే భాజపా, కాంగ్రెస్ అజెండా**

**కాళేశ్వరం ప్రయోజనాలు ప్రజలకు తెలుసు**

**అసత్య ఆరోపణలు చేసి.. నోటీసులతో వేధిస్తున్నారు**

**అంతా హరీశే చెప్పాడు..కేసీఆర్ చెప్పేదేమీ ఉండదు: కేటీఆర్**

---

### సిట్ ఎదుట విచారణకు హాజరైన ప్రభాకర్‌రావు



**హైదరాబాద్(జనంసాక్షి):** ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు సిట్ విచారణకు హాజరయ్యారు. ఆయన సుమారు 14 నెలల తర్వాత అమెరికా నుంచి హైదరాబాద్‌కు చేరకున్నారు. పంజాగుట్ట పోలీసుస్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన ఏ1గా ఉన్నారు. ప్రభాకర్‌రావు నుంచి కీలక సమాచారం రాబట్టాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే ప్రణీత్‌రావు, రాధాకిషన్‌రావు, భుజంగరావు, తిరుపతన్నను సిట్ అధికారులు అరెస్టు చేశారు. వీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్‌రావును ప్రశ్నించనున్నారు. ప్రభాకర్‌రావు ఈ కేసు నమోదైన సమయంలోనే అమెరికా వెళ్లారు. ఆ తర్వాత తిరిగి రాకపోవడంతో పోలీసులు ఆయన పాస్‌పోర్టు రద్దు చేయించారు. మిగతా 2లో..

### జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన

# ఘనుడు ప్రభాకర్‌రావు

- అతడి విచారణ వివరాలను బహిర్గతం చేయాలి
- ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు
- ప్రభాకర్‌రావుకు అమెరికాలో కేసీఆర్ కుటుంబం కౌన్సెలింగ్ ఇచ్చింది
- కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు: బండి

2లో

**టీపీసీసీలో 96మంది నేతలకు**

### కీలక పదవులు



కాంగ్రెస్ హైకమాండ్ కీలక నిర్ణయం..

వార్త 2లో

---

### సామాజిక న్యాయం సాధించాం



**11 ఏళ్లుగా సుపరిపాలన, సామాజిక ఉన్నతే లక్ష్యంగా పాలిస్తున్నాం: ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఎన్‌డీఏ 11 ఏళ్ల ప్రస్థానంలో ఆర్థిక వృద్ధి నుంచి సామాజిక అభ్యున్నతి వరకూ ప్రజల కేంద్రంగానే పాలన సాగిస్తున్నాం: ప్రధాని మోదీ ఎన్‌డీఏ 11 ఏళ్ల పాలనలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా అవతరిం చిందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. వాతావరణ మార్పులు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో ప్రపంచ గళంగానూ మారిందని పేర్కొన్నారు. తన నేతృత్వంలోని మూడోవిడత ఎన్‌డీఏ ప్రభుత్వం మిగతా 2లో..

### భవిష్యత్ గురించి కలలు మాని..

# వర్తమానంపై దృష్టిపెట్టండి

**మోదీ పాలనలో జవాబుదారీతనం లేదు.. అది కేవలం ప్రచారమే: రాహుల్**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా ఎలాంటి జవాబుదారీతనం లేకుండా కేవలం ప్రచారం మాత్రమే కొనసాగిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. వర్తమానం గురించి మాట్లాడటం మానేసి.. 2047 గురించి కలలు కంటోందని ధ్వజమెత్తారు. మహారాష్ట్రలోని ఠాణే జిల్లాలో మిగతా 2లో..

---

### హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్

**శంకుస్థాపన చేసిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్**

**తెలంగాణలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలి: తుమ్మల**

**హైదరాబాద్(జనంసాక్షి):**కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ సోమవారం హైదరాబాద్‌లో పర్యటించారు. నగరంలోని ఐసీఏఆర్- భారత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్ ప్రాంగణంలో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్ పేరుతో ఏర్పాటు కానున్న సంస్థకు శంకుస్థాపన చేశారు. ఈ సంస్థ సిరిధాన్యాల పరిశోధన, అభివృద్ధి శిక్షణ, ప్రాచుర్యం కల్పించే మిగతా 2లో..




---

### వచ్చే బడ్జెట్లో జనాభా దామాషా ప్రకారం

# నిధుల కేటాయింపు

**సమ సమాజ నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

- ప్రజల ఎజెండానే చట్టంగా చేసి పరిపాలన సాగిస్తున్నాం
- దేశానికి ఆదర్శంగా నిలిచేలా కుల సర్వే నిర్వహణ
- ఖమ్మంలో గౌడ సంఘ భవన నిర్మాణ శంకుస్థాపనలో డిప్యూటీ సిఎం భట్టి
- హాజరైన మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్



**ఖమ్మం ప్రతినిధి(జనంసాక్షి):**వచ్చే బడ్జెట్లో రాష్ట్రంలోని జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి విద్య, ఉపాధి, సంక్షేమ రంగాల్లో అవకాశాలు పెరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని డి ప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆయన ఖమ్మం జిల్లా కేంద్రంలో గౌడ సంఘం భవన నిర్మాణం పనులకు శంకుస్థా పన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. సమాజం లోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిం చి సమ సమాజం స్థాపించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజల ఎజెండానే చట్టంగా చేసి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పరిపాలన చేస్తుంది అన్నారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా అధికారంలోకి రాగానే బీసీ కుల గణన చేసి వారు జనాభాలో 56 శాతం ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పింది, స్థానిక సంస్థల్లో, ఉద్యోగాల్లో వారికి 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసి కేంద్రానికి పంపామని ఇది ఇందిరమ్మ ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం అని డిప్యూటీ సీఎం తెలిపారు. తెలంగాణ మోడల్ మిగతా 2లో..

**ఆర్టీసిని గట్టెక్కించిన**

### ఘనత కాంగ్రెస్‌దే

గత ప్రభుత్వం వదిలించుకోవాలని చూసింది

సూర్యాపేటలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి

వార్త 3లో

---

**ప్రముఖ జర్నలిస్టు**

### కొమ్మినేని అరెస్టు

**హైదరాబాద్(జనంసాక్షి):** సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. అమరావతి మహిళలను కించపరిచిన కేసులో ఆయన్ను అరెస్టు చేశారు. హైదరాబాద్ జర్నలిస్టు కాలనీలోని ఆయన ఇంటికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ఏపీకి తీసుకువెళ్తున్నారు. ఆయనపై మిగతా 2లో..



---

# ముంబైలో ఘోర విషాదం

**లోకల్ ట్రైన్ నుంచి జారిపడి పక్క ట్రాక్‌పై పడ్డ ప్రయాణికులు**

**అదే సమయంలో వారిపై నుంచి ఎక్స్‌ప్రెస్ రైలు వెళ్లడంతో ఐదుగురు దుర్మరణం**



**ముంబై(జనంసాక్షి):** రైలులో నుంచి జారీ పడి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం ముంబయి లోకల్ ట్రైన్ లో చోటు-చేసుకుంది. సోమవారం ముంబయి లోకల్ ట్రైన్‌లో ప్రయాణికులు కిక్కిరిసిపోవడంతో ఈ ఘటన జరిగినట్లు- తెలుస్తోంది. ముంబైలో రద్దీగా ఉన్న లోకల్ రైలు నుండి పడి ఐదుగురు ప్రయాణికులు మరణించారని రైల్వే అధికారులు తెలిపారు. పుష్పక్ ఎక్స్‌ప్రెస్, కసారా లోకల్ ఒకదానికొకటి దాటుతున్న సమయంలో ముంబ్రా-దివా రైల్వే స్టేషన్ల మధ్య ఈ సంఘటన జరిగింది. రద్దీ కారణంగా పలువురు ప్రయాణికులు జారీ పట్టాలపై పడటంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా మరికొంత మందికి గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### ఇకపై లోకల్ ట్రైన్స్‌కు ఆటోమేటిక్ డోర్స్

**థానే ప్రమాదంతో రైల్వేశాఖ నిర్ణయం**

2లో

---

### మందుపాతర పేలి ఎఎస్పీ మృతి

**ఛత్తీస్‌ఘడ్ సుక్మా జిల్లాలో ఘటన**



**రాయ్‌పూర్(జనంసాక్షి):**వరుస ఎన్‌కౌంటర్లతో మావోలు తుడిచిపెట్టుకు పోయారని భావిస్తున్న తరుణంలో వారు మిగతా 2లో..

---



### శుభాంశు శుక్లా ఐఎస్ఎస్ యాత్ర మరోసారి వాయిదా

2లో

### రణరంగంలా లాస్ ఏంజెలెస్..

**మిన్నంటిన ఆందోళనలతో అట్టుడుకుతున్న నగర వీధులు**



---

**ఉగ్రవాదాన్ని ఆపేవరకు సింధూ జలాలపై**


# చర్చలుండవు

**పాకిస్థాన్ అభ్యర్థనను తోసిపుచ్చిన భారత్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కారణంగా నీటి కటకట ఏర్పడుతుండటంతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వస్తోంది. ఖరీఫ్ సీజన్‌లో నీటి కష్టాలు తీవ్రమయ్యే అవకాశం ఉండటం వల్ల సింధూ జలాలపై నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలని మరోసారి భారత్‌ను కోరింది. పాక్ అభ్యర్థనను భారత్ తోసిపుచ్చింది. ఉగ్రవాదం సమస్య పరిష్కారం అయ్యే వరకూ సింధూ జలాల ఒప్పందంపై నిలిపివేత కొనసాగుతుందని, పాక్‌తో చర్చలు ఉండబోవని స్పష్టం చేసింది. ఇటీవల మిగతా 9లో..



---



### భార్యే హత్య చేయించింది

మేఘాలయ హనీమూన్ కేసులో ట్విస్ట్

భర్త రఘువంశీ హత్యకు భార్యనే కుట్ర పన్నింది 2లో

భార్య సోనమ్‌ను యూపీలో అరెస్ట్ చేసిన పోలీసులు

నేను చంపలేదు.. నన్నే కిడ్నాప్ చేశారు

హనీమూన్ హత్య కేసు నిందితురాలు సోనమ్ వాదన

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
10.06.2025

## ఇంజనీర్ల సూచన మేరకే 'ప్రాణహిత' స్థల మార్పు

హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ- ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ- అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్త నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు.

## మరో దేశంలో 'కాళేశ్వరం'ను నిర్మిస్తే చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేది

హైదరాబాద్(జనంసాక్షి):కాళేశ్వరం ప్రయోజనాలు ప్రజలకు తెలుసని, కేసీఆర్‌ను బద్నాం చేయడమే భాజపా, కాంగ్రెస్ అజెండా అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. హైదరాబాద్: కాళేశ్వరం ప్రయోజనాలు ప్రజలకు తెలుసని, కేసీఆర్‌ను బద్నాం చేయడమే భాజపా, కాంగ్రెస్ అజెండా అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం అంశంపై ఏర్పాటు చేసిన సిట్ ఎదుట సోమవారం మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ కాళేశ్వరం గురించి మీడియాతో మాట్లాడారు. మరో దేశంలో ఈ ప్రాజెక్టును నిర్మించి ఉంటే చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేదని, మన దేశంలో కాంగ్రెస్, భాజపా రాజకీయాలకు పావుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రాజెక్టు అనేది వ్యక్తిగత నిర్ణయం కాదు. మంత్రివర్గ ఆమోదంతోనే నిర్మాణం చేపట్టాం. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం. ఆచరణలో పెట్టే బాధ్యత అధికారులు, యంత్రాంగంపై ఉంటుంది

## శుభాంశు శుక్లా ఐఎస్ఎస్ యాత్ర మరోసారి వాయిదా

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీ యాత్ర మరోసారి వాయిదా పడింది. వివిధ దేశాలకు చెందిన మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి ఈ నెల 10న సాయంత్రం 5.52 గంటలకు (భారత కాలమానం ప్రకారం) నింగిలోకి దూసుకెళ్లాల్సింది. దీని కోసం ఫ్లోరిడాలోని కెనడీ స్పేస్ సెంటర్‌లో స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్‌ను సిద్ధం చేశారు. అయితే, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ ప్రయోగం బుధవారానికి వాయిదా పడినట్లు ఇస్రో వెల్లడించింది. నేడు నిర్వహించాల్సిన ప్రయోగం ఒకవేళ వాయిదా పడితే.. ఈ నెల 11న సాయంత్రం 5.30 గంటలకు (భారత కాలమానం ప్రకారం) మరో అవకాశం ఉన్నట్లు స్పేస్‌ఎక్స్ ఇప్పటికే ప్రకటించింది. దీంతో బుధవారం ప్రయోగం చేపట్టనున్నారు. యాక్సియం-4 పేరిట జరుగుతున్న ఈ యాత్రలో శుభాంశు.. మిషన్ పైలట్‌గా వ్యవహరిస్తారు. ఆయన వెంట మిషన్ కమాండర్ పెగ్గీ విట్సన్, స్పెషలిస్టులు టిబర్ కపు (హంగరీ), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ- విస్నియెస్కీ (పోలండ్)లు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కు పయనం కానున్నారు. 1984లో రష్యాకు చెందిన సోయుజ్ రాకెట్ ద్వారా రోదసీ యానం చేసిన రాకేశ్ శర్మ తర్వాత భారత పౌరుడొకరు అంతరిక్షంలోకి వెళ్లనుండటం ఇదే మొదటిసారి. వాస్తవానికి యాక్సియం-4 మిషన్ కోసం వీరు గత నెల 29నే నింగిలోకి పయనం కావాల్సింది. అయితే, దాన్ని తొలుత ఈ నెల 8కి, అనంతరం 10కి మార్చారు. తాజాగా మరోసారి వాయిదా పడింది.

## మందుపాతర పేలి ఎఎస్పీ మృతి

విరుచుకు పడ్డారు. మందుపాతరలతో మరోమారు అలసజడి సృష్టించారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా దోంద్రా సమీపంలో పోలీసు వాహనాన్ని ఐఈడీతో పేల్చేశారు. ఈ ఘటనలో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు గిరిపుంజే మృతి చెందారు. డీఎస్పీ, సీఐ సహా పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న అదనపు బలగాలు సంఘటనా స్థలికి చేరుకున్నాయి. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. జూన్ 10వ తేదీన మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఆదివారం మావోలు చిక్వార్ గూడ వద్ద పొక్లెయిన్‌ను దహనం చేశారు. దీంతో ఆ ప్రదేశానికి వెళ్లేందుకు.. కాంటా-ఎరబోరా మార్గంలో ఏఎస్పీ ఆకాశ్‌రావ్, మిగిలిన సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ప్రెజర్ ఐఈడీని పేల్చారు. దీంతో ఏఎస్పీ తీవ్రంగా గాయపడటంతో.. సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఆయన తుదిశ్వాస విడిచారు. గాయపడిన వారికి కొంటా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

## సిట్ విచారణకు హాజరైన ప్రభాకర్‌రావు

ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణకు సహకరించేందుకు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో ఆదివారం రాత్రి 8.20 గంటల సమయంలో ఎమిరేట్స్ విమానంలో దుబాయ్ మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. ఐజీ స్థాయిలో పదవీ విరమణ చేసిన అధికారి పోలీసు విచారణకు హాజరవుతుండటం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం.

## జడ్జిల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు

**హైదరాబాద్(జనంసాక్షి):**మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిం దని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగి పోయారని, సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు.

# శాఖల కేటాయింపు,మార్పుచేర్పులపై అధిష్టానంతో సీఎం సమాలోచనలు

ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశు సంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు- మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు- కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు- తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపుల పైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది. ఇదిలావుంటే ఏడాదిన్నర తరవాత విస్తరణతో కొందరు అలకబూనారు. వారిని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ బుజ్జగించారు. రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా పోయిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వాపోయారు. ఇప్పటివరకు స్థానం దక్కని ప్రతి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికే గుండెకాయలాంటి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించొద్దని, రాష్ట్ర జనాభాలో ఈ రెండు జిల్లాల్లోనే 47శాతం ఉన్నారని గుర్తుచేశారు. మంత్రిపదవి విషయంలో అధిష్ఠానం తన మొర వినలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మల్‌రెడ్డి నివాసానికి వచ్చి మంత్రి పదవి విషయంలో బుజ్జగించారు. మల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల డిమాండ్ మేరకే తాను మంత్రి పదవి అడుగుతున్నట్టు చెప్పా రు. కార్యకర్తలు లేకుండా తాము పనిచేయలేమని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది తామేనని చెప్పారు. పార్టీ లైన్‌లోనే ఉండి పనిచేస్తానని తెలిపారు. అధిష్ఠానం పొరపాటు చేయవద్దని కోరినట్టు చెప్పారు. పార్టీలో కొత్తగా వచ్చినవారికి పదవులిస్తే ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలు బాధపడుతున్నారని తెలిపారు. అధిష్ఠానానికి తన గోడును చెప్పేందుకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడిని కోరినట్టు తెలిపారు. మంత్రి పదవి విషయంలో రాహుల్‌గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతిస్తామని, పార్టీకి నష్టం జరుగుతున్నదని అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినా దిద్దుబాటు చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు.

## రణరంగంలా లాస్ ఏంజెలెస్..

**- మిన్నంటిన ఆందోళనలతో అట్టుడుకుతున్న నగర వీధులు**

**వాషింగ్టన్(జనంసాక్షి):** అమెరికాలోని అందాల నగరం లాస్ ఏంజెలెస్ వలసదారుల ఆందోళనలు.. దాడులతో రణరంగంలా మారింది. సిటీలోని వాణిజ్య ప్రాంతమైన డౌన్‌టౌన్‌లో ఎవరూ గుమికూడ వద్దని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు.ఇక్కడ భద్రతా దళాలు ఆందోళనకారులను చెదరగొట్టే క్రమంలో ఓ రిపోర్టర్‌కు రబ్బరు తూటా తగిలింది. ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) విభాగానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న 2,000 మంది ఆందోళనకారులు డౌన్‌టౌన్‌లోని ప్రధాన హైవేను తమ అధీనంలోకి తీసుకొన్నారు. ఇక్కడ సెల్ఫ్‌డ్రైవింగ్ కార్లకు వారు నిప్పు పెట్టారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో 101 ఫ్రీవేను ఆందోళనకారులు అడ్డుకొన్నారు. దీంతో అధికారులు ఆ మార్గాన్ని మూసేశారు. ఆందోళనకారులు పోలీసులపై రకరకాల వస్తువులు విసిరి దాడికి యత్నించారు. చాలా పోలీసు వాహనాలు తగలపెట్టారు. పసిఫిక్ సముద్రం పక్క నుంచి ఈ మార్గం దాదాపు 1500 మైళు ప్రయాణిస్తుంది.

## టీపీసీసీలో 96మంది నేతలకు కీలక పదవులు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కాంగ్రెస్ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. 96మంది నేతలకు తెలంగాణ కాంగ్రెస్ కమిటీలో కీలక పదవులు అప్పగిస్తూ హైకమాండ్ నిర్ణయం తీసుకుంది. ఇటీవల టీపీసీసీలో ఐదు కమిటీలను ప్రకటించిన ఏఐసీసీ.. తాజాగా 27మంది నేతలకు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, 69మందికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శులుగా అవకాశం కల్పించింది. టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల పదవులను కేటాయిస్తూ జాబితాను విడుదల చేసింది. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆదేశాలు, సూచనల మేరకు చేసిన మార్పులు, చేర్పుల జాబితాను కేసీ వేణుగోపాల్ విడుదల చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు వీరే..:టి. కుమార్ రావు,టి.రఘువీర్ రెడ్డి ,నాయిని రాజేందర్ రెడ్డి,డా.చిక్కుడు వంశీకృష్ణ ,బల్మూరి వెంకట్ ,బసవరాజు సారయ్య ,హనుమాండ్ల ఝాన్సీరెడ్డి,బండి రమేశ్, కొండూరు పుష్పలీల,కోట నీలిమ,బి.కైలాశ్ కుమార్,ఎన్. శ్రీనివాస్,ఆత్రం సుగుణ,గాలి అనిల్ కుమార్,చిట్ల సత్యనారాయణ,లకావత్ ధన్వంతిఎం.వేణు గౌడ్,కోటింరెడ్డి వినయ్ రెడ్డి,కొండేటి మల్లయ్య,ఎంఎ ఫహీం,ఎస్.సురేష్ కుమార్,బొంతు రామ్మోహన్,అఫ్సర్ యూసఫ్ జాహీ,నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్,గుమ్మల మోహన్ రెడ్డి,సీహెచ్. సంగమేశ్వర్

## సీఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్

**హైదరాబాద్(జనంసాక్షి):**

కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్లూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు మంత్రిర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కూడా అఆయనను అభినందించారు. అడ్లూరి ధర్మపురి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అలాగే శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా నియమితులైన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు ఉన్నత పదవిలో అవాకాం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. .

## కొనసాగుతున్న బుజ్జగింపులు

**మల్‌రెడ్డితో మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు**

**రంగారెడ్డి(జనంసాక్షి):**మంత్రివర్గ విస్తరణలో చోటు- దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని సోమవారం మంత్రి శ్రీధర్ బాబు తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి తొర్రూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గడిచిన పది సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తలు, పార్టీని కాపాడిన నేత మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు అని ఆయన ఆవేదనను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర పార్టీ పెద్దలు మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి మాట్లాడారని అన్నారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరుత్సహనికి గురి కాకుడదని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్

దిశగా కీలక మైలురాయిగా నిలుస్తుందని శివరాజ్‌సింగ్ అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా మిల్లెట్ల ప్రాముఖ్యతను పెంపొందించేందుకు ఇది మార్గదర్శకంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి భగీరథ్ చౌదరి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ పరిశోధకులు, శాస్త్రవేత్తలు, రైతులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో పర్యటిస్తున్న కేంద్రమంత్రులు శివరాజ్‌సింగ్ చౌహాన్, భగీరథ్ చౌదరిని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి కొన్ని అభ్యర్థనలతో కూడిన లేఖను వారికి అందించారు. "కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని రాష్ట్రంలో నెలకొల్పాలని కోరారు.

## సామాజిక న్యాయం సాధించాం

ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. సుపరిపాలన, పరివర్తనపై పూర్తిస్థాయిలో దృష్టిసారించామని ప్రధాని మోదీ అన్నారు. సామాజిక న్యాయానికి సైతం అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు గుర్తుచేసిన ప్రధాని మోదీ, తమ మంత్రి మండలిలో 60 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల వారే ఉన్నట్లు తెలిపారు. ఈ స్థాయిలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు మంత్రి పదవులు కేటాయించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. ఎన్?డీఏ 11 ఏళ్ల ప్రస్థానంలో ఆర్థిక వృద్ధి నుంచి సామాజిక అభ్యున్నతి వరకూ ప్రజల కేంద్రంగానే పాలన సాగించినట్లు మోదీ వివరించారు. వికసిత్ భారత్ లక్ష్య సాధన దిశగా తాము ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు.

## భవిష్యత్ గురించి కలలు మాని.. వర్తమానంపై దృష్టిపెట్టండి

జరిగిన రైలు ప్రమాదంపై రాహుల్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. మోదీ సర్కార్ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో.. ముంబయి నుంచి వస్తున్న విషాద వార్త దేశంలోని వాస్తవికతను ప్రతిబింబిస్తోందన్నారు. రైలు నుంచి కింద పడి పలువురు ప్రాణాలు కోల్పోయారు. భారతీయ రైల్వేలను కోట్లాది మంది ప్రజల జీవితాలకు వెన్నెముకగా అభివర్ణించిన రాహుల్ గాంధీ.. కానీ, ఆ సంస్థ ఈ రోజు అభద్రత, రద్దీ, గందరగోళానికి చిహ్నంగా మారిందని ఆరోపించారు. నరేంద్ర మోదీ పాలనలో జవాబుదారీతనం లేదు.. మార్పు లేదు.. కేవలం ప్రచారమే ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 2025 గురించి మాట్లాడటం మానేసి 2047 కోసం కలలు కంటోందన్నారు. ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న సమస్యలను చూసేదెవరు? అని ప్రశ్నించారు. రైలు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ప్రగాఢసానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఠానే జిల్లాలోని ముంబ్రా, దివా స్టేషన్ల మధ్య సోమవారం ఉదయం రద్దీగా ఉన్న లోకల్ రైలు నుంచి పలువురు ప్రయాణికులు జారిపడిన ఘటనలో ఐదుగురు మృతి చెందగా.. పలువురికి గాయాలైన విషయం తెలిసిందే.

## ప్రముఖ జర్నలిస్టు కొమ్మినేని అరెస్టు

గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.సాక్షి టీవీ ఛానెల్‌లో చర్చ సందర్భంగా అసభ్య వ్యాఖ్యల అంశంలో రాజధాని రైతులు, మహిళలు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అమరావతిలో ఉన్న తాడికొండ ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గంలోని దళిత మహిళలను అవమానించారన్న ఫిర్యాదుతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఇతర సెక్షన్ల కింద కేసు నమోదైనట్లు తెలుస్తోంది. కొమ్మినేనితోపాటు జర్నలిస్ట్ కృష్ణంరాజు, సాక్షి యాజమాన్యంపైనా కేసు నమోదు చేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో విజయవాడ అయోధ్యనగర్ కాలనీలోని ఇంటికి తాళం వేసి కృష్ణం రాజు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన్ను పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నారు.

## వచ్చే బడ్జెట్లో జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయింపు



దేశవ్యాప్తంగా జరగాలి అని రాహుల్ గాంధీ ఒక్కొక్క టిగా వివరాలతో చెబుతుంటే మొదట నవ్వారు.. ఇప్పుడు తెలంగాణ మోడల్ దేశానికే దిక్సూచిగా మారిందని తెలిపారు. ఇది తెలంగాణ ప్రజల విజయం అని పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో ఉన్న బీసీల సంఖ్యను కుల సర్వే చేసి తద్వారా వనరులు, సంపద, పాలన అధికారాల్లో అత్యంత వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఆమె ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రసంగాన్ని తానే చేశానని సీఎం గుర్తు చేశారు. బీసీ కుల గణన తెలంగాణ నుంచే మొదలుపెడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చిన మేరకు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎంగా తను యావత్ క్యాబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించి శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టామని తెలిపారు. ప్రణాళిక శాఖను చూస్తున్న తాను 50 రోజుల రోజుల్లోనే ఒక చిన్న పొరపాటు లేకుండా విజయవంతంగా సర్వే పూర్తి చేసి దేశ చరిత్రలోనే ఓ రికార్డు సృష్టించామని తెలిపారు. స్వాతంత్రం వచ్చాక ఏ రాష్ట్రంలో కుల గణనకు ఎవరు సాహసం చేయలేదని తెలిపారు, కుల సర్వే ప్రారంభించిన మొదట్లో చాలా పొరపాట్లు జరుగుతాయి, పట్టుకుందామని చాలామంది చూశారు కానీ సర్వే కార్యక్రమాన్ని మా మంత్రి వర్గం ప్రతిష్టాత్మకంగా భావించి అనేక రాష్ట్రాల్లో తిరిగి ఎలాంటి పొరపాటు లేకుండా బీసీ సర్వేను పూర్తి చేసామని తెలిపారు. ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్ గా గుర్తించి, ప్రతి బ్లాక్ కు ఒక ఎనిమరేటర్, ప్రతి మండలానికి ఒక ఇంచార్జ్, జిల్లాకు అదనపు కలెక్టర్ ఇన్చార్జి, వీరందరిపై కలెక్టర్ పర్యవేక్షణ, ప్రతిరోజు 10 ఇళ్లకు మించి సర్వే చేయవద్దని ప్రభుత్వ యంత్రాంగానికి ఆదేశించి శాస్త్రీయంగా సర్వేను పూర్తి చేసినట్టు తెలిపారు. ఏడాది లోపలోనే గౌడ సంఘ భవనం నిర్మాణం పూర్తి చేసుకోవాలని, ఇక్కడే నిరుద్యోగులకు ఒక కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయిస్తామని, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏడాదిలోపే ఏర్పాటు చేసుకోవాలని డిప్యూటీ సీఎం గౌడ సంఘ నాయకులను కోరారు. ఈ కార్యక్రమాలకు కావలసిన సహకారాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో అందిస్తుందని భరోసా ఇచ్చారు. విద్యార్థులు విద్యాబుద్ధులు నేర్చుకొని అద్భుతంగా ఎదిగే ప్రాంగణంగా తీర్చిదిద్దాలని డిప్యూటీ సీఎం కోరారు. చైతన్యానికి మారుపేరు, బలహీన వర్గాలకు పుట్టినిల్లు ఖమ్మం జిల్లా అని డిప్యూటీ సీఎం తెలిపారు. ధీరోదాత్తుడైన సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని బలహీన వర్గాలు స్ఫూర్తిని పొందాలి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న వరంగల్ జిల్లాకు 40 కిలోమీటర్ల దూరంలో సామాన్య కుటుంబంలో జన్మించి సమాజాన్ని ప్రభావితం చేశారని తెలిపారు. వరంగల్ నుంచి మొదలుపెడితే గోల్కొండ వరకు అనేక కోటలను కొల్లగట్టి స్వాధీన పరుచుకుని పరిపాలన సాగించారని, బలహీన వర్గాలు కూడా పాలించగలవు అని పాపన్న సమాజాన్ని ప్రభావితం చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. మెట్ కాఫ్ అనే చరిత్రకారుడు పాపన్న జీవిత చరిత్రను వెలికి తీశాడని తెలిపారు.

## భార్యే హత్యచేయించింది

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**భార్యతో కలిసి హనీమూన్ కు వచ్చిన ఇండోర్ వ్యక్తి మేఘాలయలో దారుణ హత్యకు గురైన ఘటనలో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. భార్యనే భర్త హత్యకు కుట్ర పన్నారనే ఆరోపణలపై ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని గాజీపూర్‌లో అతని భార్యను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి మరో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. మేఘాలయ డీజీపీ ఇదాషిషా నోంగ్‌రాంగ్ మాట్లాడుతూ.. 28 ఏళ్ల రాజా రఘువంశీ హత్యకు భార్య సోనమ్ హనీమూన్ సమయంలో హంతకులను నియమించుకుని కుట్ర పన్నారని తెలిపారు. ఇటీ-వల వివాహం చేసుకున్న ఈ జంట మే నెలలో మేఘాలయకు చేరుకుని అక్కడి అందమైన ప్రదేశాలను సందర్శించారు. వారు చివరిసారిగా మే 23న సోహ్రా ప్రాంతంలో కనిపించారు. తర్వాత వారు కనిపించ కుండా పోయినట్లు- వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో జూన్ 2న చిరపుంజి సమీపంలోని సోహ్రారిమ్ వద్ద ఉన్న లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనుగొన్నారు. ఆ జంట అదృశ్యమైన రోజున మరో ముగ్గురు వ్యక్తులతో కనిపించారని స్థానిక టూరిస్ట్ గైడ్ పోలీసులకు చెప్పాడు. తర్వాత 17 రోజులుగా కనిపించకుండా పోయిన సోనమ్ ను ఉత్తరప్రదేశ్‌లోని ఘాజీపూర్‌లోని రోడ్డు పక్కన ఉన్న ఓ తినుబండారంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రజా హత్య కేసులో ఏం జరిగిందనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. మేఘాలయలో ఇండోర్ జంట అదృశ్యం కేసులో భార్యను ఉత్తర్‌ప్రదేశ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దాంతో ఈ కేసు కీలకమలుపు తిరిగింది. కాంట్రాక్ట్ కిల్లర్లకు సుపారీ ఇచ్చి భర్త రాజా రఘువంశీని సోనమ్ చంపించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. అయితే తన కుమార్తె అమాయకురాలిని ఆమె తండ్రి దేవీసింగ్ పేర్కొన్నారు. నా కుమార్తెకు ఏ పాపం తెలియదు. నా బిడ్డపై నాకు పూర్తి నమ్మకం ఉంది. ఆమె అలా చేసి ఉండదు. ఇరుకుటుంబాల సమ్మతితోనే వారి పెళ్లి జరిగింది. గాజీపుర్‌లోని రోడ్డుపక్కన ఒక హోటల్ వద్దకు ఆమె చేరుకుంది. అప్పుడు ఏడుస్తూనే ఉంది. అక్కడినుంచి ఫోన్ చేసి, తన లొకేషన్ చెప్పింది. పోలీసులు అక్కడికి వెళ్లి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఇంతవరకు నేను నా కుమార్తెతో మాట్లాడలేదు. ఆమె అలా ఎందుకు చేస్తుంది. మేఘాలయ పోలీసులు అబద్ధం చెప్తున్నారు. నా కుమార్తె తనంతటతానుగానే గాజీపుర్‌కు వచ్చింది. ఆమెను మేఘాలయలో అరెస్టు చేయలేదు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నానని వాపోయారు. ఇన్ని రోజులకు తన కుమార్తె ప్రాణాలతో బయటపడినందుకు సోనమ్ తల్లి ఊపిరి పీల్చుకున్నారు. అయితే అల్లుడి హత్య వెనక ఎవరున్నారో తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. అయితే, ఈ జంట మే 22న ఓ ద్విచక్ర వాహనాన్ని అద్దెకు తీసుకొని మౌలాకియాత్ అనే గ్రామానికి చేరుకున్నట్లు- మేఘాలయ అధికారులు తెలిపారు.

## ఇకపై లోకల్ ట్రైన్స్‌కు ఆటోమేటిక్ డోర్స్

**థానే ప్రమాదం నేపథ్యంలో రైల్వేశాఖ నిర్ణయం**

ముంబయి: మహారాష్ట్రలోని థానే ప్రమాద ఘటన నేపథ్యంలో ఇకపై లోకల్ ట్రైన్స్‌కూ ఆటోమేటిక్ డోర్స్ బిగించాలని రైల్వేశాఖ నిర్ణయించింది. థానేలో జరిగిన ఘటన పునరావృతం కాకుండా ఉండేందుకు ఈ చర్యలకు ఉపక్రమించింది. ప్రస్తుతం ఉన్న రైళ్లతో పాటు కొత్త రైళ్లకూ ఈ తరహా డోర్లు బిగించనున్నట్లు రైల్వే అధికారి ఒకరు తెలిపారు. థానే లోకల్ ట్రైన్‌లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు జారిపడి ఐదుగురు మృత్యువాతపడగా.. పలువురు గాయపడిన సంగతి తెలిసిందే. ముంబయి సబర్బన్ ప్రాంతంలో నడిచే అన్ని రైళ్లకూ ఆటోమేటిక్ డోర్లు ఏర్పాటు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించిందని రైల్వే బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. ప్రయాణికుల భద్రతే రైల్వే ప్రథమ ప్రాధాన్యం అని పేర్కొన్నారు. ఫుట్‌బోర్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికుల బ్యాగులు పరస్పరం తాకడంతో ఈ ప్రమాదం జరిగినట్లు రైల్వే అధికారులు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై రైల్వే యంత్రాంగం దర్యాప్తు చేస్తోందని సీఎం దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు.



# ఆర్టీసీని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

**గత ప్రభుత్వం వదిలించుకోవాలని చూసింది**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**సూర్యాపేటలో 45 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం**




**సూర్యాపేట, జూన్9 (జనంసాక్షి) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని పూర్తిగా మూసేయాలని చూసారని, కానీ కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ గట్టెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని వదిలించుకుని ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ఓఆర్ఆర్ పరిధిలో 2,800 ఈవీ బస్సులను తీసుకొచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ బస్సులను దశల వారిగా ప్రవేశపెడతాం. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా నడుపుతున్నాం. దేశంలో విజయవంతంగా నడిపిన రాష్ట్రం లేదు . 182 కోట్ల జీరో ఉచిత టిక్కెట్లు- ఇచ్చాం. 6088 కోట్ల రూపాయలు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి చెల్లించాం. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీని ఆర్థికంగా పరిపుష్టి చేశాం. లేదంటే ఆర్టీసీకి ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉండేది కాదని అన్నారు భట్టి విక్రమార్క. మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత ప్రయాణంతో కొందరు ఆందోళన చెందారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలు ఉచిత ప్రయాణం చేసినా ప్రభుత్వం ఆర్టిసికి డబ్బులు చెల్లించిందని అన్నారు. ఆర్టిసిలో ప్రయాణించిన మహిళలకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేసిందని తెలియజేశారు. ఆర్టిసికి ప్రభుత్వం రూ. 6,088 కోట్లు- చెల్లించిందని, ఆర్టిసి బస్సులు పూర్తి సామర్థంతో నడుస్తున్నాయని చెప్పారు. పూర్తి సామర్థంతో నడుస్తున్నందునే ఆర్టిసి నిలదొక్కుకుందని పేర్కొన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిసిని ఆధునీకరిస్తున్నామని, ప్రజా ప్రభుత్వం చొరవతోనే ఆర్టిసి లాభాల బాటతో నడుస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేకపోతే ఆర్టిసి సంస్థ ఉండేది కాదని, హైదరాబాద్ ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఓఆర్ఆర్ లోపల 2,800 బ్యాటరీ బస్సులు తీసుకు వచ్చాం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి , సామేల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ , ఎస్పీ నరసింహ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. బస్సులు ప్రారంభించిన తర్వాత బస్సులో మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రయాణించారు.

# సిఎం పదవిని తాకట్టు పెట్టిన రేవంత్

**రాహుల్, రేవంత్ మాటలను నమ్మి మోసపోయిన జనం**

**బిజెపి ఎంపీ లక్ష్మణ్ విమర్శలు**



**హైదరాబాద్, జూన్9 (జనంసాక్షి) :** లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన, రేవంత్ రెడ్డి 18 నెలల పాలన బేరీజు వేస్తే.. తెలంగాణ సీఎం పాలన ఏందో తెలుస్తుందన్నారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారని, ముఖ్యమంత్రి పదవిని రాహుల్ గాంధీ దగ్గర తాకట్టు పెట్టారని విమర్శించారు. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారని, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారని లక్ష్మణ్ మండిపడ్డారు. సోమవారం నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. 'ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో 4వ స్థానానికి తెచ్చారు. రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు. 11 ఏళ్ల మోడీ పాలన, రేవంత్ 18 నెలల పాలన బేరీజు వేస్తే.. రేవంత్ పాలన ఏందో తెలుస్తుంది. రాహుల్ గాంధీని కలవడానికి 45 సార్లు ఢిల్లీకి రేవంత్ వెళ్ళారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటు-న్నారు. ముఖ్యమంత్రి పదవిని రాహుల్ దగ్గర తాకట్టు- పెట్టారు. తెలంగాణ నుండి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రాహుల్ రాయబారివా లేదా తెలంగాణకు జవాబుదారివా రేవంత్. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారు, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారు. ఈ రోజు కలెక్టర్లు, అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడాను. పనులు జరుగుతాయని మంత్రి హామీ ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చెప్పారు.

# ఫుడ్ డెలివరీ విభాగంలోకి ర్యాపిడో




**న్యూఢిల్లీ, జూన్9 (జనంసాక్షి) :** మన దేశంలో ఫుడ్ డెలివరీ విభాగంలో స్విగ్గీ, జొమాటోలు జోరు కొనసాగిస్తున్నాయి. ఈ విభాగంలోకి ప్రవేశించడానికి మరికొన్ని సంస్థలు ప్రయత్నించినప్పటికీ నిలదొక్కుకోలేకపోయాయి. ఆయా సంస్థల వైపు రెస్టారెంట్లు మొగ్గు చూపకపోవడంతో అవి విఫలమయ్యాయి. అయితే బైక్, ట్యాక్సీ సర్వీసులను అందిస్తున్న ర్యాపిడో త్వరలోనే ఫుడ్ డెలివరీ విభాగంలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతోంది. రెస్టారెంట్ల నుంచి చాలా తక్కువ కమిషన్ తీసుకునేలా ర్యాపిడో ఫిక్స్‌డ్ కమిషన్ మోడల్‌ను అనుసరించబోతోంది. దీంతో స్విగ్గీ, జోమాటో ఆందోళనకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రెండు సంస్థల షేర్లు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. స్విగ్గీ, జొమాటో సంస్థలు ప్రస్తుతం హోటళ్లు, రెస్టారెంట్ల నుంచి 16-30 శాతం కమీషన్ తీసుకుంటున్నాయి. అయితే ర్యాపిడో మాత్రం 8-15 శాతం కమీషన్‌ను మాత్రమే తీసుకునేందుకు హోటళ్లు, రెస్టారెంట్లతో ఒప్పందం కుదుర్చుకుందని తెలుస్తోంది.

# కేసీఆర్ పాలనలో సంక్షేమానికి పెద్దపీట

**అభివృద్ధి, సంక్షేమం జోడుగుర్రాల్లా పరుగులు**

**ఇప్పుడు అంతా తారుమారు: వేముల**



**నిజామాబాద్, జూన్ 9 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ పాలన సంక్షేమానికి స్వర్ణయుగం అని మాజీమంత్రివేము ప్రశాంతరెడ్డి అన్నారు. అభివృద్ధి, సంక్షేమం జోడుగుర్రాల్లా పరుగులు తీసాయని అన్నారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా అమలయి ఉంటే ఇవాళ దేశం దశ మారేదన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పుడు అన్నీ పోయాయని, మళ్లీ పాతరోజులు వచ్చాయని మండిపడ్డారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి సురక్షిత మంచి నీళ్లు వచ్చేలా చేశామని, దానిని కూడా సక్రమంగా ముందుకు తీసుకుని వెల్లడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం అయ్యిందని అన్నారు.కేసీఆర్ పాలనలో వృద్ధులు, వికలాంగులకు ఆత్మగౌరవం పెంచారని తెలిపారు. గాంధీ భవన్‌లో కూర్చుంటే కాంగ్రెస్ వాళ్లకు అర్థంకాదని, ఊర్లోకి వచ్చి అవ్వ, తాతలను అడిగితే తెలుస్తుందన్నారు. బీడీ కార్మికులకు ఏ రాష్ట్రంలోనైనా పెన్షన్ ఇచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ సంపద పెంచి పేదలకు పంచారని చెప్పారు. పెద్ద కొడుకులా వృద్ధులకు పెన్షన్లు అందించారని చెప్పారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదింట్లో వెలుగులు నిండాయన్నారు. అన్ని కులాలకు సంక్షేమ భవనాలు నిర్మించారని చెప్పారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీట్ల కోసం పోటీ ఏర్పడిందన్నారు. కెసిఆర్ తొమ్మిదేండ్లలో 21 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారని తెలిపారు. వైద్య కళాశాలలు తెచ్చామని బీజేపీ నాయకులు అబద్దాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ నాయకుల తీరు సొమ్ము ఒకడిది.. సోకు మరొకడిది అన్నట్లు ఉందని విమర్శించారు. బండి సంజయ్ కరీంనగర్‌కు మెడికల్ కాలేజీ తెచ్చాడా అని ప్రశ్నించారు. అబద్దాల బీజేపీ నాయకులు బేషరతుగా క్షమాపణలు చేప్పాలని డిమాండ్ చేశారు. చిత్తశుద్ధి ఉంటే విభజన హామీలను అమలు చేయాలన్నారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టాలని వెల్లడించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులవి నరం లేని నాలుకలని విమర్శించారు.

# కుళ్లిన చికెన్‌తో బిర్యానీ

- **తార్నాక హోటల్‌లో తనిఖీల్లో బయటపడిన వైనం**



**హైదరాబాద్, జూన్9 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలో కల్తీ,నాణ్యత లేని ఫుడ్‌తో హోటల్, రెస్టారెంట్ నిర్వాహకులు సామాన్యుల ప్రాణాలు తీస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు వరుస తనిఖీలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. బయట ఫుడ్ తినాలంటేనే భయపడేలా చేస్తున్నారు. ఇష్టారీతిన హోటల్స్ నడుపుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. తాజాగా తార్నాకలోని డెక్కన్ పామ్ రెస్టారెంట్ లో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు. రెస్టారెంట్ కిచెన్ అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. కుళ్లిపోయిన చికెన్ తో బిర్యానీ చేస్తున్నట్లు- గుర్తించారు. అలాగే ఎక్స్ పైరీ డేట్ అయిపోయిన ఫుడ్ ఇంగ్రీడియంట్స్ వాడుతున్నట్లు గుర్తించారు. రెస్టారెంట్ యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు డిప్యూటీ-మేయర్ శ్రీలత. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని హోటల్స్, రెస్టారెంట్లపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త





**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో హెూటిండియా క్లబ్ మల్క బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ -2025 లో గెలుపొందిన విజేతలకు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. మొత్తం 393 మంది పాల్గొనడం జరిగింది అని ఆయన అన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు గా వున్న మంత్రి శ్రీధర్ బాబు కూడా ఎంతగానో ప్రోత్సాహం అందిస్తున్నాడని ఆయన అన్నారు. ఈ ఛాంపియన్ షిప్ అండర్ 11 బాయ్స్ విన్నర్ గా జై శివ, సాయి రిత్విక్ రన్నరప్ గా డబుల్స్ లో విన్నర్ గా సర్వ హర్ష, స్వయం హర్ష బాయ్స్ అండర్ 19 విన్నర్ గా శన్ముఖ్ జయంత్ , శ్రీశాంత్ బాబు రన్నర్ గా సాయి చరణ్, నిఖిల్ అండర్ 15 విన్నర్ గా కునిలిక స్మిరితి రెడ్డి హనుమంత్ రన్నర్ గా ఔషణి మహపత్ర మన్వి బిడ్లన్ అండర్ 17 గర్ల్స్ మన్వీ బిల్డ న్ గారు, త్రయక్త బగ్గరపు, త్రైజా, లాస్య, అండర్ 19 గర్ల్స్ విన్నర్ గా సరణ్య శ్రీ, సవ్యా ఆకుల, రన్నర్ గా దొంత వర్ష, వసరి శ్రిహిత గెలుపొందారు. వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ కోశాధికారి వికాస్ హర్ష, కార్యదర్శి భాస్కర్, జాయింట్ సెక్రటరీ నాగరాజు, జాయింట్ సెక్రటరీ రమేశ్, ఈసీ మెంబర్స్ వేణు , సీతల్ మోహన్ , మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# సుదర్శన్ రెడ్డి అనుచరుల రాజీనామా

- **నేడు బోధన్ బంద్‌కు పిలుపు**



**బోధన్, జూన్9 (జనంసాక్షి) :** నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య భగ్గుమంటున్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో సుదర్శన్ రెడ్డి అనుచరులు ఆందోళనకు దిగారు. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ, పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మంగళవారం బోధన్ బందుకు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సుదర్శన్ రెడ్డి అనుచరులు రాజీనామా పత్రాలను టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అందజేయడానికి హైదరాబాద్ కు బయలుదేరారు. సీనియర్లను కాదని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని సుదర్శన్ రెడ్డి అనుచరులు మండిపడుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలలోపు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే బోధన్, నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని సుదర్శన్ రెడ్డి అనుచరులు హెచ్చరించారు.

# బస్ పాస్‌దారులకు ఆర్టీసీ షాక్

**భారీగా పెరిగిన పాస్ ధరలు**



**హైదరాబాద్, జూన్9 (జనంసాక్షి) :** ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ. 1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ. 1,300 ఉండగా.. ఆ ధరను రూ. 1,600కు పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ. 1,450 ఉండగా.. ఆ ధరను రూ. 1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మీ పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు.ఇక అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమం వేదికగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించడంతోనే తమ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కొంత భాగం వెళ్లిపోతుందన్నారు. అలాంటి వేళ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. పరిస్థితి మరింత కష్టంగా మారుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమ్మెపై పునరాలోచన చేసుకోవాలంటూ ఆర్టీసీ కార్మిక నేతలకు సూచించారు. అలాంటి వేళ.. ప్రభుత్వంతో జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చిన ఆర్టీసీ కార్మిక నేతలు ఈ సమ్మెను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

**పెంచిన బస్‌పాస్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలి : సీపీఎం**

పెంచిన బస్‌పాస్ చార్జీలను ఉపసంహరించుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ ప్రజల, విద్యార్థుల బస్‌పాసులను 20శాతానికిపైగా పెంచి ప్రయాణీకులపై విపరీతమైన భారం మోపిందని, గ్రేటర్ హైదరాబాదు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఒక్కో ప్రయాణీకునిపై రు. 250 నుండి 300ల వరకు ప్రతి నెలా భారం పడుతున్నదని తెలిపారు. పేదలు ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో ఇంత పెద్దఎత్తున ఛార్జీలు పెంచడం ప్రభుత్వానికి, టీజీ ఆర్టీసీ సంస్థకు తగదని సూచించారు. తక్షణమే పెంచిన బస్‌పాస్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు మహలక్ష్మి పేరుతో ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణమంటూనే, మరో ప్రక్క ప్రతిరోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి చిన్నచిన్న పనులు చేసుకునే వారిపై ఈ చార్జీలు పెనుభారమౌతాయని తెలిపారు. ఇప్పటికే నిత్యావసర ధరలతో సతమతమౌతున్న పేద కుటుంబాలపై అదనపు భారం పడుతుందని, బస్‌పాస్ ఛార్జీలను పెంచడమంటే ఒకచేత్తో కొంత ఇచ్చినట్టే ఇచ్చి, మరోచేత్తో అందినంత దోచుకోవడమేనని తెలిపారు.


# బెట్టింగ్ యాప్స్‌కు మరో యువకుడు బలి

**సిరిసిల్ల జిల్లాలో యువకుడు ఆత్మహత్య**



**రాజన్న సిరిసిల్ల, జూన్9 (జనంసాక్షి) :** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల మరణాలు ఆగడం లేదు. బెట్టింగ్ యాప్‌లపై నిషేధమున్నా ఫోన్‌లో రోజుకో 4 కొత్త బెట్టింగ్ యాప్స్ పుట్టుకురావడంతో.. యువకులతో పాటు ఉద్యోగులు వాటి బారినపడుతున్నారు. అదేపనిగా బెట్టింగ్ పెడుతూ.. ఉన్నదంతా పోగొట్టుకుని అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఆస్తులు తాకట్టుపెట్టి, లోన్ యాప్‌లలో అధిక వడ్డీకి అప్పులు తీసుకుంటున్నారు. అప్పులు, లోన్లు ఇచ్చినోళ్ల వేధింపులు భరించలేక చివరికి ఆత్మహత్యలు చేసుకుని కుటుంబాల్లో విషాదం నింపుతున్నారు. తాజాగా మరో యువకుడు బెట్టింగ్ యాప్ భూతానికి బలయ్యాడు. అత్యాశకు బెట్టింగ్ యాపుల్లో పందెలు పెట్టి.. నష్టాలు రావడంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో చోటు చేసుకుంది. మృతుడి బంధువుల వివరాల ప్రకారం.. తంగళ్లపల్లి మండలం దేశాయిపల్లె గ్రామానికి చెందిన తుమ్మల వంశీ (25) కరీంనగర్‌లో వీల్ అలైన్మెంట్ మెకానిక్ వర్క్ చేస్తుంటాడు. ఈ క్రమంలో బెట్టింగ్ మోజులో పడిన వంశీ.. రూ. 10 లక్షల వరకు అప్పులు చేసి బెట్టింగ్ పెట్టాడు. బెట్టింగ్‌లో లాస్ రావడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఆందోళనకు గురయ్యాడు. ఇక చేసేదేమి లేకపోవడంతో సోమవారం పొలం దగ్గర చెట్టుకు ఉరివేసుకొని వంశీ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చేతికి అందొచ్చిన కొడుకు బెట్టింగ్ భూతానికి బలికావడంతో మృతుడి తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# సీఎంను కలిసిన రామచంద్రునాయక్



**మహబూబాబాద్ ప్రతినిధి, జూన్ 9 (జనం సాక్షి):** హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో తెలంగాణ శాసనసభ డిప్యూటీ స్పీకర్ జాటోత్ రామచంద్రనాయక్ సతీమనితో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమను శాసనసభ ఉప సభపతిగా నియమించి మహబూబాబాద్ జిల్లాకు తగిన ప్రాధాన్యత ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి మహబూబాబాద్ జిల్లా ప్రజల పక్షాన రుణపడి ఉంటానని ఆశభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సీఎం రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎంపీలు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# వివాహిత హత్య కేసులో నిందితుడి అరెస్ట్

**భీమదేవరపల్లి, జూన్ 9 (జనంసాక్షి) :** భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో జూన్ 5న జరిగిన దారుణ హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. గ్రామానికి చెందిన గుళ్ళ రాజును అరెస్టు చేసినట్లు కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ సోమవారం రెడ్డి వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం,మృతురాలు కోల సుమలత గతంలో గుళ్ళ రాజుతో కుటుంబ వివాదాల నేపథ్యంలో తరచూ గొడవలు పడుతున్నది.రాజుపై ఆమె బావ కోల సంపత్‌ను గాయపరిచిన కేసులో ప్రధాన సాక్షిణిగా నిలిచిన సుమలతను పలుమార్లు బెదిరించినా ఆమె రాజీ పడలేదు. ఇటీవల జరిగిన మరొక హత్యాయత్నం కేసులోనూ సాక్షిగా ఉన్న సుమలతను తొలగించాలని ఉద్దేశించిన గుళ్ళ రాజు, జూన్ 5న మధ్యాహ్నం సుమలత ఒంటరిగా ఇంటి వద్ద ఉన్న సమయంలో గొడ్డలితో తలపై దాడి చేసి అక్కడికక్కడే హత్య చేశాడు. పేరును, నేరాలను కప్పిపుచ్చేందుకు మృతురాలి ఫోన్ తీసుకుని పారిపోయిన నిందితుడిని డీసీపీ సలీమా ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు ముల్కనూర్ శివారు సమ్మక్క సారలమ్మ కమాన్ వద్ద పట్టుకున్నారు. విచారణలో నేరం అంగీకరించిన గుళ్ళ రాజు వద్ద హత్యకు ఉపయోగించిన గొడ్డలి, సెల్‌ఫోన్, కాల్చిన బట్టల్ని స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనను ఛేదించడంలో ప్రధాన పాత్ర పోషించిన ఎల్కతుర్తి సీఐ పులి రమేష్,ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, వంగర ఎస్సై దివ్యలను ఏసిపి ప్రశాంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# సినారె కవిత - మానవత



*శివుని శిరస్సు నుంచి గంగ జాలువారినట్లు, డాక్టర్ సి. నారాయణరెడ్డి కలం నుంచి అక్షరాలు ఝరిలా జాలువారేవి. మహాపండితుల నుంచి సామాన్య పామరుల వరకు ప్రతి హృదయాన్ని తన సాహితీ సౌరభంతో అల్లుకున్న ఆయన, కవితా మాలికలతోనే కాదు, రసరమ్యమైన సినీ గీతాలతోనూ తెలుగు ప్రజలను తన అభిమానులుగా మార్చుకున్నారు. ఆయన రచనలు పాఠకులు, శ్రోతల హృదయాలను తడమగల సాహితీ ఝరను సృష్టించాయి. నేడు ఆయన జయంతి సందర్భంగా, సినారె సినీ సాహిత్యం గురించి కొన్ని విశేషాలు చూద్దాం. తన గీతాల ద్వారా తెలుగు సినిమా సాహిత్యానికి కొత్త ఒరవడిని సృష్టించిన సి. నారాయణరెడ్డి, ప్రతి పాటలో భావ గాంభీర్యాన్ని, జీవన సత్యాలను అద్భుతంగా ఆవిష్కరించారు. ఆయన రచనలు సినీ ప్రియులను మంత్రముగ్ధులను చేసి, తెలుగు సాహిత్యానికి అమరత్వాన్ని అందించాయి.*

కవిత్వం నా మాతృభాష
ఇతివృత్తం మానవత్వం
అంటూ తెలుగు కవితా కర్పూర సౌరభాలను విశ్వవ్యాప్తం చేసిన మహాకవి డా. సి.నారాయణ రెడ్డి. సృజనాత్మక ప్రతిభ,చైతన్య శీలం, బహు గ్రంథ పఠనం, లోక పరిశీలనం వంటి కవిత్వ ధాతువులకు ఆయన సృష్టించిన సాహిత్యం తరగని గని అని చెప్పవచ్చు. తెలంగాణ తేనె మాగాణి రాజన్న సిరిసిల్ల జిల్లా సమీపంలోని హనుమాజీపేట అనే కుగ్రామంలో తేదీ 29.7.1931 న జన్మించిన నారాయణ రెడ్డి గారు ఇంతింతై వటుడింతై అన్నట్లు ఎదిగారు. నాటి నవ్వని పువ్వు నుండి ప్రారంభమైన ఆయన కవిత యాత్ర జైత్రయాత్రగా కొనసాగింది. నాగార్జున సాగరం, కర్పూర వసంత రాయలు ,విశ్వనాథ నాయకుడు మొదలైనవి ప్రబంధ స్థాయి నందుకున్న గేయకావ్యాలైతే భూమిక, ప్రపంచపదులు, మట్టి మనిషి ఆకాశం ,విశ్వంభర అన్నవి తాత్విక కావ్యాలు. ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డి పట్టం కోసం సమర్పించిన ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయము - ప్రయోగములు అనే పరిశోధన సిద్ధాంత గ్రంథం ఇప్పటికీ అగ్రేసరంగా ఉంది.

క్లాసులోనూ మాస్‌లోను అత్యధిక గ్లామర్ కలిగిన కవులలో నారాయణ రెడ్డి గారే కనిష్టికాదధిష్టితులు అని చెప్పవచ్చును.

మాతృభూమి గొప్పతనాన్ని వర్ణిస్తూ నా దేశం భగవద్గీత, నా దేశం అగ్ని పునీత సీత, నా దేశం కరుణాంతరంగ, నా దేశం సంస్కార గంగ 'అని అభివర్ణించారు. సంప్రదాయం ఆధునికతల సమన్వయ దృక్పథం కలిగిన సినారె 'అంత కడవెడు పాలపై ఒకింత మీగడ పేరినట్లుగా, మనకు మిగులను, గతంలోని మంచి, అదియే సంప్రదాయము' అని నిర్వచించారు. అలాగే - సముద్రమే పొంగినప్పుడు, సమాజం పొంగకేం చేస్తుంది, జలమే ఉప్పొంగినప్పుడు, జనం ఉప్పొంగకేం చేస్తుంది' అని ప్రశ్నించారు. శ్రమజీవిని గూర్చి రాస్తూ"శ్రమజీవి చెమట బిందువులో, ఆణిముత్యము ఉంది, అగ్ని గోళము ఉంది అని హెచ్చరించారు. ఉర్దూ భాష సంప్రదాయానికి ధీటుగా తెలుగు గజల్ లను సృష్టించాడు. ప్రగతిశీల మానవతా దృక్పథాన్నీ, అధిక్షేపాన్ని దట్టించి ఆయన రచించిన గజల్ పాఠకులను అలరించాయి."పరుల కోసం పాటుపడని నరుని బతుకు దేనికని, మూగ నేలకు నీరందివ్వని వాగు పరుగు దేనికని ప్రశ్నిస్తారు? "నేను పుట్టక ముందే నెత్తి పైన నీలి తెర-కాళ్ళ కింద ధూళిపొర అంటూ వచన కవిత్వంలో విశ్వంభర పేరుతో దీర్ఘకావ్యం రాసి మానవత్వానికి మకుటం పెట్టిన మహాకవి సినారె. అందుకే పీఠికలో"ఈ కావ్యానికి నాయకుడు మానవుడు. రంగస్థలం విశాల విశ్వంభర. ఇతివృత్తం తేదీలతో నిమిత్తం లేని పేర్లతో అగత్యం లేని మనిషి కథ... క్షతుడైన మనిషి తిరోగతుడు కాలేదు" అన్న వాస్తవమే వారి కావ్యానికి ప్రేరణ అయింది. అందులో ఒక చోట "ఆకులు రాలి పోతేనేం
చిగురాకులు పుట్టవా?
నీళ్లు ఇగిరిపోతేనేం?
నీలి మబ్బులు గజ్జె కట్టవా? ఆశావాదాన్ని ప్రబోధిస్తారు. అలాగే "మనసుకు తొడుగు మనిషి, మనిషికి ఉడుపు జగతి, ఇదే విశ్వంభర తత్వం, ఇదే అనంత జీవిత సత్యం"అంటూ సార్వకాలి కమైన సత్యాన్ని, చైతన్య తత్వాన్ని కవిత్వ రూపంలో వెల్లడించారు. ప్రపంచపదులలో ఒకచోట
చేదు సత్యం మ్రింగ కలిగితే జీవితం వైద్యాలయం, మనసు పుట్టలను చదువగలిగితే అనుభవం విద్యాలయం, ఎవ్వరో నేర్పాలనే భ్రమ ఎందుకంటా వృథా వృథా, అడుగు తప్పక ఆడగలిగితే అవనీయే నృత్యాలయం, కనులు తప్పక చూడగలిగితే అణువణువు తత్వాలయం అని విశ్వజనీనమైన తాత్విక చింతనను చాటారు.
సినారె ఇటు సాహితీరంగంలోనూ అటు సినీ రంగంలోనూ సవ్యసాచిగా రాణించారు. గులేబకావళి కథ ద్వారా సినీ రంగ ప్రవేశం చేసిన నారాయణ రెడ్డి గారు నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని అంటూ యువతను గిలిగింతలు పెట్టినా ఈ నల్లని రాళ్లలో ఏ కన్నులు దాగెనో అంటూ అన్వేషించినా పగలే వెన్నెల జగమే ఊయల అని పాడుకుంటున్న భలే మంచి రోజు పసందైన రోజు అంటూ నేటికీ ప్రతి శుభకార్యంలో వినబడుతున్న వటపత్రశాయికి వరహాల లాలి అని మాతృమూర్తి బిడ్డకు జోల పాడుతున్నా ఇవన్నీ వారి కలం నుంచి జాలువారిన గీతాలే కావడం విశేషం. తెలుగుజాతి మనది నిండుగా వెలుగు జాతి మనది అన్న సినారే తర్వాత జరిగిన తెలంగాణ సాధన ఉద్యమ నేపథ్యంలో తెలుగుజాతి మనది రెండుగ వెలుగు జాతి మనది అని అన్నారు.
ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులుగా విధులు నిర్వహించిన నారాయణ రెడ్డి గారు ఎన్టీ రామారావు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికార భాషా సంఘం అధ్యక్షులుగా, సార్వత్రిక, తెలుగు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులుగా, సాంస్కృతిక భాషా వ్యవహారాల సలహాదారులుగా, రాజ్యసభ సభ్యులుగా వివిధ హోదాలలో రాణించారు. 1988లో జ్ఞానపీఠాన్ని అధిష్టించినా 1992లో పద్మభూషణులైనా నిరంతరం కవిత్వాన్ని శ్వాసిస్తూ"మాటకు దండం పెడతా, పాటకు దండం పెడతా, మాటను, మట్టిని నమ్మిన మనిషికి దండం పెడతా"అంటూ తమ మానవత్వాన్ని చాటుకున్నారు.
ఇలా మానవత్వానికి మకుటం పెట్టిన మహాకవి డా.సి.నారాయణ రెడ్డి గారు తేదీ 12.6.2017 న అస్తమించారు. వారి కవిత్వం చిరస్మరణీయమైనది.



డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్
9989148305.

## వానా వెల్కమ్

నువ్వు కనిపించాలి
నిత్యం నీ శబ్దంతో వినిపించాలి
మేం ఊగుతాం ఊరేగుతాం
ఎప్పటికప్పుడు
నీ ఊపిరి ఉద్యమం కావాలి
నీ ఉనికి ఊరికి ఉపకారం కావాలి
అంతా ఎదురుచూసే వాళ్ళు
రైలు రాకకి ప్రయాణికులు ఎదురు
చూస్తున్నట్టు
నీ రాకకై చూస్తు పరితపిస్తూ
ఎక్కడున్నా నీవు రావాలి
మమ్మల్ని
పరీక్షించేంత కాలం పరీక్షించావు
శిక్షించేంత కాలం శిక్షించావు
ఇంకా మోరాయింపులా
దయతో
మా మొరలు ఆలకించు
నువ్వొస్తావు తప్పక వస్తావు
నీది మానవీయ దృక్పదం
నీది అభ్యుదయ భావజాలం
గుడిసెలు మేడలు
పుట్టలు గుట్టలు
నిన్ను చూస్తే పులకింత
నిన్ను తాక్తే గిలిగింత
అందరి మన్ననలు అందుకోవడానికి
అందరి ప్రేమాభిమానాలు
పొందడానికి
నువ్వు రావాలి
ఈ భూమి ప్రగతి చక్రమై సాగడానికి
నీ భాగం కావాలి నీవే సగం కావాలి
అతుకు గతుకులో మెతుకు నీవు
మెతుకు మెతుకులో బతుకు నీవు
చినుకుతో చిగురాకును వొణికిస్తూ
వస్తావో
పదనుతో పచ్చదనాన్ని పూయిస్తూ
వస్తావో
కరువుకి వురివేస్తూ ఆకలిని చెరిపేస్తూ
వస్తావో
రంగుల్ని జల్లి హెూలీ ఆడుతూ వస్తావో
ఎలా వస్తావో రా
ఒక దృశ్యం జీవం పోసుకోవడానికి
నెపమవుతూ వస్తావో
ఒక చిత్రం రూపం దాల్చడానికి
కారణమవుతూ.. వస్తావో
ధరణి ధగ ధగ ల బాధ్యత మోస్తూ
అభయహస్తంగా వస్తావో
ధాత్రిని ప్రేమిస్తూ దీవిస్తూ
అమృతనేస్తంగా
ఎలా వస్తావో రా
నీ ముసురు మమ్మల్ని పోటేస్తుంది
ఉసురు తీయక
నీ ముసురు విసురు పాటేస్తుంది
నీవిచ్చే భరోసా... మాకు కులాసా
పైర్లు ఎండిపోతే చూడలేం
పంటలు మాడిపోతే చూడలేం
దిగుబడులు గండిపడి గంపలు
నిండకపోతే చూడలేం
రకరకాల విపత్తులో మేం
ఒక బాధ గాదు అనేక గాథల్లో మేం
విభేదించకు ఏ ఘడియలోనూ
విస్మరించకు... నువ్వు రావాలి
దుర్భర దారిద్ర్యం సవాళ్ళని ఢీ కొంటూ
సర్వతోముఖ వికాసానికి సై అంటూ
స్వప్నం నీవు... స్వర్గం నీవు
బీళ్లను పొలాలు చేసే
పొలాల్ని సుక్షేత్రాలుగా మలిచే
సృజన నీవు.. చేతన నీవు
వానా వెల్కమ్... జానా వెలెకమ్

కోటం చంద్రశేఖర్
9492043348

# ఆక్సియం మిషన్-4

## భారత్ యొక్క అంతరిక్ష సాహసం



భారతదేశం అంతరిక్ష రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తోంది. ఆక్సియం మిషన్-4 ద్వారా, భారతీయ వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగుపెట్టబోతున్నాడు, ఇది భారత అంతరిక్ష చరిత్రలో ఒక మైలురాయి. ఈ మిషన్ కేవలం ఒక శాస్త్రీయ ప్రయోగం కాదుబీ ఇది అంతర్జాతీయ భాగస్వామ్యం, వాణిజ్య అంతరిక్ష యుగం, భారత శాస్త్రీయ సామర్థ్యాల సమ్మేళనం. జూన్ 10, 2025న అమెరికాలోని కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా ప్రారంభమయ్యే ఈ యాత్ర, భారతదేశాన్ని ప్రపంచ అంతరిక్ష రంగంలో ముందు వరుసలో నిలుపుతోంది.

### చారిత్రక బాధ్యతలో భారతీయ స్వరం

ఆక్సియం స్పేస్ నేతృత్వంలో, నాసా, స్పేస్ ఎక్స్ మద్దతుతో జరిగే ఈ మిషన్‌లో శుభంశు శుక్లా పాల్గొనడం భారత్‌కు గర్వకారణం. 1984లో రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలోకి వెళ్లే రెండవ భారతీయుడిగా, ISSని సందర్శించే తొలి భారతీయుడిగా శుక్లా చరిత్ర సృష్టించనున్నాడు. ఇస్రో గగన్‌యాన్ మిషన్‌లో శిక్షణ పొందుతున్న ఈ వాయుసేనాధికారి, మైక్రోగ్రావిటీలో శరీర ఆరోగ్యం, జీవకణాల ప్రతిస్పందనపై నాసా ప్రయోగాల్లో భాగస్వామి కానున్నాడు. ఈ అనుభవం గగన్‌యాన్ మిషన్‌కు కీలకమైన సమాచారాన్ని అందిస్తుంది. అమెరికాకు చెందిన పెగ్గీ విట్‌సన్ నేతృత్వంలో, హంగరీ, పోలాండ్ నుంచి వచ్చిన వ్యోమగాములతో కూడిన ఈ బృందం, శాంతి, సామరస్యానికి ప్రతీకగా 'జోయ్' అనే బొమ్మను తీసుకెళ్తోంది, అంతర్జాతీయ సహకారానికి నిదర్శనంగా నిలుస్తోంది.

### శాస్త్రీయ పరిశోధనలో భారత స్పర్శ

ఈ మిషన్‌లో 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలు జరగనున్నాయి, వీటిలో ఇస్రో, జీవ సాంకేతిక శాఖ రూపొందించిన ప్రయోగాలు ప్రత్యేక గుర్తింపు పొందాయి. మైక్రోగ్రావిటీలో మెంతి, పెసలు వంటి భారతీయ ధాన్యాల మొలకల పెరుగుదలను పరీక్షించే ప్రయోగాలు, భవిష్యత్ చంద్ర, అంగారక మిషన్లకు స్వయం సమృద్ధ జీవన వ్యవస్థలను రూపొందించడంలో కీలకం. కండరాల గణన, మెదడు స్పందన, రోగనిరోధక వ్యవస్థపై నిర్వహించే పరిశోధనలు మానవ అంతరిక్ష యాత్రలకు శాస్త్రీయ పునాది వేస్తాయి. ఈ ప్రయోగాలు భారత శాస్త్రీయ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతాయి, భవిష్యత్ అంతరిక్ష పరిశోధనలకు దిశానిర్దేశం చేస్తాయి.

### అంతరిక్షంలో మానవతా సందేశం

ఆక్సియం మిషన్-4 భారత్‌కు కేవలం శాస్త్రీయ, వాణిజ్య విజయం కాదుబీ ఇది మానవతా సందేశానికి ప్రతీక. శుభంశు శుక్లా ఈ మిషన్‌లో పాల్గొనడం భారత యువతకు, శాస్త్రవేత్తలకు, సామాన్య పౌరులకు స్ఫూర్తినిస్తోంది. ఈ యాత్ర భారత్ యొక్క ఆకాంక్షలను, సామర్థ్యాలను ప్రపంచానికి చాటుతోంది. ఇది ఒక వ్యక్తి యొక్క ప్రయాణం కాదుబీ ఇది ఒక దేశం యొక్క ఆత్మవిశ్వాసం, దృఢసంకల్పం, భవిష్యత్ దృష్టి. ఈ మిషన్ ద్వారా భారత్ అంతరిక్షంలో ఒక గట్టి అడుగు వేస్తోంది, మానవ అంతరిక్ష యాత్రలో శాశ్వత చిహ్నంగా నిలుస్తోంది.
ఈ చారిత్రక క్షణం భారతీయులందరికీ గర్వకారణం. శుభంశు శుక్లా యొక్క ఈ యాత్ర ఒక వ్యక్తిగత విజయం మాత్రమే కాదుబీ ఇది భారతదేశం యొక్క అంతరిక్ష ఆకాంక్షలకు, శాస్త్రీయ శ్రేష్ఠతకు, అంతర్జాతీయ సహకారానికి నిదర్శనం. ఆక్సియం మిషన్-4 భారత్‌ను ఆకాశంలోకి మాత్రమే కాదు, భవిష్యత్ అంతరిక్ష యుగంలోకి నడిపిస్తోంది.
ఆక్సియం మిషన్-4 భారతదేశం యొక్క అంతరిక్ష ప్రగతికి ఒక స్పష్టమైన ఉదాహరణ. ఇది శాస్త్రీయ ఆవిష్కరణలు, వాణిజ్య అవకాశాలు, అంతర్జాతీయ సహకారాన్ని సమన్వయం చేస్తూ, భారత్‌ను అంతరిక్ష రంగంలో అగ్రగామిగా నిలుపుతోంది. శుభంశు శుక్లా యొక్క ఈ యాత్ర ఒక దేశం యొక్క కలలను, ఆశలను, సామర్థ్యాలను ప్రపంచానికి చాటుతోంది. ఇది భారత్ యొక్క అంతరిక్ష సాహసంలో కొత్త అధ్యాయం, మానవతా ప్రయాణంలో ఒక గట్టి అడుగు.

# ఎన్డీఏ పాలనలో దేశ సమస్యలు

## సవాళ్లు మరియు పరిష్కార మార్గాలు




***భారతదేశం బహుముఖ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఈ సందర్భంలో, ఎన్డీఏ కూటమి పార్టీలు దేశ హితం కోసం కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రధాన సమస్యలైన నిరుద్యోగం, ఉపాధి క్షీణత, పేదరికం, రాష్ట్రాల హక్కుల ఉల్లంఘన, రాజ్యాంగ సంస్థల దుర్వినియోగం వంటి అంశాలపై ఎన్డీఏ నాయకులు సమర్థవంతంగా చర్చించి, పరిష్కారాలను అమలు చేయాలి.***

### నిరుద్యోగం- ఉపాధి క్షీణత:

నిరుద్యోగం భారతదేశంలో ప్రధాన సమస్యగా ఉంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) డేటా ప్రకారం, 2024లో భారతదేశంలో నిరుద్యోగ రేటు 7.8 శాతం గా నమోదైంది, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 8.4 శాతం కు చేరింది. యువతలో (15-29 సంవత్సరాలు) నిరుద్యోగ రేటు 17 శాతం కు పైగా ఉంది. ప్రపంచ బ్యాంక్ గణాంకాల ప్రకారం, భారతదేశంలో ఉపాధి సృష్టి జనాభా వృద్ధికి సమానంగా లేదు, ఇది ఆర్థిక అసమానతలను మరింత పెంచుతోంది. ఎన్డీఏ నాయకులు, ముఖ్యంగా చంద్రబాబు నాయుడు, నితీశ్ కుమార్ వంటి వారు, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, చిన్న తరహా పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలను పెంచేందుకు కృషి చేయాలి. విశాఖ స్టీల్, ఎల్ఐసీ వంటి ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకోవడం ద్వారా ఉద్యోగ భద్రతను కాపాడాలి.

### పేదరికం: ఒక నిరంతర సవాల్ :

ప్రపంచ బ్యాంక్ 2022 నివేదిక ప్రకారం, భారతదేశంలో 12.9 శాతం జనాభా (సుమారు 17.6 కోట్ల మంది) రోజుకు %వి%2.15 కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు. ఆక్స్‌ఫామ్ 2024 నివేదిక ప్రకారం, భారతదేశంలో ఆర్థిక అసమానతలు గత దశాబ్దంలో 40 శాతం పెరిగాయి, దేశ సంపదలో 50 శాతం పైగా 1 శాతం ధనవంతుల చేతిలో ఉంది. మోడీ పాలనలో అమలైన ఉచిత పథకాలు, తాయిలాలు తాత్కాలిక ఊరటనిచ్చినప్పటికీ, దీర్ఘకాలిక పరిష్కారాలను అందించలేదు. ఎన్డీఏ కూటమి పేదరిక నిర్మూలన కోసం విద్య, వైద్యం, ఉపాధి రంగాలను బలోపేతం చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను కార్పొరేట్ సంస్థలతో పోటీపడే స్థాయికి తీసుకురావాలి.

### రాష్ట్రాల హక్కుల ఉల్లంఘన:

రాష్ట్రాల హక్కులు గత దశాబ్దంలో తీవ్రంగా క్షీణించాయి. జీఎస్టీ అమలు తర్వాత రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యం సన్నగిల్లింది. నీతి ఆయోగ్ నివేదిక (2023) ప్రకారం, రాష్ట్రాలకు కేంద్రం నుంచి వచ్చే నిధులలో 60 శాతం కంటే ఎక్కువ కేంద్రీకృత పథకాలకే కేటాయిస్తున్నారు, రాష్ట్రాల స్వేచ్ఛను పరిమితం చేస్తూ. జలసంపద, విద్యుత్, రవాణా వంటి రంగాలలో కేంద్రం ఏకపక్ష నిర్ణయాలు రాష్ట్రాల అభివృద్ధిని అడ్డుకున్నాయి. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం ప్రాజెక్ట్‌కు నిధులు ఆలస్యమవడం, బిహార్‌కు ప్రత్యేక హోదా నిరాకరణ వంటివి రాష్ట్రాలపై కేంద్ర ఆధిపత్యాన్ని చూపిస్తున్నాయి. చంద్రబాబు, నీతీష్ వంటి నాయకులు రాష్ట్రాల హక్కుల కోసం కృషి చేయాలి.

### సంస్థల దుర్వినియోగం-ప్రజాస్వామ్యంపై దాడి:

సీబీఐ, ఐటీ, ఈడీ, ఎన్నికల సంఘం వంటి సంస్థల దుర్వినియోగం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారింది. హ్యూమన్ రైట్స్ వాచ్ (2024) నివేదిక ప్రకారం, 2014-2023 మధ్య సీబీఐ, ఈడీ విపక్ష నాయకులపై దాడులు 70 శాతం పెరిగాయి. అయితే అధికార పక్ష నాయకులపై కేసులు కేవలం 5 శాతం మాత్రమే నమోదయ్యాయి. ఎన్నికల సంఘం నిష్పాక్షికతపై కూడా ప్రశ్నలు తలెత్తాయి. ఉదాహరణకు, 2024 ఎన్నికలలో ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయడంలో ఆలస్యం, విపక్ష పార్టీల ఖాతాలను ఐటీ శాఖ ఫ్రీజ్ చేయడం వంటివి గమనార్హం. ఈ సంస్థలను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగించడం ఆపి, వాటి స్వతంత్రతను పునరుద్ధరించాలి.

### విమానయాన రంగం- ధరల నియంత్రణ:

విమానయాన రంగం గత దశాబ్దంలో దెబ్బతింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) గణాంకాల ప్రకారం, 2023లో దేశీయ విమాన సర్వీసుల సంఖ్య 15 శాతానికి తగ్గింది, టికె ధరలు 30 శాతం పెరిగాయి. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అందుబాటు ధరల్లో విమాన సేవలను అందించేంద కు ప్రణాళికలు రూపొందించాలి. అలాగే, నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు, గ్యాస్ సిలిండర్ ధరలను నియంతరించాలి. ఆర్బీఐ డేటా (2024) ప్రకారం, ద్రవ్యోల్బణం 5.5 శాతానికి చేరడంతో సామాన్య ప్రజల జీవన వ్యయం పెరిగింది. జీఎస్టీ రేట్లను తగ్గించడం, బ్యాంకు వడ్డీ రేట్లను సమీక్షించడం ద్వారా ప్రజలకు ఉపశమనం కల్పించాలి.

### పరిష్కార మార్గాలు:

**1.విద్య, వైద్యం:**
ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను బలోపేతం చేయడం. యూనివర్సల్ హెల్త్ కవరేజ్, ఉచిత విద్య వంటి పథకాలను అమలు చేయడం.

**2. ఉపాధి సృష్టి:**
చిన్న తరహా పరిశ్రమలు, స్టార్టప్‌లకు ప్రోత్సాహం, ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయడం.

**3.రాష్ట్రాల సాధికారత:**
జీఎస్టీ నిధులలో రాష్ట్రాల వాటాను పెంచడం, కేంద్రీకృత సెస్ విధానం రద్దు చేయాలి.

**4.సంస్థల స్వతంత్రత:**
సీబీఐ, ఈడీ, ఎన్నికల సంఘం వంటి సంస్థలను రాజకీయ ఒత్తిడి నుంచి విముక్తి చేయడం అవసరం.

**5.ధరల నియంతరణ:**
జీఎస్టీ, పెట్రో ధరలను తగ్గించడం, నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచడం.

చివరిగా, ఎన్డీఏ కూటమి దేశ సమస్యలను పరిష్కరించడంలో నిజాయతీతో ముందడుగు వేయాలి. చంద్రబాబు, నీతీష్ వంటి నాయకులు కేవలం సొంత రాష్ట్రాల కోసం కాక, దేశీయ ప్రగతి కోసం కూడా కృషి చేయాలి. బీజేపీ గత దశాబ్దంలో ఆక్రమణ రాజకీయాలను వదిలి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాలి. పేదరికం, నిరుద్యోగం, రాష్ట్రాల హక్కులు, సంస్థల దుర్వినియోం వంటి సమస్యలను పరిష్కరించడం ద్వారా మాత్రమే ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని చేరుకోగలదు. దేశం కోసం, ప్రజల కోసం ఈ నాలుగేళ్ల కాలంలో ఎన్డీఏ కఠిన పరిశ్రమ చేయాల్సిన సమయం ఆసన్నమైంది.



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496.



### ఎన్నికల కోసమే 'పేదరికం తగ్గుదల'!

రానున్న ఏడాది కాలంలో జరిగే ఆరు రాష్ట్రాల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు పేదరికం తగ్గుదల అనే అంశాన్ని ఒక ప్రొపగండాలా బీజేపీ ప్రచారం చేస్తున్నట్టు కనిపిస్తున్నది. ముఖ్యంగా బిహార్ లో వచ్చే నవంబర్ లో ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి. ఇక్కడ పేదిరకం అనేది ప్రధాన సమస్య. పేదరికం తగ్గించామనే అంశం ద్వారా ఇక్కడ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నది. మరోవైపు 2026 మే నుంచి ఆగస్ట్ మధ్యలో అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడా ఈ అంశాన్ని లేవనెత్తి ప్రజలను తమవైపు తిప్పుకోవాలని భావిస్తున్నట్లు కనిపిస్తున్నది.

# పేదరికం తగ్గుదల..

## ప్రొపగండా మాత్రమేనా!?



భారతదేశంలో గత పదకొండేళ్లలో దేశంలో తీవ్ర పేదరికం 27.1 శాతం నుంచి 5.3 శాతానికి తగ్గిందని ప్రపంచ బ్యాంక్ ఒక నివేదికను విడుదల చేసింది. 26.9 కోట్ల మంది అత్యంత పేదరికం నుంచి బయటకు వచ్చారని పేర్కొంది. 2011-12లో 34.4 కోట్ల మంది తీవ్ర పేదరికంలో ఉండగా, 2022-23 నాటికి ఈ సంఖ్య 7.5 కోట్లు మాత్రమే అని పేర్కొంది. ఇదే విషయాన్ని బీజేపీ.. మీడియా, సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం చేస్తున్నది. ప్రధాని మోడీ సైతం తన ప్రసంగాల్లో ఇదే అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశామని చెబుతున్నారు. అయితే అసలు పేదరికం నిర్వచనంపైనే అనేక విమర్శలు ఉన్నాయి. పేదరికం తగ్గితే మరి 80 కోట్ల మందికి ఉచిత రేషన్, ఉపాధి హామీ వంటి పనులు ఇంకా ఎందుకు కొనసాగుతున్నాయనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

*పేదరికం తగ్గిందన్న ప్రభుత్వ ప్రకటనలు నిజమైన పురోగతిని సూచిస్తాయా లేక కేవలం ప్రొపగండా మాయమా? గణాంకాలు ఆర్థిక సూచికలు ఒక వైపు పేదరిక నిర్మూలనలో విజయాలను చాటుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇప్పటికీ లక్షలాది మంది ప్రాథమిక సౌకర్యాలు, ఆహారం, విద్య, ఆరోగ్య సంరక్షణ లేక ఇబ్బందులు పడుతున్నారు. పథకాలు, సబ్సిడీలు పేదలకు చేరుతున్నాయా లేక మధ్యవర్తుల జేబుల్లోకి వెళ్తున్నాయా అన్న ప్రశ్నలు ప్రజల్లో గుండెల్లో గుర్తుకొస్తున్నాయి. పేదరికం తగ్గిందన్న గణాంకాల వెనుక నిజమైన సవాళ్లను విస్మరిస్తూ, ప్రభుత్వం కేవలం రాజకీయ లబ్ధి కోసం గొప్పలు చెప్పుకుంటోందా? అసలు పేదరిక నిర్మూలనకు చేపడుతున్న చర్యలు నిజంగా ఫలితాలను ఇస్తున్నాయా లేక కాగితాలపై మాత్రమే సఫలమవుతున్నాయా అన్న చర్చ ఇప్పుడు తీవ్రంగా నడుస్తోంది.*

### రోజుకు రూ. 200 లోపే..

ప్రపంచ బ్యాంక్ డేటాలో అత్యంత పేదరికానికి రోజుకు రూ. 2.15 డాలర్లు (2022-23 ధరల ప్రకారం) అంటే రూ. 200 లోపు వ్యయం చేసే వారిని పరిగణనలోకి తీసుకున్నది. అంటే నెలకు సుమారు రూ. 5200 వ్యయం చేసే శక్తి ఉండడం. ఈ కేటగిరిలో 2011-12లో 16.2 శాతం మంది ఉండగా, ఇది 2.3 శాతానికి తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ రేటు 18.4 నుండి 2.8 శాతానికి, పట్టణ ప్రాంతాల్లో 10.7 హేనుంచి 1.1 శాతానికి తగ్గింది. దీంతో రూరల్-అర్బన్ పేదరిక వ్యత్యాసం 7.7 నుంచి 1.7 శాతానికి తగ్గింది. లోయర్-మిడిల్-ఇన్‌కమ్ పేదరికం.. అంటే రోజు వ్యయం 3.65 డాలర్లు (సుమారు రూ. 300) కంటే తక్కువ నుంచి 37 కోట్ల మందికి పైగా బయటపడ్డారని పేర్కొంది. అంటే నెలకు రూ. 8,800 ఖర్చు చేసే శక్తి ఉన్నవారు. అయితే ఇక్కడ పేదరికం నిర్వచనమే తప్పుగా తీసుకున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. రోజుకు అన్ని రకాల ధరలు పెరుగుతుండగా.. పేదరికాన్ని లెక్క వేయడానికి తీసుకునే ప్రామాణికాలే తప్పుగా ఉన్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆ ప్రకారమే తీసుకున్నా.. 2011-12లో 60.18 శాతం మంది ప్రజలు రోజుకు 3.65 డాలర్లు (రూ. 300 వరకు) సంపాదనతో జీవించేవారు. 2022-23 నాటికి ఈ సంఖ్య 28.1 శాతానికి తగ్గింది. అంటే ఆ నివేదిక ప్రకారమే చూసుకున్నా ఇప్పటికీ 35 కోట్ల మందికిపైగా ప్రజలు పేదరికంలో ఉన్నట్టే. పేదరికం తగ్గిందని ఓ వైపు ప్రగల్భాలు పలుకుతూనే..
మరోవైపు 80 కోట్ల మందికి (దేశ జనాభాలో 55 శాతం) ఉచిత రేషన్ పంపిణీ చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నది. ఒక వేళ పేదరికం తగ్గితే ఇంత మందికి ఉచిత రేషన్ పంపిణీ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా 30 శాతం కుటుంబాలు ఉపాధి హామీ పథకం పనులపై ఆధారపడి జీవిస్తున్నాయి.

### గత, ప్రస్తుత శాంపిలింగ్‌లో వ్యత్యాసం..

2011-12లో చేసిన సర్వేలతో పోల్చుకుంటే 2022-23 చేసిన హౌస్ హెూల్డ్ కన్స్యూమర్ ఎక్స్ పెండిచర్ సర్వేలో శాంపిలింగ్ డిజైన్, డేటా సేకరణ, రీకాల్ పీరియడ్ లలో తీవ్ర వ్యత్యాసమున్న దనే అభిప్రాయం వ్యక్తమవు తున్నది. మరోవైపు 2017-18 సర్వే డేటాను ప్రభుత్వం 'డేటా క్వాలిటీ' కారణాలతో విడుదల చేయలేదు, ఇది డేటా పారదర్శకతపై సందేహాలను లేవనెత్తుతున్నది. పేదరికాన్ని ఆదాయం ఆధారంగా కాకుండా వినియోగ వ్యయం ఆధారంగా లెక్కించడం ద్వారా ఇది ఇది రోజువారీ కూలీలు, స్వయం ఉపాధి వారి ఆర్థిక అస్థిరతను దాచిపెడుతుందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా వినియోగ ఆధారిత జీనీ కోఎఫిషియంట్ (వినియోగ వ్యయంలో ఆర్థిక అసమానతలు) 2011-12లో 28.8 శాతం ఉండగా, ఇది 2022-23కి వచ్చే సరికి 25.5కి తగ్గిందని ప్రపంచ బ్యాంకు తెలిపింది. అదే సమయంలో ఆదాయ ఆధారిత జీనీ కోఎఫిషియంట్ (ఆదాయ అసమానతలు) 2004లో 52 శాతం ఉండగా, 2023లో ఇది 62 శాతానికి పెరిగింది. అంటే ఆదాయ, వ్యయాల్లో పూర్తి వ్యతిరేక దృశ్యం మనకు కనిపిస్తుంది. మరోవైపు 40 శాతానికి పైగా సంపదను దేశంలోని ఒక శాతం జనాభా మాత్రమే కలిగి ఉండగా, 6.4 శాతం సంపదను దిగువన ఉన్న 50 శాతం మంది జనాభా కలిగి ఉన్నారు.



ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,
9640466464

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు

- మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి



**మోమిన్‌పేట, జూన్ 9 (జనం సాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కొత్త ఆర్ఆర్ 2025 చట్టం అమలులో భాగంగా మండలంలోని చక్రంపల్లి చీమలదరి గ్రామాల్లో రెవెన్యూ సదస్సు లు మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి తహసిల్దార్ రవీందర్ ఆధ్వర్యంలో నిర్ణయించారు ఈ సందర్భంగా వై మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సదస్సులో రైతులు తమ భూ సమస్యలను దరఖాస్తుల రూపంలో తహసిల్దార్ కు నేరుగా రైతులు అందించారు. ఈ సమస్యలను వివరించి వాటిని ఆన్లైన్లో నమోదు చేసి ఖచ్చితమైన సమాచారాన్ని ప్రభుత్వానికి అందజేస్తామని, 16వ తేదీ వరకు అప్లికేషన్ తీసుకొని తర్వాత ఎంక్వయిరీ చేసి సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ గౌడ్ మహేష్ గౌడ్ రాజు సునీత రాందాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

- జిహెచ్ఎంసి కమిషనర్‌కు ఎమ్మెల్యే వినతి



**మల్కాజిగిరి, జూన్ 9 (జనంసాక్షి) :** మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలో ఉన్న గౌతమ్ నగర్ డివిజన్, మల్కాజిగిరి, మౌలాలి, నేరేడ్ మెట్, ఈస్ట్ ఆనంద్ బాగ్, వినాయక్ నగర్, వెంకటాపురం, ఆల్వాల్, మచ్చ బొల్లారం డివిజన్ లలో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, నరేందర్, జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, బైరు అనిల్,సిద్ధి రాములు,కిట్టు, కృష్ణ యాదవ్, వెంకటేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపల్లి గ్రామ ఓటర్లను విడదీయకండి



**చేవెళ్ల, జూన్ 9 (జనంసాక్షి) :** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామస్తులు మా గ్రామపంచాయతీ ఓటర్లను విడదీయొద్దని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ... ఇబ్రహీంపల్లి గ్రామపంచాయతి ఓట్లను ఒకే వార్డులో ఉంచాలని, గ్రామపంచాయతీ ప్రజలను మూడు ముక్కలుగా చేయొద్దని మా ఓట్లను రామన్నగూడలో కల్పవద్దని కోరడం జరిగిందని తెలిపారు. మా గ్రామంలో 1000 ఓట్లు ఉన్నాయని మా యొక్క వార్డుకి సరిపడ ఓట్లను చేవెళ్ల నుండి కలపాలని కోరడం జరిగింది. మా గ్రామ ప్రజలను మూడు ముక్కలుగా చేస్తే అభివృద్ధిలో వెనుకబడి పోతామని గ్రామస్తులన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, గ్రామ పెద్దలు జే సాయిలు, ఫైండ్ల బాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, బి మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, బాలయ్య, దర్శన్ గౌడ్, వెంకట్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు రవీందర్ గౌడ్ ఎండి దాతర్, ఎండి ఉస్మాన్, చేవెళ్ల నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాన్ పాషా, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ప్రశాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిధిలోనే జర్నలిస్టులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి

- రంగారెడ్డి జిల్లా డిపిఆర్ఓకు ఆమనగల్ బ్లాక్ టీడబ్ల్యూజెఎఫ్ కమిటీ వినతి



**తలకొండపల్లి, జూన్ 9 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు నిర్వహించే శిక్షణా తరగతులను రంగారెడ్డి జిల్లా స్థాయిలో నిర్వహించాలని కోరుతూ సోమవారం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆమనగల్ బ్లాక్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా డిపిఆర్ఓ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే జర్నలిస్టుల శిక్షణా తరగతులు రంగారెడ్డి జిల్లా పరిధిలో కాకుండా హైదరాబాద్ నగరంలో నిర్వహించడం భావ్యం కాదని,రంగారెడ్డి జిల్లా పరిధిలోనే ఏదైనా పట్టణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేయాలని కోరారు.జిల్లా శిక్షణ తరగతులు నెల 12,13 తేదీలలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తున్నప్పటికీ,కొంతమంది జర్నలిస్టు సంఘాల నాయకులు తమ సంఘం ద్వారా జరుగుతున్నట్లుగా ప్రచారం జరుపుకుంటున్నారని పేర్కొన్నారు.శిక్షణా తరగతులకు హాజరయ్యే దరఖాస్తు ఫారాలు తమ వద్దే ఉన్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని దుయ్యబట్టారు.జిల్లా యంత్రాంగం ఎలాంటి సంఘాల ప్రమేయం లేకుండా పూర్తిగా ప్రభుత్వమే నిర్వహిస్తున్నందున రంగారెడ్డి జిల్లాలోని అర్హత గల అందరి జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం శిక్షణ తరగతులకు హాజరయ్యాయే జర్నలిస్టుల జాబితాను జిల్లా అధికారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టిడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి మైల సైదులు,గణేష్,జాతీయ కమిటీ సభ్యులు దేవేందర్,ఆమనగల్ బ్లాక్ కమిటీ గౌరవాధ్యక్షులు నరసింహా,అధ్యక్షులు దర్వుల శంకర్,ప్రధాన కార్యదర్శి నరేష్,కోశాధికారి యాదగిరి,తో పాటు జర్నలిస్టులు రాజేందర్,ఇమ్రాన్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బడిగంట మోగినరోజే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ

- అందుబాటులో 61 వేల యూనిఫామ్‌లు
- త్వరలోనే మరో నాలుగు వేల యూనిఫామ్ ను అందజేస్తాం
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా బ్యూరో, జూన్ 9 (జనం సాక్షి) :** పాఠశాలలు ప్రారంభంలోపు యూనిఫాంలను అందించేందుకు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి బడిబాట, పాఠశాలలో యూనిఫాంలు, పాఠ్య పుస్తకాల అందుబాటు, ఇందిరా మహిళా శక్తి భవనాలు, సౌర విద్యుత్తు ప్లాంట్ల గ్రౌండింగ్, పెట్రోల్ పంపులు ఏర్పాటు, అర్హత ఉన్న మహిళలందరిని స్వయం సహాయక సంఘాల్లోకి చేర్చుకోవడంతో పాటు కొత్తగా ఎంపికైన గ్రూప్ నాయకులకు జిల్లా స్థాయిలో శిక్షణ, అంగవైకల్యం కలిగిన వారి నిర్ధారణ నిమిత్తం సదరం/యుడిఐ కింద మూల్యాంకనం




తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క లు ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన విధివిధానాలపై పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలు, మహిళా శక్తి భవన నిర్మాణం, పెట్రోల్ బంకుల ఏర్పాటుపై కలెక్టర్ వివరిస్తూ...జిల్లాలోని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు అందించేందుకు 65 వేల యూనిఫాంలు అవసరం ఉండని ఇప్పటికే 61 వేల యూనిఫాంలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. మిగతావి పాఠశాల పునఃప్రారంభం లోపు పూర్తి చేసి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ మహిళా శక్తి భవనాన్ని కలెక్టరేట్ ఆవరణలో నిర్మించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మహిళా సాధికారత కోసం మహిళలను ప్రోత్సహించే దిశగా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు స్థలాల కేటాయింపుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, డిఇఓ రేణుకా దేవి, వయోజన విద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

- మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్
- గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్..



**షాబాద్, జూన్ 9 (జనం సాక్షి) :** ప్రభుత్వ బడుల్లో బోధించే ఉపాధ్యాయులు ఉన్నత విద్య వంతులై పోటీ పరీక్షలలో నెగ్గిన నిష్ణాతులైన వారు బోధించడం వల్ల నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కేశవ గూడెం, బొబ్బిలి గామ లో విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, ఐతాబాద్ లో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలలో కూడా ఇంగ్లీష్ మీడియం బోధన జరుగుతుంది అని, ఏ వన్ టెక్నాలజీ తో కూడిన కంప్యూటర్ విద్యను అందిస్తున్నాం అని అన్నారు, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్య బోధన జరుగుతుంది అన్నారు, మీ విలువైన డబ్బులను ప్రైవేటు పాఠశాల దోపిడీకి కానివ్వకుండా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను పొందండి అని అన్నారు. బొబ్బిలిగామ లో 12 మంది ప్రైవేట్ స్కూలు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగిందని అన్నారు. గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం విద్య రంగానికి పెద్దపీట వేస్తుందని అన్నారు, విద్యార్థుల బంగారు భవితకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, మరియు నాణ్యమైన మధ్యాహ్న భోజనం లాంటివి అందిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐతాబాద్, కేశవ గూడ, బొబ్బిలిగామ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారాని రెవెన్యూ సదస్సులు

- చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ



**చేవెళ్ల, జూన్ 9 (జనంసాక్షి) :** గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని గుండాల గ్రామంలో తహసిల్దార్ కృష్ణయ్య ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. భూ సమస్యలపై దరఖాస్తులను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...రైతుల భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖ నటుడు



**పాపన్నపేట, జూన్ 9 (జనంసాక్షి) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.సోమవారం ఉదయం అమ్మవారిని తెలుగు చలన చిత్ర ప్రముఖ నటుడు నరేష్ దర్శించుకున్నారు.దేవస్థాన అర్చకులు పార్థివ శర్మ మాతకు ప్రత్యేక పూజలు చేసి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.కాగా ఆయన అనేక హాస్య ప్రధాన తెలుగు చిత్రాలలో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నాడు.

## పోచమ్మ దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**రాజేంద్రనగర్, జూన్ 9 (జనంసాక్షి) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ వార్డు లోని ఇందిరమ్మ కాలనీలో స్థానిక మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నల్ల పోచమ్మ దేవాలయాన్ని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సందర్శించి అమ్మవారికి పూజలు జరిపించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి గోకరి సురేష్ గౌడ్ ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు సాగర్ గౌడ్ నాయకులు పాపయ్య యాదవ్, సంగారెడ్డి, హరీష్ గౌడ్, చంద్ర ప్రకాష్ గౌడ్, లక్ష్మణ్, శ్యాములు, అశోక్ గౌడ్, పి. స్వామి, వెంకటేష్, ప్రకాష్, హీరాలాల్ నాయక్ గోపాల్ నాయక్, పూజారి ప్రభు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల సత్వర పరిష్కార లక్ష్యమే ప్రజావాణి

కలెక్టర్ సి. నారాయణరెడ్డి

**రంగారెడ్డి, జూన్ 9 (జనంసాక్షి) :** సమస్యల సత్వర పరిష్కార లక్ష్యమే ప్రజావాణి కార్యక్రమం అని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (64) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు రెవెన్యూ శాఖ 24 ఇతర శాఖలకు 40 మొత్తం 64 దరఖాస్తులు వచ్చాయి వాటిని పరిష్కరించేందుకు అధికారులు సత్వరమే స్పందించాలన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠశాలల్లో హాస్టల్స్ సంక్షేమ వసతి గృహాలలో ఉండే విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు



నోట్ బుక్స్ స్కూల్ యూనిఫామ్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పాఠశాలలు హాస్టల్స్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని చిన్నచిన్న సమస్యలు ఉంటే పరిష్కరించాలని, ఆవరణలలో పరిశుభ్రత పచ్చదనం ఉండాలని తాగునీటి వసతి వంటి సదుపాయాలు వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ జిల్లా రెవెన్యూ అధికారి సంగీత వివిధ శాఖల జిల్లా అధికారులు మున్సిపల్ అధికారులు మండల తహశిల్దారులు కలెక్టరేట్ సూపరింటెండెంట్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బీజేపీ మంత్రికి నాయకుల ఘన స్వాగతం



**రాజేంద్రనగర్, జూన్ 9 (జనం సాక్షి) :** రాజేంద్రనగర్ లోని ఐసిఎఆర్ మిల్లెట్స్‌లో పలు అభివృద్ధి పనులకు కేంద్ర వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో కలసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి .మాజీ జిల్లా బిజెపి అధ్యక్షుడు డాక్టర్ ప్రేమ్ రాజ్, బొక్క నరసింహ రెడ్డి, జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, మైలార్దేవ్పల్లి కార్పొరేటర్ టి. శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ ఎన్. మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పి. మల్లేష్ యాదవ్ జిల్లా కార్యదర్శి ఎం. కొమరయ్య, బొక్క బాల్ రెడ్డి, ఎస్. వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కరించాలి

- కమిషనర్ ఆర్వి కర్ణన్

**హైదరాబాద్ సిటీ, జూన్ 9 (జనంసాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను బాధ్యతతో సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయలో సోమవారం జరిగిన ప్రజావాణిలో నగరం నలు వైపుల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కమిషనర్ కు విన్నవించారు. ప్రజలు విన్న వుంచిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... గ్రేటర్ వ్యాప్తంగా తమ సమస్యలను ఫిర్యాదు అందజేసిన నేపథ్యంలో అధికారులు కూడా వారి ఫిర్యాదిత సమస్యను బాధ్యతతో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలు పరిష్కారంలో సంబంధిత హెచ్ఓడి లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జిహెచ్ఎంసి వ్యాప్తంగా మొత్తం147 దరఖాస్తులు రాగా అందులో టెలిఫోన్ ద్వారా 4, మిగతావి జోనల్ నుండి 78 ఫిర్యాదులు వచ్చాయి. చార్మినార్ జోన్ నుండి 02, ఎల్ బి నగర్ 11, సికింద్రాబాద్ లో 16, కూకట్ పల్లి 27, శేరిలింగం పల్లి 22, రాగా జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో 65 ఫిర్యాదులు వచ్చాయి. అందులో ఇంజనీరింగ్ 03, టౌన్ ప్లానింగ్ 28,హెల్త్ 03,శానిటేషన్ 05, విజిలెన్స్ 02, ఫైనాన్స్ 01, భూసేకరణ 02, హౌసింగ్, యుబిడి,యుసిడి లీగల్, ఎస్టేట్ వెటర్నరీ విభాగాలకు ఒక్కొక్క ఫిర్యాదు వచ్చాయి. ఈ ప్రజావాణిలో కమిషనర్ తో పాటుగా అడిషనల్ కమిషనర్ స్నేహ శబరుష్, వేణుగోపాల్, రఘు ప్రసాద్, సిసిపి శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, నళిని పద్మావతి, పంకజ, గీతా రాధిక, సత్యనారాయణ, సామ్రాట్ అశోక్, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ అబ్దుల్ వకీల్,ఉమా ప్రకాశ్, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ రాము నాయక్, అడిషనల్ సిసిపి లు గంగాధర్,వెంకన్న, ప్రదీప్ కుమార్,డిప్యూటీ సిఈ పనస రెడ్డి, ఎస్ ఎన్ డి పి ఎస్ ఈ పి వి రెడ్డి,ఏ ఈ బాలాజీ, హౌసింగ్ ఈ ఈ రాజేశ్వర రావు, కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు తమ సమస్యలను ఆన్ లైన్ ద్వారా కూడా విన్నవించవచ్చు

నగర ప్రజలు తమ సమస్యలను ఎపుడైనా జిహెచ్ఎంసి యాప్ ద్వారా విన్నవించ వచ్చని కమిషనర్ ఆర్ వి కర్ణన్ అన్నారు.



ప్రజావాణి సందర్భంగా గోపనపల్లి డైమండ్ హేట్స్ కాలనీకి సంబంధించిన కొందరు మా కాలనీ రోడ్డు బాగాలేదని కాలనీలో నివాసితులు వాట్సప్ గ్రూప్ లో పోస్టు చేసిన నేపథ్యంలో ఆన్ లైన్ లో జిహెచ్ఎంసి కి ఫిర్యాదు చేయవద్దని పోస్ట్ చేస్తున్నారని కాలనీకి సంబంధించిన కొందరు వ్యక్తులు కమిషనర్ దృష్టికి తీసుకొని వచ్చారు. నగర ప్రజలు తమ సమస్యలను భౌతికంగానే కాకుండా ఆన్ లైన్ కూడా తమ ఫిర్యాదులు తెలియజేయవచ్చని వారికి కమిషనర్ పేర్కొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల రిమాండ్

**మక్తల్, జూన్ 9 (జనంసాక్షి) :** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందని సోమవారం డిఎస్పి నల్లపు లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ మక్తల్ మండలం జక్లేర్ గ్రామానికి చెందిన సుబ్బమ్ విష్ణువర్ధన్ రెడ్డి అనే వ్యక్తి 11 నవంబర్ 2024 వ తేదీ వివాహానికి హాజరై తిరిగి వచ్చే సరికి ఇల్లు తాళం పగలగొట్టి దొంగతనం జరిగిందనే ఫిర్యాదు మేరకు మక్తల్ ఎస్సై కేసు నమోదు చేయగా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాలతో డీఎస్పీ పర్యవేక్షణలో మక్తల్ సీఐ, ఎస్సై క్రైమ్ పార్టీతో దర్యాప్తు ప్రారంభించారు. నారాయణపేట రోడ్ ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను చూసి అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు పారిపోతుండగా మక్తల్




పోలీసులు పట్టుకొని విచారించగా వారి పేరు మహమ్మద్ గౌస్, రాయచూర్ హనుమంత రాయిచూర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారూ తాళం వేసిన ఇండ్లనే టార్గెట్ చేసి మొదటగా రక్కీ చేసి తర్వాత దొంగతనాలకు పాల్పడుతుండేవారని వీరు అంతర్రాష్ట్ర నేరస్తులను ఉమ్మడి జిల్లాలో మహబూబ్‌నగర్, దేవరకద్ర, మరికల్, మక్తల్‌లో దొంగతనాలు చేశారని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలో కూడా దొంగతనాలకు పాల్పడ్డారని, అనేక కేసులలో ముద్దాయిలుగా ఉండి జైలు కూడా వెళ్లొచ్చారని వారి వద్ద నుండి 05 తులాల బంగారాన్ని రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. వాటి విలువ సుమారు 4,50,000/- రూపాయలు ఉంటుందని డిఎస్పి తెలిపారు. ఇలా పలు దొంగతనాల కేసులలో దొంగలు ఉన్న వీరిని సోమవారం రిమాండ్ తరలించడం జరిగిందని డిఎస్పి తెలిపారు. దొంగతనం కేసులను ఛేదించిన వారిలో మక్తల్ సీఐ రామ్లాల్, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, క్రైమ్ పోలీసులు అశోక్, శ్రీకాంత్, నరేష్, శశి తదితరులను వారిని డీఎస్పీ అభినందించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



**రాయికోడు, జూన్ 9 (జనం సాక్షి) :** మండల పరిధిలోని జంబిగి కె గ్రామంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తాహసిల్దార్ ఆశాజ్యోతి, డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్, గృహ నిర్మాణ శాఖ ఏఈలు టెంకాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వేగవంతంగా తమ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు. జంబిగి గ్రామానికి 15 ఇండ్లు మంజూరైనట్లు పంచాయతీ కార్యదర్శి సునీల్‌సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ యాత్రా ప్యాకేజీకి విస్తృత ప్రచారం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూన్ 8 (జనం సాక్షి) :** వివిధ యాత్రా స్థలాలకు ఆర్టీసి ప్రత్యేక ప్యాకేజీతో నడిపించే బస్సులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసి మార్కె టింగ్ సభ్యులు విస్తృత ప్రచారం నిర్వహిస్తు న్నారు. అందులో భాగంగా సోమవారం నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో గోడ పత్రికను ఆవిష్క రించా రు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షు డుదామోదగౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ ప్రధాన కార్యదర్శి చెన్నా రెడ్డి మాట్లా డుతూ ఆర్టీసి యానగుంది మేడలు కొని అరుణాచలం వరకు ప్రత్యేక రాయియితో బస్సులు నడపడం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉందని అన్నారు. యాత్రలకు సామూ హికంగా వెల్లే కుటుంబాలు, విద్యార్థిలు, వివిధ సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి మార్కెట్ కమిటీ సభ్యులుహన్మంతు, ఎల్. సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూన్ 9 (జనం సాక్షి) :** విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని బిజెవైఎం నాయకులు డిమాండ్ చేశారు. వేసవి సెలవులు ముగించుకుని విద్యా సంస్థలు తిరిగి ప్రారంభం అవుతున్న వేళ పాఠశాలు, కళాశాల విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపా యాలు కల్పించాలని కోరుతూ బీజేవైఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో డిఈఓడిఐ ఈఓ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు జాజాపూర్ మణిశంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు శుభ్రమైన తాగు నీటి వ్యవస్థ, పరిసరాలు శుభ్రంగా తరగతి గదుల్లో పరిసర ప్రాంతాల్లో శానిటైజేషన్ చేయాలని అన్నారు. ఎక్కడైనా పాఠశాలల్లో మరమ్మత్తులు చేయించాల్సి ఉంటే వాటిని తక్షణమే పూర్తి చేసి వర్షా కాలంలో నీరు కారే పరిస్థితి రాకుండా చూసుకోవాలని సూచించారు. ప్రధానంగా ఉపాధ్యాయుల కొరత లేకుండా అన్ని సబ్జెక్టులను బోధించే ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యా సంస్థలు ప్రారంభమైన తర్వాత బీజేవైఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మోహన్, మనీ మోడీ, చేతన్, చంద్రశేఖర్, ప్రకాష్, అంజి, చామకూర నవీన్, అర్జున్ మిస్కిన్, అచ్యుత్, బాలకృష్ణ, త్రిశాంక్, రవి మిస్కిన్ తదితరులు పాల్గొన్నారు.



## నీటి గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృతి



**అచ్చంపేట, జూన్ 9 (జనం సాక్షి) :** అచ్చంపేట మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామంలో నీటి గుంతలో పడి ఇద్దరు చిన్నారులు మృత్యువాత ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బొమ్మనపల్లి గ్రామానికి చెందిన సుధాకర్, ధరణి దంపతులకు ఇద్దరు కుమారులు. సోమవారం వీరిని ఇంటి వద్దనే ఉంచి పొలంలో విత్తనాలు నాటేందుకు వెళ్లారు. అయితే ఈ మధ్యాహ్నం చిన్నారులు తల్లిదం డ్రులు వెళ్లిన వ్యవసాయ పొలం వద్దకు వెళ్తుండగా మార్గమధ్యలో వేరే పొలంలో నీటిని నిలువ చేసేందుకు కవర్ కోసం ఏర్పాటు చేసుకున్న గుంతలో ఆ పిల్లలు ప్రమాదవశాత్తు పడిపోయారు. అందులో నీరు ఉండడంలో అశ్విత్ కుమార్ (7), చేతన్ (6) చనిపోయారు. వారు ఏడుపులు వినిపించడంతో వెంటనే తల్లిదం డ్రులు పరుగెత్తుకెళ్లి ఆ గుంతలో పడి మృతిచెందిన కుమారులను చూసి బోరున విలపించారు. అప్పటి వరకు ఇంటి వద్ద ఆడుకుంటున్న పిల్లలు పొలానికి అని వచ్చి నీటిగుంతలో పడిపోయి మృత్యువాత పడడంపై అమ్మానాన్నల రోదనలు మిన్నంటాయి.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు




**రాయికోడు, జూన్ 9 (జనం సాక్షి) :** భూ సమస్యలన్నీ పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ ఆశాజ్యోతి స్పష్టం చేశారు. సోమవారం మండల పరిధిలోని జంబిగి కె గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు గ్రామ సభలో ఆమె డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇంతవరకు 11 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు పూర్తయినట్లు చెప్పారు ఇంతవరకు మొత్తం 65 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు ఈనెల 20 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సు గ్రామ సభలను పూర్తి చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ జూనియర్ అసిస్టెంట్లు జైపాల్ రాణి విజయలక్ష్మి సి.ఓ సుధాకర్ పంచాయతీ కార్యదర్శి సునీల్ సింగ్ పలువురు గ్రామస్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ ఎమ్మెల్యే కూనంనేనిపై వేసిన అనర్హత పిటీషన్ కొట్టివేత

- ఎర్రజెండా గెలుపును జీర్ణించుకోలేకనే తప్పుడు పిటిషన్
- సిపిఐ ఎమ్మెల్యేకు నందులాల అగర్వాల్ క్షమాపణ చెప్పాలి
- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

**చేర్యాల, జూన్ 9 (జనంసాక్షి) :** సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పై వేసిన ఎన్నికల అనర్హత పిటీషన్ ను హైకోర్టు కొట్టివేతపై సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. కొత్తగూడెం గడ్డపై పీడిత ప్రజల పక్షాన కార్మిక కర్షకుల ప్రజా గొంతుకై అసెంబ్లీ లోపల, బయట గర్జించే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజయాన్ని జీర్ణించుకోలేకనే తప్పుడు పద్ధతులో ఎన్నికల అనర్హత పిటీషన్ దాఖలు చేశారన్నారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుపై నందులాల్ అగర్వాల్ వేసిన ఎన్నికల అనర్హత పిటీషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేతను హర్షం వ్యక్తం చేశారు. కామ్రేడ్ సాంబశివరావు సిపిఐ జెండా ఎత్తుకొని నిత్యం తాడిత, పీడిత జనాల పక్షాన నిలబడి ఎన్నో నిర్బంధాలను, ఆటుపోట్లు తట్టుకొని నిలబడ్డ ఎర్రటి సూర్యుడు, ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేగా బయ్యారం గనుల అవినీతిపై రాజీలేని పోరాటం సాగించిన నిజాయితీ గల గొప్ప కమ్యూనిస్టు నాయకుడని, 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థిగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో నిలబడి 30 వేలకు పైగా భారీ మెజార్టీతో గెలుపొందిన ప్రజల మనిషి ఈ విజయాన్ని చూసి ఓర్వలేక కొత్తగూడెం కు చెందిన నందులాల్ అగర్వాల్ ఎన్నికల అఫిడవిట్ పై వక్ర బుద్ధితో పిటిషన్ దాఖలు చేస్తే ఆపిటేషన్‌పై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘంగా విచారణ జరిపి సోమవారం ఎలాంటి ఆధారాలు లేవని తేల్చి అనర్హత పిటీషన్ కొట్టివేసిందని అన్నారు. ఈ తీర్పు కమ్యూనిస్టుల నిజాయితీకి, నిబద్ధతకు, విలువలకు నిలువెత్తు నిదర్శనమని అన్నారు. అరచేతిని అడ్డం పెట్టి సూర్యకాంతిని ఆపలేరని ఇలాంటి తీర్పులతో న్యాయ వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతాయని నందులాల్ అగర్వాల్ వెంటనే కూనంనేని సాంబశివరావుకి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



## బాధితునికి ఫోన్ అప్పగింత

**రేవల్లి, జూన్ 9 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ మండలంలోని చాకల్ పల్లి గ్రామానికి చెందిన వజ్రా రెడ్డి తన మొబైల్ ఫోను ని 2024 శివరాత్రి రోజు గుడిలో పోగొట్టుకున్నాడు. అట్టి విషయం గురించి గోపాల్ పేట్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా, సోమవారం సిఇఐఆర్ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఫోనుని ట్రేస్ చేసి బాధితుడికి అప్పగించామని గోపాల్ పేట్ ఎస్ ఐ నరేష్ కుమార్ తెలిపారు.



## రైతు సమస్యల పరిష్కారానికే భూభారతి

- ఉర్కొండ తహసిల్దార్ యూసుబ్ అలీ

**ఉర్కొండ, జూన్ 9 (జనం సాక్షి) :** భూభారతి రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోని సమస్యలను పరిష్కరించుకోవాలని తాహసిల్దార్ యూసుబ్ అలీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు సోమవారం రోజు మండల పరిధిలోని ఊరుకొండ పేట, రేవల్లి గ్రామలలో తాహసిల్దార్ యూసుబ్ అలీ, ఉప తహసిల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహసీల్దార్ యూసుబ్ అలీ మాట్లాడుతూ రైతులు భూములకు సంబంధించిన సమస్యలు రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులు పట్ట పుస్తకాలలో పేరు మార్పుడి, డిజిటల్ సంతకం, సర్వే నెంబర్ల మిస్సింగ్, ఇతరతర సమస్యలపై రైతులకు వివరిస్తూ రైతుల నుండి పలు దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రాఘవేందర్, నరేష్, రెవిన్యూ సిబ్బంది నాయకులు అయూబ్ పాషా, మనోహర్ రెడ్డి, వహిదోద్దీన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 9 (జనం సాక్షి) :** జిల్లాలోని ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచరాదని, ప్రజలకు తక్షణమే న్యాయం అందించి పోలీస్ వ్యవస్థపై నమ్మకం భరోసా కలిగేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. ప్రతి సోమవారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సోమవారం ఉదయం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 08 మంది ఫిర్యాదులను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి వెంటనే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫైర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగదాలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రసీదు కాఫీ ఇవ్వాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

# మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌లు

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి టౌన్, జూన్ 9 (జనం సాక్షి) :** జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని పెట్రోల్ బంక్ మొట్టమొదటిసారిగా మహిళల చేత నడిపించనున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి తెలిపారు. జిల్లాలో తొలిసారిగా సంగారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోలు బంక్‌ను నడిపించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని పెట్రోల్ బంక్ మొట్ట మొదటిసారిగా మహిళల చేత నడిపించబడుతుందన్నారు. సంగారెడ్డి పట్టణంలోని బైపాస్‌లో షెట్రోలు బంకు నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని, మొత్తం 14 మంది మహిళల సిబ్బంది పనిచేస్తున్నారని, అందులో ఇద్దరు మహిళలు మేనేజర్లుగా, పన్నెండు మంది మహిళలు ఆపరేటర్లుగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ పెట్రోల్ బంకు నిర్వహణ ద్వారా



మహిళల కుటుంబాలు ఆర్థికంగా బలపడే అవకాశాలు ఉన్నాయన్నారు. త్వరలోనే పెట్రోల్ బంకుకు సెక్యూరిటీ నియమిస్తామన్నారు. ట్రయల్ సేల్ అనంతరం వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. జిల్లా కలెక్టర్ వాహనంలో డీజిల్ పోయించుకొని తన సొంత డబ్బులను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిడిఆర్‌డిఒ జ్యోతి, అదనపు డిఆర్‌డిఒ జంగారెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేటలో బాల కార్మిక వ్యతిరేక ర్యాలీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూన్ 9 (జనం సాక్షి) :** బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ఈ నెల 12 సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపిఓ ఇన్చార్జి అధికారి కరిష్మా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వారం రోజుల పాటు కొనసా గుతుండి. అందులో భాగంగా బాల కార్మికులకు వ్యతిరే కంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రారంభించి పాత బస్ స్టాండ్ వరకు బాలకా ర్మికులకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిర్వహించారు. జిల్లా బాలల సంరక్షణ ఇంచార్జి అధికారి కరిష్మా మాట్లాడుతూ14 సంవత్సరాలలో గల బాలలను ఖచ్చితంగా విద్యను పొందే లా చూడాలి అని కౌమార దశలో ఉన్న బాల బాలికలు ప్రమాద కర ప్రదేశాలలో పని చేయ కూడదు అని, ఒకవేళ అలా ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలి అని చెప్పడం జరిగిందన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నర్సింహులు మాట్లాడుతూ బాల కార్మికులు ఎక్కడైనా కనిపిస్తే 1098కి సమాచారం ఇవ్వాలి అని, 24/7 మేము పిల్లల కోసం పని చేస్తాం అని అన్నారు. ఈ




కార్యక్రమంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖలో పని చేసే డిడబ్ల్యుఓ సిబ్బంది, హబ్, సఖి, నిషా ముక్త భారత్, బాల సదనం, లోకల్ అంగన్వాడి టీచర్లు, జిల్లా బాలల రక్షణ విభాగం, చైల్డ్ లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

- త్వరగా పరిష్కరించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి జూన్ 9 (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కాసిపేట మండలం దుబ్బగూడెం గ్రామ ప్రజలు తమ భూములు కె కె ఓపెన్ కాస్ట్ లో పోయాయని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం నమునూరు గ్రామానికి చెందిన సల్లూరి దుర్గయ్య తాను కొనుగోలు చేసిన భూమిని తన పేరిట మార్పిడి చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూర్ మండలం ఒతుకులపల్లి గ్రామానికి చెందిన మద్దూరి అఖిల తమకు సొంత ఇంటి స్థలం ఉందని ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం సుభాష్ నగర్, ఇంక్లైన్ బస్తి లకు చెందిన కాలనీవాసులు ప్రభుత్వం తమకు కేటాయించిన భూమిని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని, ఈ విషయంపై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన నాగుల కార్తీక్ మా తాతగారి పేరిట గల భూమిని వారసుడైన మా నాన్న పేరిట కాకుండా ఇతరులు అక్రమంగా తమ పేరిట మార్చుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. కోటపల్లి మండలం పారుపల్లి గ్రామానికి చెందిన నిమ్మల బాపు తాను దివ్యాంగుడిని అని, తనకు దివ్యాంగ పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గోపుల పూర్ గ్రామానికి చెందిన నర్నేని అస్మిత తన తండ్రి పేరిట నస్పూర్ మండలం సీతారాంపల్లి శివారులో ఉన్న భూమి ఆయన మరణించినందున తనకు వారసత్వంగా వచ్చిందని, ఇట్టి భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని దౌర్జన్యం చేస్తున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి రెవెన్యూ సదస్సులు

- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద



**నల్లబెల్లి జూన్ 09 (జనంసాక్షి):** భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నారని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం మండలం లోని కన్నా రావుపేట, నందిగామ గ్రామాలలో ఏర్పాటుచేసిన భూ భారతి రెవెన్యూ సదస్సులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతుల సద్వినియం చేసుకోవాలన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సులల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేసుకోవడానికి వచ్చిన రైతులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముప్పు కృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## బల్దియాలో ప్రజావాణి

**వరంగల్ ఎంజీఎం, జూన్ 9(జనంసాక్షి):** సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారీ గా ఇంజనీరింగ్17, హెల్త్, సానిటేషన్.6,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ)10, టౌన్ ప్లానింగ్ 39, మంచినీటి సరఫరా, విద్యుత్ 4, మొత్తంగా 76 వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఇంచార్జి ఎస్ఈ శ్రీనివాస్, హెచ్ ఓ లు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి ఆత్మహత్య

**నల్లబెల్లి జూన్ 09 (జనంసాక్షి):** క్రిమిసంహారక మందు తాగి బాలుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కొండాపూర్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కొండాపూర్ గ్రామానికి చెందిన జెల్ల శ్రీకాంత్ (14), పత్రి అశోక్‌లను అదే గ్రామానికి చెందిన కొల కొమురమ్మ మేకను కోయడానికి పిలిచింది. మేకను కోసిన అనంతరం జెల్ల శ్రీకాంత్ తన చేతులకున్న మేక రక్తాన్ని నీళ్ల తొట్టిలోని నీటితో కడుగుతుండగా ఎందుకు చేతులు కడుగుతున్నావంటూ కోల కొమరమ్మ శ్రీకాంత్ ను బూతులు తిట్టి పచ్చిబరిగతో కొట్టగా అవమానంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఉన్న పురుగుల మందును తాగి అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తల్లి జెల్ల లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆవుల షెడ్డు దగ్ధం

- రూ.1.50 లక్షల ఆస్తి నష్టం



**చెన్నారావుపేట, జూన్ 9 (జనం సాక్షి):** విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఆవుల షెడ్డు దగ్ధమైన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన కాట కుమారస్వామికి చెందిన ఆవుల షెడ్డులో ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగడంతో మంటలు వ్యాపించి షెడ్డు మొత్తం దగ్ధమైంది. ఆ సమయంలో చుట్టుపక్కల వారు గమనించి షెడ్డులో ఉన్న ఆవులు, దూడలను బయటికి వదలడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ ప్రమాదంలో సుమారు రూ. 1 లక్ష 50 వేల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు కాట కుమారస్వామి తెలిపాడు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరాడు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజావాణికి 31 ఫిర్యాదులు



**ములుగు ప్రతినిధి, జూన్ 09(జనంసాక్షి) :** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 31 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీదారుల దరఖాస్తుల లో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 31 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 21, భూ సమస్యలు 04, ఇతర శాఖలకు సంబంధించినవి 06 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో మృతి చెందిన యువకుల కుటుంబాలకు మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శ



**మహాముత్తారం, జూన్ 9 (జనంసాక్షి) :** మేడిగడ్డ బ్యారేజ్ గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతైన అంబటిపల్లి గ్రామానికి చెందిన నాలుగురు యువకులు మరియు మహా ముత్తారం మండలానికి చెందిన కొర్లకుంట, స్తంభం పల్లి (పి పి) గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గోదావరిలో నిన్న సాయంత్రం స్థానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు శనివారం గోదావరిలో గల్లంతు అయి మృతి చెందిన పట్టి వెంకటస్వామి యొక్క ఇద్దరు కుమారులు పత్తి మధుసూదన్, పట్టి శివ మనోజ్ తోకరి రాజు కుమారుడు తొగరి రక్షిత్, కర్నాల సమ్మయ్య కుమారుడు కర్నాల సాగర్ మరియు కొర్లకుంట గ్రామానికి చెందిన పండు రాహుల్ యువకులు గోదావరి స్నానానికి వచ్చి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం రాత్రి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మంత్రి శ్రీధర్ బాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేశారు. ఎంతో ధైర్యంగా ఉండాలని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మృతి చెందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వము నుండి లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియా అందిస్తామని తెలిపారు.

## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించండి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, జూన్ 09 (జనంసాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తులో పేర్కొన్న అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, వాస్తవ స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యలు నిర్లక్ష్యం కాకుండా నిర్వహించాలని సూచించారు. స్కూల్లు, హాస్టళ్ళు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎరువులు, విత్తనాల సరఫరాలో ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష చేసి, పనుల్లో వేగం తీసుకురావాలని సూచించారు. ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్క శాఖ సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంజూరు చేసిన బ్రిడ్జిని రద్దు చేసిన ఎమ్మెల్యే

- రద్దు చేసిన బ్రిడ్జిని తిరిగి నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్



**మంచిర్యాల ప్రతినిధి జూన్ 9 (జనంసాక్షి) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నస్పూర్‌లోని వినూత్న కాలనీలో 80 లక్షలతో బ్రిడ్జి మంజూరు చేయడం జరిగిందని ,దానిని ప్రస్తుత ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు రద్దు చేశారని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలో వినూత్న కాలనీలో మంచిర్యాల మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వినూత్న కాలనీలో 80 లక్షలతో బ్రిడ్జి మంజూరు చేశారని, అది నిర్మాణం చేయకుండా రద్దు చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అని చెబుతూనే ప్రజలకు అవసరమైన బ్రిడ్జి నిర్మాణానికి గత ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే నిర్మాణం చేయకుండా ప్రజల ఇబ్బందులకు గురి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని అడ్డుకుంటుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే వెంటనే రద్దు చేసిన బ్రిడ్జి పనులను తిరిగి ప్రారంభించి బ్రిడ్జిని త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు,టీబీజీకేస్ నాయకులు, కార్యకర్తలు, టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

## పేదోడికి అన్యాయం జరిగితే సహించేది లేదు

- అధికారుల తీరుపై మండి పడ్డ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్



**మహబూబాబాద్ ప్రతినిధి, జూన్ 9 (జనం సాక్షి):** మహబూబాద్ పట్టణకేంద్రం లోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారుల రివ్యూ మీటింగ్ లో ఎమ్మెల్యే డా,, భూక్యా మురళీనాయక్ అధికారుల తీరుపై మండిపడ్డారు. 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ మునిపాలిటీ పరిధిలో గ్రీన్ లాండ్ మరియు ప్రభుత్వ స్థలాలకు ఇండ్లు నిర్మించడానికి అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని అధికారులపై ప్రశ్నించారు ప్రజల అవసరాల కోసం వినియోగించుకోవాల్సిన గ్రీన్ ల్యాండ్లను ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఇతరుల ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం సబబుకదని వాటి పై తక్షణమే వివరణ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి పథంలో మహబూబాబాద్ నియోజక వర్గం పరుగులు పెడుతుందని దీనికి కొంతమంది అధికారుల తీరు తల నొప్పిగా మారిందని తెలిపారు. వర్ష కాలం దృష్ట సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు దోమల మందును పిచికారి చేయాలని మున్సిపాలిటీ పరిధిలో విధి లైట్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని డ్రైనేజ్ వ్యవస్థను మెరుగు పరచాలని గ్రామాలలో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అధికారులను వారు ఆదేశించారు. రైల్వే ట్రాక్ తో ప్రజలకు అందించాల్సిన సేవల విషయంలో ఎవరైనా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్క అధికారి ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

- డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి



**బచ్చన్నపేట, జూన్ 9 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల నెర వేరుతుందని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంతోపాటు పోచన్నపేట. చిన్నరామచర్ల, గోపాల్‌నగర్, అలంపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసి ముగ్గుపోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోపే 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, కొత్త రేషన్ కార్డులు, ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి దివాలా తీయించిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా ప్రజా సంక్షేమ పథకాలు చేపడుతుందని అర్హులైన ప్రతి విచ్ కి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, నల్ల నాగుల శ్వేతా వెంకన్న, జంగిటి విద్యనాథ్, నల్లగొని బాలకిషన్ గౌడ్, ఎండి గౌస్, ఎద్దు హరీష్. గంధ మల్ల జంపయ్య. జిల్లా నర్సింగ్ రావు. కూరాకుల రవి ఐదు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు

## పండుగ వాతావరణంలో పల్లెలు



**గంగారం, జూన్ 9 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం గంగారం మండలంలోని చాలా గ్రామాల్లో ప్రభుత్వ గృహ నిర్మాణం శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శిల ఆధ్వర్యంలో ముగ్గులు పోసే కార్యక్రమం ప్రతీ గ్రామల లో నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ గెలిచింది మా బతుకులకు కూడు గూడు వెలుగు వచ్చింది అంటున్న.. ప్రజానీకం. పెద్దఎల్లాపురం గ్రామం లో నేడు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గుపోసిన కార్యక్రమం పాల్గొన్నా మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాధారపు కొమురయ్య, జిల్లా నాయకులు గిరగాని శంభయ్య,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండాగాని శ్రీధర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గిరగాని ప్రవీణ్, గ్రామపార్టీ అధ్యక్షులు జున్ను అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 30 వరకు బియ్యం పంపిణీ

- రేషన్ సన్న బియ్యం పక్కదారి మళ్లిస్తే రేషన్ డీలర్ లైసెన్స్ రద్దు
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి జూన్ 9 (జనంసాక్షి) :** రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డుదారులు జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల నుండి ఈ నెల 30వ తేదీ వరకు పొందవచ్చని తెలిపారు. జిల్లాలో తలెత్తిన సాంకేతిక సమస్యలను ఈ పాస్ ఇంజనీర్ల ద్వారా పరిష్కరించడం జరుగుతుందని, జిల్లాలో సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. తహసిల్దార్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తమ పరిధిలో రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను పర్యవేక్షిస్తారని, జిల్లాలో ఇప్పటివరకు 43.35 శాతంతో 87 వేల 552 మంది లబ్ధిదారులకు బియ్యం పంపిణీ విచ్చేయడం జరిగిందని తెలిపారు. రేషన్ డీలర్ కానీ, కార్డుదారులు కానీ రేషన్ సన్న బియ్యం పక్కదారి మళ్లించి విక్రయించినట్లయితే తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ చట్టం ప్రకారం సదరు రేషన్ డీలర్ లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుదారుడు విక్రయించినట్లయితే సదరు కార్డును రద్దు పరచి క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# బాలునాయక్‌కు మంత్రి పదవి..ఆలోచనలో అధిష్టానం..?

- గిరిజన కోటాలో బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని పెరుగుతున్న ఒత్తిడి
- ఎమ్మెల్యే బాలు నాయక్ సిఎం రేవంత్ రెడ్డి శిష్యుడిగా అండదండలు
- ఎమ్మెల్యే బాలు నాయక్ మంత్రి పదవిని అడ్డుకుంటున్నారని అంతర్గతంగా ఆందోళన





**అభివృద్ధికి సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తామని పెండింగ్ ప్రాజెక్టులు తొందరగా పూర్తి చేసి యువకులకు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి ఆరు గ్యారెంటీలతోపాటు అర్హులందరికీ కాంగ్రెస్ పథకాలు అమలు చేసి ప్రజలందరి సమస్యలు పరిష్కరిస్తానని ఎన్నికల బరిలో దిగి దేవరకొండ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా నేనావత్ బాలు నాయక్ అఖండ మెజారిటీతో ఎన్నికయ్యారు. జడ్పీటీసీగా ప్రారంభమైన తన రాజకీయ జీవితం ఎమ్మెల్యేగా, జడ్పీ ఛైర్మన్‌గా ప్రస్తుతం మరోసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గిరిజన కోటాలో బాలు నాయక్ మంత్రి పదవి వచ్చే అవకాశం ఉందని జోరుగా చర్చ సాగుతోంది.**

**కొండమల్లేపల్లి, జూన్ 9 (జనంసాక్షి)**

సీఎల్పీ సమావేశంలో ఇప్పటికే ఒకరిద్దరి పేర్లు కూడా మంత్రి పదవులకు ప్రపోజల్ చేసి అధిష్టానానికి పంపినట్లు అంతర్గత సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో లంబాడీలు కీలక పాత్ర పోషించారని ఈ మాటలను స్వయంగా ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సభలలో కూడా చెప్పడం జరిగిందని కావున కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో రాష్ట్ర ప్రభుత్వం విస్తరించే క్యాబినెట్ లో బంజారా వర్గానికి చెందిన ఎమ్మెల్యే బాలు నాయక్‌కు మంత్రివర్గంలో ఖచ్చితంగా చోటు కల్పించాలని ఒత్తిళ్ళు పెరుగుతున్నాయి. ఈ సారి కేవలం గెలిచిన ఎమ్మెల్యే బలాలు బలహీనతల ప్రాతిపదికనతో పాటు సామాజికపరంగా కాంగ్రెస్ హైకమాండ్ అండదండలు ఉన్న నేతలకే మంత్రి పదవుల అవకాశం కల్పిస్తున్నారా అయితే ఈ సారి ఖచ్చితంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మంత్రిగా అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని గిరిజన ప్రజలు ఎంతో ఆశాభావంగా ఎదురుచూస్తున్నారు. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పిస్తే ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న దేవరకొండ నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష నెరవేరుతుంది. అన్ని పార్టీలు అధికారంలోకి వస్తే ప్రతిసారి దేవరకొండ ప్రాంతానికి మంత్రి పదవి ఇస్తామని హామీలు కురిపించారు. నేనావత్ బాలు నాయక్ విద్యార్థి దశ నుండే కాంగ్రెస్ పార్టీపై అభిమానం పెంచుకొని కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం అయిన ఎన్ఎస్ యుఐలో చురుకుగా పని చేశారు. తన రాజకీయ ప్రస్థానం ఎంపిటిసిగా ప్రారంభించి పోటీ చేసిన మొదటిసారి ఎంపిటిసి ఎన్నికల్లో ఓడిపోయారు. ఓడిపోయిన బాధ పడకుండా మొక్కవోని దీక్షతో కాంగ్రెస్ జెండా పట్టుకొని అంచలంచెలుగా ఎదుగుతూ జడ్పిటిసిగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా, జడ్పీ ఛైర్మన్ గా, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాక్షేత్రంలో ప్రజలకు తమ విలువైన సేవలు ప్రజలకు అందిస్తున్నారు. దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలు నాయక్ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా వెన్నంటే ఉంటూ కార్యకర్తలకు మనో ధైర్యాన్ని కల్పిస్తూ కార్యకర్తలు పిలిస్తే పలికే బలమైన నేతగా బాలు నాయక్ ఎదిగారు. అభివృద్ధిలో రాజీ లేకుండా దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారు. బాలు నాయక్ మాటిస్తే తప్పని నాయకుడిగా ప్రజలందరూ ఆరాధిస్తారు. పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే బాలు నాయక్ సమర్థవంతుడు, అభివృద్ధి చేసే సత్తాగల నాయకుడని ప్రతిపక్ష పార్టీల నాయకులు సైతం కీర్తిస్తుంటారు. బలమైన రాజకీయ నేతగా ఎదిగిన ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం కల్పిస్తే గిరిజన ప్రాంతమైన దేవరకొండలో పెండింగ్ ప్రాజెక్టులైన నక్కల గండి, ఎస్ఎల్బీసీ, పెండ్లిపాకల రిజర్వాయర్‌లు పూర్తి అయ్యే అవకాశం ఉంటుందని పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి అయితే సాగు త్రాగునీరుకు ఇబ్బందులు ఉండవని దీంతో నల్లగొండ జిల్లా నీటి సమస్య తీరుతుందని దేవరకొండ నియోజకవర్గం సస్యశ్యామలమవుతుంది. బాలు నాయక్ కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తే దేవరకొండ నియోజకవర్గంలో పారిశ్రామికంగా, విద్య, వైద్య, ఆరోగ్య పరంగా, నియోజకవర్గం అభివృద్ధిచెందే అవకాశం ఉంటుంది. పారిశ్రామికంగా పలు కంపెనీలు వస్తే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉంటాయి. తద్వారా దేవరకొండ నియోజకవర్గం మోడల్ సిటీగా అభివృద్ధి చెందుతుంది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దూర దృష్టితో ఆలోచించి గిరిజన ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవించి ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న దేవరకొండ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి అన్ని రంగాలలో సమర్థవంతుడైన సీనియర్ రాజకీయ నాయకుడు ప్రజలందరూ ఆరాధించే ఆత్మీయ నేత ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రిగా అవకాశం కల్పించాలని ప్రజలందరూ ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. మంత్రివర్గం కూర్పు జరిగిన ప్రతిసారి ఎమ్మెల్యే బాలు నాయక్ పేరును పరిశీలిస్తూనే ఉన్నారు. అయితే మంత్రివర్గ విస్తరణ జరిగే ప్రతిసారి తమ అభిమాన నాయకులు ఎమ్మెల్యే బాలు నాయక్ పేరును కొంతమంది కావాలనే అడ్డుకుంటున్నారని విస్తృత ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ అధిష్టానం అన్ని వర్గాలకు సమన్యాయం చేసినప్పుడు గిరిజన వర్గానికి చెందిన ఎమ్మెల్యే బాలు నాయక్ ను కూడా మంత్రి పదవితో న్యాయం చేయాలని ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి రాకుంటే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి ఎమ్మెల్యే బాలు నాయక్ కి మంత్రి పదవి ఇచ్చి గిరిజన లంబాడాలా ఆత్మ గౌరవాన్ని కాపాడాలన్నారు.

## ఒక్కో కుటుంబానికి రూ. లక్ష నష్టపరిహారం అందిస్తాం

- మేడిగడ్డ బ్యారేజ్ బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, జూన్ 9 (జనంసాక్షి) :** మేడిగడ్డ బ్యారేజ్ గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతైన అంబటిపల్లి గ్రామానికి చెందిన నలుగురు యువకులు, కొర్లకుంట, స్తంభం పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు గోదావరిలో ఆదివారం సాయంత్రం స్నానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు గోదావరిలో గల్లంతై మృతి చెందారు. పట్టి వెంకటస్వామి ఇద్దరు కుమారులు పట్టి మధుసూదన్, పట్టి శివ మనోజ్ తోకరి రాజు కుమారుడు తొగరి రక్షిత్, కర్నాల సమ్మయ్య కుమారుడు కర్నాల సాగర్, కొర్లకుంట గ్రామానికి చెందిన పండు రాహుల్ కుటుంబ సభ్యులను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదివారం రాత్రి ఇంటికి వెళ్ళి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. మంత్రి శ్రీధర్ బాబు వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. మృతి చెందిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వము నుండి లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా అందిస్తామని తెలిపారు.

## దుర్గమ్మను దర్శించుకున్న జిల్లా ఎస్పీ



**పాపన్నపేట, జూన్ 9 (జనంసాక్షి) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.సోమవారం మెదక్ జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ సిబ్బంది,అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.దేవస్థాన ప్రధాన అర్చకులు శంకర్ శర్మ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.కాగా ఎస్పీ ఇటీవలే జూన్ 5 గురువారం జిల్లా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా దేవస్థాన సిబ్బంది శ్యామ్ రాజ్,పాపన్నపేట,కొల్చారం ఠాణా సిబ్బంది ఉన్నారు.

## కార్పొరేషన్‌ను అన్ని విధాల అభివృద్ధి పరచడమే ధ్యేయం

- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- రూ. బిజెఎంసీ లో రూ.5.81 కోట్లతో అభివృద్ధి పనులు



**రాజేంద్రనగర్, జూన్ 9 (జనం సాక్షి) :** నియోజకవర్గ అభివృద్యే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. సోమవారం బండ్లగూడ మున్సిపాల్ కార్పొరేషన్లో రూ. 5 కోట్ల 81 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు వెడల్పు పనులకు ఆయన శకుస్థాపన చేశారు. 12 వార్డు టిజిపిఎ వద్ద,6వార్డ్ సన్ సిటీ బాలాజీ పాపాలల్ వద్ద యుజిడి,1వార్డ్ లోని తిరుమల హిల్స్, శ్రీనివాస నగర్, ఇంద్రారెడ్డి కాలనీలో, విగ్నేశ్వరా కాలనీ, కె.కె నగర్ ఫేస్-2, వెంకటేశ్వర కాలనీ, శివా సాయి నగర్,1,2, విష్ణుప్రియ కాలనీ లలో అండర్ డ్రైనేజ్, విజిసిసి పనులకు ఆయన శకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతు బండ్లగూడ మున్సిపాల్ కార్పొరేషన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలనే లక్ష్యంగానే అభివృద్ధి పనులు జరిపిస్తున్నామన్నారు. ఇది వరకు కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. వచ్చే నాలుగేళ్లలో మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్చంద్ర, మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చంద్రశేఖర్, సాగర్ గౌడ్, శ్రీనాథ్ రెడ్డి, అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు గోకరి సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్, సంగారెడ్డి, సయ్యద్ కాజా తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు బడుల్లో చదివిస్తేనే పిల్లలకు బంగారు భవిత

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, జూన్ 9 (జనంసాక్షి) :** సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన ఉపాధ్యాయుల సమక్షంలో విద్యను అభ్యసించే అవకాశం ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటుందన్న విషయం తల్లిదండ్రులు గ్రహించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్వంత ప్రచార వాహనంతో ప్రచారం చేస్తూ.. ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరిస్తూ కొత్తగా చేరిన పది మంది విద్యార్థులకు ప్రోత్సాహకంగా స్కూల్ బ్యాగులు స్వయంగా పంపిణీ చేశారు. శాంతినగర్ లో జిల్లా విద్యాధికారి మొండయ్యతో కలిసి అధికారులు, స్థానికులు, తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సుడా చైర్మన్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యతను తల్లిదండ్రులు గుర్తించాలని ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మేధావులు అన్ని రంగాలకు చెందిన వారు ఎక్కువ శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టామని రాబోయే రోజుల్లో ఇంకా మెరుగైన సౌకర్యాలు ఈ ప్రభుత్వం కల్పిస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు. చింతకుంట శాంతినగర్, గాంధీనగర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పలు సమస్యలను నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన నరేందర్ రెడ్డి బాత్రూంలు, వంటశాలల లాంటి సమస్యలు సుడా నిధులతో పరిష్కరిస్తామని క్లాస్ రూంలు, ప్రహరీ గోడకు సంభందించి కలెక్టర్ తో చర్చించి పరిష్కరిస్తానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.



ఈ నెల 19 వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాలలో కొనసాగిస్తామని నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆనందం, ప్రధానోపాధ్యాయులు, స్థానిక నాయకులు మడుపు మోహన్, శ్రవణ్ నాయక్, లక్ష్మీనారాయణ, అనిల్ కుమార్, సుజాత, నిర్మల, రంగానాయక్, సత్యం గౌడ్, అజీమ్ నూర్, జమీర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పేదవాడి సొంతింటి కల నెరవేరుతుంది

- ప్రభుత్వ విప్ ఆది ఆది శ్రీనివాస్



**రుద్రంగి, జూన్ 9 (జనం సాక్షి) :** స్వంత ఇంటి కోసం పదేళ్ల కళ్ల కాయలు కాచేలా ఎదురు చూసిన వారి కల నేడూ నెరవేరుతుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో పేదలకు ఇందిరమ్మనే ఇల్లు ఇచ్చింది. లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ రేవంత్ రెడ్డి చల్లగా ఉండాలని కోరుకుంటున్నారు.దేశంలో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు.పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయిన గ్రామాల్లో ఇప్పటికే నిధులు వారి ఖాతాల్లో జమ అయ్యాయి.కొందరు కావాలని ప్రభుత్వాన్ని బాధునం చేస్తున్నారు.ఎవరో చెప్పే మాటలు నమ్మకండి.ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పండుగల చేసుకొంటే చూసి తట్టుకోలేక పోతున్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇల్లు బిల్లులు మంజూరు చేయడం జరుగుతుంది.పేదల స్వంత ఇంటి కల నెరవేరుతుంది చూసి ఓర్వలేక విష ప్రచారం చేస్తున్నారు.కొంత మంది కావాలని ఇందిరమ్మ ఇళ్ల కు ముగ్గు పోస్తే డబ్బులు రావని చెప్తున్నారట.వారు చెప్పే మాటలు నమ్మకండి, నేను మీకు ఉన్నా ఎలాంటి ఆందోళనలు అవసరం లేదు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతీ నియోజకవర్గంలోని పేద వారికి స్వంత ఇంటి కల సాకారం చేయడానికి 3500 ఇల్లు మంజూరు చేయడం జరిగింది.పేదలకు అపన్న హస్తనం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుంది.దశల వారీగా నిధులు మంజూరు చేయడం జరుగుతుంది.త్వరలో భూమి లేని వారికి భూమి ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తాం.ప్రజా ప్రభుత్వంలో ఏర్పడిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలను అమలు అమలు చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, ఎమ్మార్వో పుష్పలత,ఎంపీడీవో నటరాజ్, ఏవో ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు వేగంగా అమలు

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి

**సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 9 (జనం సాక్షి) :** జిల్లా అభివృద్ధిలో మహిళలు, దివ్యాంగులు, వృద్ధులు, విద్యార్థుల కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని జిల్లా కలెక్టర్ కాంతి వల్లూరి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రులు దనసరి అనసూయ (సీతక్క) ,సి.ఎస్ కే.రామకృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీక్ష సమావేశం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళా సంఘాల సాధికారత, పెట్రోల్ బంకులు, పవర్ ప్రాజెక్టుల అభివృద్ధికి సన్నాహాలు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. సంగారెడ్డి పట్టణంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మహిళా పెట్రోల్ బంక్ ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ బంక్‌ను జిల్లా మహిళా సంఘాల ఆధ్వర్యంలో నడిపించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. అలాగే కోహిర్ మండలంలో మరో పెట్రోల్ బంకు ఏర్పాటుకు స్థల సేకరణ పూర్తయిందనీ, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలో గుమ్మడిదల, నాగలిగిద్ద మండలాల్లో రెండు సోలార్ పవర్ ప్లాంట్ లను పైలట్ ప్రాజెక్టులుగా ఏర్పాటు చేయడానికి భూసేకరణ పూర్తయిందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె వివరించారు. ఈ నెల 12వ తేదీ నాటికి జిల్లాలోని అన్ని పాఠశాలలకు 100 శాతం స్కూల్ యూనిఫాంలు అందజేసేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సంవత్సరమే జిల్లా స్థాయిలో దివ్యాంగుల సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఇందులో కిషోర్ బాలికలు, వృద్ధులు, అన్ని వయస్సుల దివ్యాంగులను చేర్చుకునేలా సమగ్రమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ, వారానికి రెండు సార్లు సదరన్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పేదవారికే ఇందిరమ్మ ఇండ్లు

- ఉన్నోళ్లకు ఇచ్చే ప్రసక్తే లేదు
- మొదటి విడతలో బహుపేదోళ్లకు ఇచ్చాం
- మిగిలిన విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తాం
- ఏదులాపురం మున్సిపాలిటీ పర్యటనలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్, జూన్ 9 (జనం సాక్షి) :** ఇందిరమ్మ ఇండ్లు పేదవారికే ఇస్తామని,ఉన్నోళ్లు ఆశించినా వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మండలం లోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి, తెల్దారుపల్లి, పోలేపల్లి ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రజలు ఏరికోరి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర పూర్తి కావొస్తుందని తెలిపారు. ఈ ఏడాదిన్నర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్నాలకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్నబియ్యం ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చామని పేర్కొన్నారు. ఇంకా అమలు చేయాల్సిన హామీలు కొన్ని ఉన్నాయని వాటన్నింటిని కూడా ఒక్కరోజు ఆలస్యమైనా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు ప్రజల దరిచేర్చడంలో కాస్త ఆలస్యమవుతుందని తెలిపారు. తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పేదవాళ్లలో బహుపేదవాళ్లకు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు, మూడు, నాలుగు విడతలు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఇప్పుడు ఇళ్లు రాలేదని బాధపడొద్దని రాబోయే విడతల్లో వారికి ఖచ్చితంగా ఇచ్చే బాధ్యత తనదని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో వచ్చే ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే వారికి ప్రజల ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర గిద్దంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ముద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, ఆర్డీవో నరసింహారావు,రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్,ఎదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి,మద్ది మల్లారెడ్డి, తమ్మినేని నవీన్,రామూర్తి నాయక్ తదితరులు పాల్గొన్నారు.






# లాభాల్లో ముగిసిన మార్కెట్లు..

## • బ్యాంక్ షేర్లదే హవా...

**జనంసాక్షి:**దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. లండన్ లో యూఎస్-చైనా వాణిజ్య చర్చలకు ముందు సానుకూల ప్రపంచ సెంటిమెంట్, బలమైన యూఎస్ ఉద్యోగాల డేటా, యూఎస్-ఇండియా వాణిజ్య చర్చల పురోగతి వంటి అంతర్జాతీయ అంశాలతో పాటు ఆర్బీఐ బలమైన ద్రవ్య విధాన చర్యల మద్దతుతో భారతీయ ఈక్విటీ బెంచ్ మార్క్ సూచీలు సానుకూలంగా చలించాయి. ఇంట్రా డేలో 82,669 వద్ద గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్ 256.22 పాయింట్లు (0.31 శాతం) పెరిగి 82,445.21 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 కూడా 100.15 పాయింట్లు లేదా 0.4 శాతం లాభపడి 25,103.20 వద్ద ముగిసింది. రంగాల వారీగా చూస్తే రియల్టీ మినహా మిగతా అన్ని రంగాలు



లాభాల్లో ముగిశాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహారాష్ట్ర బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనార్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్, ప్రైవేట్ బ్యాంక్స్, ఐటీ, ఎనర్జీ 1 శాతానికి పైగా పెరిగాయి. సెన్సెక్స్‌లో కొటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, మారుతీ సుజుకీ, పవర్ గ్రిడ్, ఎన్టీపీసీ, టీసీఎస్ షేర్లు లాభాల్లో ముగిశాయి. అదేసమయంలో ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, భారతీ ఎయిర్టెల్ షేర్లు నష్టపోయాయి. విస్తృత మార్కెట్లలో నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 సూచీలు వరుసగా 1.13 శాతం, 1.57 శాతం లాభాలతో ముగిశాయి. మరోవైపు మార్కెట్లలో అస్థిరతను అంచనా వేసే ఫియర్ ఇండెక్స్ (ఇండియా వీఐఎక్స్) 0.43 శాతం పెరిగి 14.69 వద్ద స్థిరపడింది.

# సీఈఓకు సహాయకారిగా ఏఐ

**జనంసాక్షి:**గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కంపెనీ భవిష్యత్తు నాయకత్వం పనితీరుపై ఆసక్తికర ప్రకటన చేశారు. బ్లూమ్‌బర్గ్ టెక్ కాన్ఫరెన్స్‌లో పిచాయ్ పాల్గొని మాట్లాడారు. సంస్థ సీఈఓ తదుపరి నిర్ణయాలు తీసుకోవడానికి, రోజువారీ కార్యకలాపాల్లో సహాయపడటానికి కృత్రిమమేధ తోడుంటుందని చెప్పారు. ఈ ప్రకటన కృత్రిమ మేధ ఆధారిత ఉత్పాదకత పట్ల గూగుల్ నిబద్ధతను నొక్కిచెబుతుంది. కృత్రిమ మేధ మానవ నాయకత్వాన్ని భర్తీ చేయడానికి బదులుగా దాన్ని మెరుగుపరుస్తుందనే భావనను పిచాయ్ ప్రకటన బలపరుస్తుంది. ఎగ్జిక్యూటివ్ స్థాయి నాయకత్వంలో కృత్రిమ మేధను వాడడం, శ్రామిక శక్తి అంతటా ఏఐను ఏకీకృతం చేసే గూగుల్ విస్తృత వ్యూహానికి అనుగుణంగా ఈ ప్రకటన ఉందని టెక్ నిపుణులు భావిస్తున్నారు. పిచాయ్ తెలిపిన వివరాల ప్రకారం కార్యనిర్వాహక నిర్ణయాలను ఆటోమేట్ చేయడానికి బదులుగా ఏఐ వ్యూహాత్మక సలహాదారుగా పనిచేస్తుంది. పెద్ద మొత్తంలో డేటాను సేకరించడానికి, వర్క్‌ఫ్లోలను ఆప్టిమైజ్ చేయడానికి, సృజనాత్మక పరిష్కారాలను మరింత సమర్థవంతంగా అన్వేషించడానికి నాయకులకు ఏఐ సహాయపడుతుంది. పిచాయ్ స్వయంగా రిప్లిట్, కర్సర్ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత కోడింగ్ సాధనాలతో ప్రయోగాలు చేస్తున్నారు. వాటిని 'వైబ్ కోడింగ్' అని పిలుస్తున్నారు. ఈ ప్రక్రియ ద్వారా సాధారణ ప్రాంప్ట్‌లతో కస్టమ్ వెబ్ పేజీలను సృష్టించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయపడుతుంది.



# పేమెంట్ లేకుండానే ట్రైన్, ఫ్లైట్ టికెట్లు

**జనంసాక్షి:**దేశంలో ఎక్కువమంది ప్రయాణించే రవాణా వ్యవస్థ రైల్వేలు. నిత్యం కోట్లాదిమంది రైళ్లలో వివిధ గమ్యస్థానాలకు ప్రయాణిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో సాధారణ రైలు సర్వీస్‌లతోపాటు ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సైతం రైల్వే శాఖ అందిస్తోంది. ఇందులో భాగంగా ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్సీటీసీ) ప్రయాణికుల కోసం కొత్త డిజిటల్ పేమెంట్ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. 'ఈపేలేటర్' పేరుతో అందుబాటులోకి వచ్చిన ఈ స్కీమ్ ద్వారా ప్రయాణికులు రైలు, విమాన టికెట్లను బుక్ చేసుకుని తర్వాత ఎలాంటి వడ్డీ లేకుండా చెల్లించవచ్చు. ఈపేలేటర్ ఆప్షన్ వెబ్‌సైట్, మొబైల్ యాప్ రెండింటిలోనూ అందుబాటులో ఉంది. దేశీయ, అంతర్జాతీయ విమాన టిక్కెట్లు, టూర్ ప్యాకేజీలను ఈ ఆప్షన్ ద్వారా బుక్ చేసుకోవచ్చు. అంతేకాక, తత్కాల్ టికెట్లను బుక్ చేయడానికి కూడా ఈ సేవను ఉపయోగించుకోవచ్చు. ప్రయాణికులు ఎలాంటి వడ్డీ లేకుండా 14 రోజుల్లో చెల్లించవచ్చని ఐఆర్సీటీసీ తెలిపింది. తక్షణ, చెల్లింపు రహిత బుకింగ్ ప్రయోజనాలను పొందే ప్రక్రియ సాధారణ బుకింగ్ మాదిరిగానే సులభంగా ఉంటుంది. ఐఆర్సీటీసీ అందించే రైలు, విమానం లేదా టూర్ ప్యాకేజీలను ప్రయాణికులు ఎంచుకోవాల్సి ఉంటుంది. పేమెంట్ పేజీలోకి వెళ్లిన తర్వాత ప్రయాణికులు 'ఈపేలేటర్' ఆప్షన్‌ను ఎంచుకుని బుకింగ్‌ను కన్ఫర్మ్ చేసుకోవచ్చు. కార్డు వివరాలు లేదా వాలెట్ బ్యాలెన్స్ అవసరం లేదు.



# పసి మనసులకు కావాలి ఆర్థిక పాఠాలు

**జనంసాక్షి:**మనీ మేనేజ్‌మెంట్ ఒక కళ. జీవితంలో సరైన సమయంలో సరైన ఆర్థిక పరమైన నిర్ణయం తీసుకోకపోతే చాలా నష్టపోవాల్సి వస్తుంది. అలాంటి సబ్జెక్టును పిల్లలకు దురదృష్టవశాత్తు పాఠశాలల్లో చాలా అరుదుగా నేర్పిస్తారు. పిల్లలు కూడా మనకెందుకులే ఇప్పుడే నేర్చుకోవడం అనే ధోరణితో ఉన్నారు. కానీ అది సరికాదు. పాఠశాలల్లో వీలుకాని ఆర్థిక పాఠాల్ని ఇంట్లోనే నేర్చుకోవాలి. ఈ విషయాలపై పిల్లలకు ఎంత తొందరగా అవగాహన కలిగి ఉంటే అంత మంచిది. ఈ క్రమంలో ఎలాంటి ప్రతికూల ఆలోచనలు రాకుండా జాగ్రత్త పడాలి. చిన్న వయసులో పిల్లలు నేర్చుకోవాల్సిన కొన్ని ఆర్థిక అంశాల గురించి తెలుసుకుందాం. జీవితంలో డబ్బు పాత్ర ఎమిటో వివరంగా తెలుసుకోవాలి. భవిష్యత్తులో ఎలా ఈ డబ్బు సంపాదిస్తారో స్పష్టత ఏర్పరుచుకోవాలి. అందుకు ఎలాంటి మార్గాలను ఎంచుకుంటారో ముందే అవగాహన కల్పించుకోవాలి. ఈ దశలోనే అవసరాలు, సౌకర్యాలకు మధ్య తేడా ఏంటో తెలుసుకోవాలి. రూపాయి ఖర్చు చేయడం మానేస్తే.. రూపాయి సంపాదించినట్లే.. ఈ సూత్రం పిల్లలు ఎప్పుడూ గుర్తించుకోవాలి. ప్రతి రూపాయి విలువను అర్థం చేసుకోవాలి. పొదుపు చేస్తే వచ్చే లాభాలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలి. ఇంట్లో చిన్నచిన్న పనులు చేస్తున్నప్పుడు అమ్మానాన్నలు వచ్చే మనీని పొదుపు చేసి అత్యవసరమైన వస్తువులను వీరిపై ఆధారపడకుండా కొనుగోలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. అలాంటప్పుడు డబ్బు విలువ అర్థం అవుతుంది. పొదుపు, ఖర్చుపై అవగాహన వచ్చాక మెల్లిగా పెట్టుబడులకు సంబంధించిన అంశాలను తెలుసుకోవాలి. పోస్టాఫీసుల్లో అకౌంట్ ఓపెన్ చేసేలా పిల్లల కోసం ప్రత్యేకంగా సేవింగ్స్ పథకాలున్నాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లు వంటి చిన్న చిన్న పెట్టుబడి మార్గాల్ని అలవరుచుకోవాలి. ఆదాయానికి తగ్గట్టే ఖర్చు చేయాలన్న సూత్రాన్ని ప్రధానంగా తెలుసుకోవాలి. అందుకోసం ఆర్థిక ప్రణాళిక ఎలా వేసుకోవాలో నేర్చుకోవాలి. ఇంట్లో ఆదాయం.. దాన్ని ఎలా ఖర్చు చేస్తున్నాం.. వంటి విషయాల్ని అవగాహన చేసుకోవాలి. ఇంట్లో అత్యవసర సమయంలో ఆర్థిక అవసరాల కోసం తీసుకునే రుణాలకు సంబంధించిన వివరాలను పిల్లలు తెలుసుకోవాలి. ఎలాంటి సమయంలో అప్పు చేయాలి? అప్పు చేయడం ద్వారా ఎలాంటి పరిస్థితులు ఏర్పడుతాయి.. అప్పు చేయకుండా ఉండాలంటే ఎలా మెదలాలి.. వంటి అంశాలను తెలుసుకోవాలి.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 5.40 | ₹ 5.42 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 89,550 | ₹ 97,690 |
| --- | --- |
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,18,000

# మోతీలాల్ ఓస్వాల్ నుంచి కొత్త ఫండ్..

### ఇన్వెస్ట్ ఎక్కడ చేస్తారంటే..

**జనంసాక్షి:**బీఎస్ఈలో నమోదైన టాప్-1000 కంపెనీల్లో పెట్టుబడులకు అవకాశం కల్పించే లక్ష్యంతో మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్ సంస్థ.. బీఎస్ఈ 1000 ఇండెక్స్ ఫండ్ పేరుతో న్యూ ఫండ్ ఆఫర్‌ను ప్రారంభించింది. ఈ నెల 19




వరకు పెట్టుబడులకు అందుబాటులో ఉంటుంది. కనీస పెట్టుబడి రూ.500. అభిరూప్ ముఖర్జీ ఈ పథకానికి మేనేజర్‌గా వ్యవహరించనున్నారు. మార్కెట్ విలువ పరంగా టాప్100 లార్జ్‌క్యాప్ కంపెనీల్లో, తదుపరి మార్కెట్ విలువ పరంగా 150 మిడ్‌క్యాప్ కంపెనీలలో, ఆ తదుపరి 400 స్మాల్‌క్యాప్ కంపెనీల్లో, వీటి తర్వాత మార్కెట్ విలువ పరంగా 350 టాప్ మైక్రోక్యాప్ కంపెనీల్లో ఈ పథకం పెట్టుబడులు పెడుతుంది. టాప్250 కంపెనీలు మినహా మిగిలిన 750 కంపెనీలు స్మాల్, మైక్రోక్యాప్ కనుక అస్థిరతల రిస్క్ ఎక్కువగా ఉంటుందని ఇన్వెస్టర్లు గమనించాలి. ఎమ్‌కే ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ సంస్థ తాజాగా ఎస్ఐఎండీ క్యాప్ గ్రోత్ ఇంజిన్ ఫండ్‌ను ఆవిష్కరించింది. 2025-26లో రూ. 500-1,000 కోట్ల ఏయూఎం (నిర్వహణలోని అసెట్స్ పరిమాణం) లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ఫండ్ ప్రధానంగా స్మాల్, మిడ్‌క్యాప్ సెక్యూరిటీల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. ద్రవ్యోల్బణం .. వడ్డీ రేట్లు తగ్గుముఖం పట్టడం, కుటుంబాల ఆదాయం మెరుగుపడుతూ, వినియోగం పెరుగుతుండటం తదితర అంశాలన్నీ స్మాల్, మిడ్ క్యాప్ షేర్లలో ఇన్వెస్ట్ చేసేందుకు సానుకూలంగా నిలుస్తున్నాయని సంస్థ డైరెక్టర్ మనీష్ సంతాలియా తెలిపారు.

# వామ్మో.. మస్క్ స్టార్‌లింక్ ఖర్చులు తడిసిమోపెడు

## • నెలవారీ ప్లాన్ రూ.3 వేలు?
## • హార్డ్‌వేర్ ఖర్చూ ఎక్కువే!

**జనంసాక్షి:**దేశంలో శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ సేవలను ప్రారం భించేందుకు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్ లింక్‌కు మార్గం సుగమమైంది. ఇటీవలే డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ నుంచి కీలక అనుమతులు పొందింది. భారతీ ఎయిర్‌టెల్‌కు చెందిన వన్‌వెబ్, రిలయన్స్ జియో ఇప్పటికే ఈ తరహా అనుమతులు అం దుకున్నాయి. ఈ నేపథ్యంలో స్టార్ లింక్ సేవలకు సం బంధించిన ధర ఎంత ఉండొచ్చనే దానిపై చర్చ మొ దలైంది. ఇప్పటికే వందకు పైగా దేశాల్లో సేవలందిస్తున్న స్టార్‌లింక్.. ఇటీవలే బంగ్లాదేశ్‌లోనూ తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఇందుకోసం హార్డ్‌వేర్ (డేటా రిసీవర్) ధరను రూ.33 వేలుగా నిర్ణయించింది. నెలవారీ ప్లాన్ ధరలు రూ.3 వేల నుంచి ప్రారంభం అవుతాయి. అదే ధరను భారత్‌లోనూ పెట్టొచ్చని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ సీఎన్‌బీసీ-18 తన కథనంలో పేర్కొంది. దేశంలోని ప్రధాన నగరాలు, చిన్న చిన్న పట్టణాల్లో జియో, ఎయిర్‌టెల్, బీఎస్ఎన్ఎల్ వంటి ప్రముఖ టెలికాం కంపెనీలు బ్రాడ్‌బ్యాండ్ సేవలందిస్తున్నాయి. ఆయా కంపెనీల మధ్య ఉన్న పోటీ దృష్ట్యా ఉచిత ఇన్‌స్టలేషన్ అందిస్తున్నాయి. 100 ఎంబీపీఎస్ వేగంతో అపరిమిత డేటాను వెయ్యి రూపాయల లోపే అందిస్తున్నాయి. వీటికి



ఓటీటీ, టీవీ ప్రయోజనాలు అదనం. దీంతో పోలిస్తే స్టార్ లింక్ ధర చాలా ఎక్కువ. అయితే, టెలికాం సిగ్నళ్లు అందని మారుమూల గ్రామా లు, కొండ ప్రాంతాల్లో స్టార్ లింక్ సేవలు ఉపయో గపడతాయి. సంప్రదాయ ఉపగ్రహాల నుంచి కా కుం డా.. లో ఎర్త్ ఆర్బిట్ ఉపగ్రహాల ద్వారా ఈ సేవలను ఇస్తోంది. ఇవి భూమికి 550 కిలోమీటర్ల ఎగువన ఉంటాయి. ఇలాంటి శాటిలైట్లు స్టార్‌లింక్‌కు 7వేలు ఉండగా.. క్రమంగా వీటి సంఖ్యను 40వేలకు పెంచనుంది.

### స్పెక్ట్రమ్ కేటాయించాకే..

ప్రస్తుతం లైసెన్స్ పొందిన సంస్థలు, వాణిజ్య శాట్‌కామ్ స్పెక్ట్రమ్ కోసం మరింత సమయం ఎదురుచూడాల్సి వస్తుంది. ఈ సేవల కోసం స్పెక్ట్రమ్ ధరలు నిబంధనలు, షరతులపై సిఫారసులను టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ ప్రభుత్వానికి పంపింది. ప్రభుత్వం తుది మార్గదర్శకాలు నిర్దేశించాక, స్పెక్ట్రమ్ కేటాయింపులు జరిగితేనే ఈ కంపెనీలు తమ సేవలను ప్రారంభించగలవు. దీనికితోడు ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ అథరైజేషన్ సెంటర్ నుంచి కూడా ఆయా కంపెనీలు అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఆపై అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చుకోవాలి. దీంతో శాటిలైట్ ఇంటర్నెట్ సేవల ప్రారంభానికి మరో ఏడాది గడువు పడుతుందనేది అంచనా.


### ఉగ్రవాదాన్ని ఆపేవరకు సింధూ జలాలపై

# చర్చలుండవు

సింధూ జలాలపై చర్చించాలని భారత్‌కు పాకిస్థాన్ వరుస లేఖలు రాస్తోంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ జల వనరుల కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తాజా భారత్ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలంటూ మరోసారి కోరారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత్ లేవనెత్తిన అభ్యంతరాలపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్టు భారత జలవనరుల కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీకి రాసిన లేఖలో పదే పదే ప్రస్తావించారని పేర్కొన్నాయి. పాక్ లేఖలకు భారత్ ఎలాంటి అభిప్రాయాన్ని పంపలేదని తెలుస్తోంది. ఉగ్రవాదంపై పాకిస్థాన్ స్పష్టమైన వైఖరి తెలియజేసే వరకూ సింధూ జలాల ఒప్పందంపై నిలిపివేత కొనసాగుతుందని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఉగ్రవాదం సమస్య పరిష్కారం అయ్యే వరకు సింధూ జలాలపై పాకిస్థాన్‌తో చర్చలు ఉండబోవని తేల్చి చెప్పింది. సింధూ నది, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంలో భారత్, పాకిస్థాన్ మధ్య 1960లో సింధూ జలాల ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం సింధూ ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్‌కు హక్కులు లభించాయి. సింధూ నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పేందుకు సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. దీంతో పాకిస్థాన్‌లో నీటి కష్టాలు మొదలయ్యాయి. పలు డ్యామ్‌ల్లో నీటి మట్టం దారుణంగా పడిపోయింది. దాదాపు డెడ్‌లెవల్‌కు చేరిందని గణాంకాల ద్వారా వెల్లడైంది.

# చైనా ఈవీకి సవాళ్లుగా అస్థిర ధరలు..

**జనంసాక్షి:**అధిక ధరలు మార్కెట్ అస్థిరతకు కారణం అవుతుండడంతో చైనా ఎలక్ట్రిక్ వెహికల్ (ఈవీ) రంగం ఒడిదొడుకులకు లోనవుతోంది. దాంతో చైనా ఈవీలో ప్రధాన పాత్ర పోషిస్తున్న



బీవైడీ ధరల తగ్గింపు నిర్ణయాలు చేపడుతున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇది మార్కెట్ స్థిరత్వం, పోటీతత్వంపై ఆందోళనలను రేకెత్తిస్తుంది. ఇదిలాఉండగా, చైనా ప్రభుత్వం రంగంలోకి దిగి స్థానిక కంపెనీలు స్వీయ నియంత్రణ పాటించాలని, తక్కువ ధరకు తమ ఉత్పత్తులు అమ్ముకోవద్దని కోరింది. ఈ పరిణామాలకు కారణం డిమాండ్ కంటే అధిక సరఫరా ఉండడమేనని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. చైనా తయారీదారులు మార్కెట్‌లోని డిమాండ్ కంటే చాలా ఎక్కువ ఎలక్ట్రిక్ వాహనాలను ఉత్పత్తి చేస్తున్నారు. డిమాండ్ తగ్గడంతో కంపెనీలు అమ్మకాల ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నాయి. దాంతో చేసేదేమిలేక ధరల తగ్గింపు నిర్ణయాలు తీసుకుంటున్నాయి. దీనివల్ల ప్రధాన బ్రాండ్ల లాభాల మార్జిన్లు తగ్గుతాయని, చిన్న కంపెనీలు పూర్తిగా నష్టాల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. మితిమీరిన రాయితీల వల్ల 'మేడ్-ఇన్-చైనా' ఎలక్ట్రిక్ వాహనాల దీర్ఘకాలిక ప్రతిష్ఠ మసకబారుతుందని అధికారులు భయపడుతున్నారు. భారీగా ధరల తగ్గింపు వల్ల చైనా బ్రాండ్ విశ్వసనీయత దెబ్బతింటుందని చెబుతున్నారు. ఇది వినియోగదారులు ఉత్పత్తుల నాణ్యత, విలువను ప్రశ్నించేలా చేస్తుంది. దీన్ని పరిష్క రించడానికి చైనా ప్రభుత్వం వాహన తయారీదారులకు ధరల క్రమశిక్షణను పాటించాలని పిలుపునిచ్చింది. పరిశ్రమను దెబ్బతీసే పద్ధతులను నివారించాలని కోరింది.

# కర్మ అంటే ఇదేనేమో.. ట్రంప్‌పై మాస్ ట్రోలింగ్

వాషింగ్టన్: 'కర్మ' ఎవరినీ వదలదు అంటారు. అచ్చంగా ఇలాంటి అనుభవమే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఎదురైంది. అంతకుముందు, మాజీ అధ్యక్షుడు జో బైడెన్..విమానం ఎక్కుతున్న సమయంలో కిందపడిన సందర్భంలో ట్రంప్ ఆయనపై సెటైర్లు వేశారు. తాజాగా ట్రంప్ కూడా విమానం ఎక్కుతూ అలాగే కింద పడబోయారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ క్రమంలో పలువురు నెటిజ?న్లు ట్రంప్‌పై సెటైరికల్ కామెంట్స్ చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ న్యూజెర్సీలోని ఎయిర్‌ఫోర్స్ వన్ విమానం మెట్లు ఎక్కుతున్న సమయంలో జారిపడ్డాడు. ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో క్యాంప్ డేవిడ్‌కు వెళ్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ట్రంప్ మెట్లపై చేయివేసి పైకి లేచారు. అనంతరం, రూబియో సైతం కిందపడబోయారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను పలువురు నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. బైడెన్ 2.0 ట్రంప్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇక, జో బైడెన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. మెట్లు ఎక్కుతున్న సమయంలో బైడెన్ పలు సందర్భాల్లో కింద పడిపోయారు. దీంతో, బైడెన్‌ను టార్గెట్ చేసిన ట్రంప్.. పలుమార్లు ఎగతాళి చేసి మాట్లాడారు. ఇప్పుడు అలాంటి విచిత్ర పరిణామమే ట్రంప్‌కు కూడా ఎదురైంది.

# గ్రెటా థన్‌బర్గ్‌కు ఘోర అవమానం..

### గాజా దారిలో ఇజ్రాయెల్ అడ్డగింత

గాజా: యుద్ధంతో మరుభూమిగా మారుతున్న గాజాపై ఇజ్రాయెల్ మరోమారు తన ప్రతాపాన్ని చూపింది. స్వీడిష్ పర్యావరణ కార్యకర్త, ఫ్రైడేస్ ఫర్ ఫ్యూచర్ పేరుతో ఉద్యమాన్ని ఉద్యమాన్ని నడుపుతున్న గ్రెటా థన్‌బర్గ్‌తో పాటు పలువురిని గాజా స్ట్రిప్‌కు తీసుకువెళుతున్న మానవతా నౌక(హ్యూమానిటేరియన్ షిప్)ను ఇజ్రాయెల్ కమాండోలు అడ్డుకున్నారు. ఈ నౌకలో పాలస్తీనా అనుకూల ఫ్రీడమ్ ఫ్లోటిల్లా కూటమి (ఎఫ్ఎఫ్‌సీ)కి చెందిన కార్యకర్తలలో పాటు యూరోపియన్ పార్లమెంట్ (ఎంఈపీ) సభ్యురాలు రిమా హసన్ కూడా ఉన్నారు. తాజాగా లైఫ్ జాకెట్లు ధరించి, చేతులు పైకెత్తి కూర్చున్న కొందరి ఫోటోను ఇజ్రాయెట్ పోస్ట్ చేసింది. ఫ్రీడమ్ ఫ్లోటిల్లా సిబ్బందిని ఇజ్రాయెల్ సైన్యం అంతర్జాతీయ జలాల్లో తెల్లవారుజామున అరెస్టు చేసిందని ఇజ్రాయెల్ పేర్కొంది. మానవతావాద సమూహాల కూటమి(ఎఫ్ఎఫ్‌సీ)టెలిగ్రామ్ యాప్‌లో మాడ్లీన్‌తో సంబంధం కోల్పోయామని, ప్రయాణికులను ఇజ్రాయెల్ దళాలు కిడ్నాప్ చేశాయని పేర్కొంది. శుక్రవారం సిసిలీ నుంచి బయలుదేరిన ఈ నౌక ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి ముందు నుంచి గాజాపై ఇజ్రాయెల్ నావికా దిగ్బంధనను సవాలు చేస్తూ వస్తోంది. అలాగే బాధితులకు సహాయం అందించడమే లక్ష్యంగా పెట్టుకుందని ఎఫ్ఎఫ్‌సీ తెలిపింది. తాజాగా ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ నౌకను సెలబ్రిటీల సెల్ఫీ నౌకగా పేర్కొంది. అది ఇజ్రాయెల్ తీరానికి సురక్షితంగా చేరుకుంటుందని, ఓడలో ప్రయాణిస్తున్న కార్యకర్తలు ప్రచారం


# 11న ఇమ్రాన్ ఖాన్ విడుదల?

హైదరాబాద్: అల్-ఖాదిర్ ట్రస్ట్ కేసులో బెయిల్ లభిస్తే జూన్ 11వ తేదీన పాకిస్తాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ జైలు నుంచి విడుదలయ్యే వీలుందని పాకిస్తాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ పార్టీ చీఫ్ గోహర్ అలీఖాన్ ప్రకటించారు. దాదాపు రూ. 2,200 కోట్ల అల్-ఖాదిర్ యూనివర్సిటీ ట్రస్ట్ కేసులో ఇమ్రాన్ ఖాన్, అతని భార్య బుష్రా బీబీలకు పడిన శిక్షలను రద్దుచేయాలంటూ దాఖలైన పిటిషన్లపై ఇస్లామాబాద్ హైకోర్టు జూన్ 11న నిర్ణయం తీసుకోనుందని అలీఖాన్ ఆదివారం చెప్పారు. పదవి కోల్పోయాక 72 ఏళ్ల ఇమ్రాన్ 2023 ఆగస్ట్ నుంచి రావల్పిండి నగరంలోని అడియాలా జైలులో గడుపుతున్నారు.

# ఎనిమిది నిమిషాలు చనిపోయి..

### ఏమైందో చెప్పిన మహిళ

కొలరాడో: మృత్యువు అనేది ఒక అంతుచిక్కని రహస్యం. జననం ఆవలి మరణంలో ఏముందో తెలుసుకోవాలని మనిషి కొన్ని వేల ఏళ్ల తరబడి ప్రయోగాలు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే పలు ఊహాగానాలు పుట్టుకువస్తున్నాయి. అయితే వీటికి స్పష్టమైన ఆధారాలు ఉండటం లేదు. తాజాగా అమెరికాకు చెందిన ఒక మహిళ 'స్పృహ'కు ఆవతలివైపు ఏముందో చూశానని చెబుతూ అందరినీ ఆశ్చర్యపరిచింది. కొలరాడోకి చెందిన బ్రియానా లాఫెర్టీ(33)తాను నిర్జీవ శరీరంతో తేలుతూ కాలం తెలియని లోకంలోకి ప్రవేశించానని చెప్పింది. ఆమె మయోక్లోనస్ డిస్టోనియా అనే వ్యాధితో బాధపడుతోంది. వైద్యులు ఆమె చనిపోయిందని ప్రకటించిన ఎనిమిది నిముషాల



తరువాత ఆమె లేచి కూర్చుని, తనకు ఇంతలో ఏమి జరిగిందో వివరించింది. చివరిసారిగా తనకు 'సిద్ధంగా ఉన్నారా'? అనే మాట వినిపించిందని లాఫెర్టీ తెలిపారు. ఆ తర్వాత అంతా చీకటిగా మారిందన్నారు. 'మరణం ఒక భ్రమ? ఆత్మ ఎన్నటికీ చనిపోదు. మన స్పృహ సజీవంగా ఉంటుంది. అది రూపాంతరం చెందుతుంది. మరణానంతర జీవితంలోనూ నా ఆలోచనలు కొనసాగాయి. అక్కడ మన ఆలోచనలు వాస్తవికతను చూస్తాయని నేను గ్రహించాను. ఇది ఒక వరం' అని లాఫెర్టీ 'ది మిర్రర్'కు చెప్పారు. ఇంకా ఆమె మాట్లాడుతూ 'ఆ సమయంలో నేను అకస్మాత్తుగా నా భౌతిక శరీరం నుండి విడిపోయాను. నేను అప్పటి నా మానవ స్వభావాన్ని చూడలేదు. గుర్తుంచుకోలేదు. నేను పూర్తి నిశ్చలంగా ఉన్నాను. సజీవంగా, అవగాహనతో, గతంలో కంటే అధిక ప్రశాంతతను అనుభూతి చెందాను. ఎటువంటి నొప్పిలేదు. కేవలం ప్రశాంతత, స్పష్టత మాత్రమే ఉంది. ఆ సమయంలో మన భూసంబంధమైన ఉనికి అంతం కాదని కనుగొన్నాను. అక్కడ మనకంటే ఉన్నతమైన ఉనికి, తెలివితేటలు ఉన్నాయి. అవి బేషరతు ప్రేమతో మనల్ని ముందుకు నడిపిస్తాయి. అక్కడ సమయం అనేది లేదు. అయినప్పటికీ అంతా పరిపూర్ణంగా ఉంది' అని లాఫెర్టీ తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
10 జూన్ 2025

# రాజంపేట మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే అదుపుతప్పిన బస్సు
- అక్కడికక్కడే ఇద్దరు మృతి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 9 (జనం సాక్షి) :** కామారెడ్డి జిల్లా రాజంపేట మండల లో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గుండారం నుండి కామారెడ్డికి వస్తున్న ఆర్టీసీ బస్సు టీవీఎస్ ఎక్సెల్ ఢీకొనగా ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్ర సమీపంలో పెద్దపల్లి గ్రామ శివారులో ఈ సంఘటన చోటుచేసుకుంది. అర్టీసీ బస్ టీవీఎస్ ఎక్సెల్ మీద ఉన్న రాజంపేట మండలం బస్వన్నపల్లి గ్రామానికి చెందిన దోమకొండ నడిపి సిద్ధిరాములు50 అతని మనుమడు శ్రేహాన్ 04 మృతి చెందారు. శ్రేహాన్ కు కుక్క కరిసిందని బస్వన్నపల్లి నుంచి రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కి చికిత్స గురించి వెళ్తుండగా బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బస్సు నెంబర్ ఎపి 29 జడ్ 1743 అదుపుతప్పి వేగంగా టీవీఎస్ ఎక్సెల్ పై కి దూసుకెళ్లడంతో ఆర్టిసి బస్సు ముందు భాగంలో టీవీఎస్ ఎక్సెల్ ఇరుక్కుపోయి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బస్వన్నపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు పెద్ద ఎత్తున ఘటన స్థలానికి చేరుకొని రోడ్డుపై ఆందోళన నిర్వహించారు. దీంతో కామారెడ్డి నుంచి మెదక్ కు గుండారం వెళ్లే రోడ్డుపై ఎక్కడికక్కడే ట్రాఫిక్ స్తంభించిపోయింది. ప్రస్తుతానికి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. బస్సు కిందనే మృతులు టీవీఎస్ ఎక్సెల్ అక్కడే ఉన్నాయి. ప్రస్తుతం ఆందోళన కొనసాగుతూనే ఉంది. కామారెడ్డి డిపో సిఐ లింగమూర్తి ఘటన స్థలానికి చేరుకొని ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించారు. గ్రామస్తులను కుటుంబ సభ్యులను పోలీసులు నచ్చజెప్పి ఆందోళన విరమింప చేశారు అనంతరం మృతులను కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బోధన్ నియోజకవర్గ నాయకుల మూకుమ్మడి రాజీనామా

## స్థానిక సంస్థల ఎన్నికలలోపు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



**బోధన్, జూన్ 9 (జనంసాక్షి) :** సిన్సియారిటి, సీనియార్టీకి ప్రాధాన్యత ఇవ్వకుండా మంత్రివర్గ విస్తరణలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి స్థానం కల్పించకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ లోని పిసిసి అధ్యక్షుడుకి తమ రాజీనామా లేఖలను అందించారు. ఈ సందర్భంగా టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్ మాట్లాడు తూ, అధికారంలో లేకపోయినప్పటికీ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గత పది సంవత్సరాలుగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బతికించడం జరిగిందన్నారు. రెండుసార్లు మంత్రి పదవులు చేపట్టిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోవడంలో గల మతలబు ఏమిటని ఆయన ప్రశ్నించారు. అవినీతికి తావు లేకుండా మచ్చలేని నాయకుడిగా గుర్తింపు సాధించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి రానున్న సంస్థాగత ఎన్నికలకు ముందే మంత్రి పదవి ఇవ్వాలని లేకుంటే నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని గంగా శంకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బోధన్ నియోజకవర్గంలోని బోధన్, ఎడపల్లి, రెంజల్, నవీపేట్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నామినేటెడ్ పదవులు పొందిన నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వాసులకు జాతీయ బంగారు నంది అవార్డుల




**కరీంనగర్ బ్యూరో, జూన్ 09 (జనంసాక్షి) :**
తెలంగాణ ఫార్మేషన్ డే, పర్యావరణ దినోత్స వం, నేషనల్ ఫ్రెండ్షిప్ డే సందర్భంగా తెలంగా ణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జి.సి. ఎస్. వల్లూరి ఫౌండేషన్, శ్రీ ప్రగతి ఫౌండేషన్ సంయుక్తంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రముఖులైన నిష్ణాతులందరినీ గుర్తించి హైదరా బాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన కార్యక్రమంలో "జాతీయ బంగారు నంది అవార్డుల"తో సత్కరించింది. ఈ సందర్భంగా వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న స్థానిక వాసుదేవ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ ని, ప్రభుత్వ విభాగంలో ఇంజనీరుగా సేవలందిస్తున్న ఈద కుమారస్వామిని, ప్రైవేటు విభాగంలో ఇంజనీరుగా విశేష సేవలందిస్తున్న కోల అన్నారెడ్డిని మాజీ మంత్రి సినీ ప్రముఖులు బాబు మోహన్, కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, ఆచార్య దైవిజ్ఞ శర్మ, మల్కాజ్ గిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ, సినీ ప్రముఖులు దొరై స్వామి, దర్బార్ చంద్రశేఖర్ లు చేతుల మీదుగా బంగారు నంది అవార్డులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు వివిధ రంగాలలో సేవలందించిన అతిరథ మహారథులు అట్లే కార్యక్రమ నిర్వాహకులు శ్రీ ఫౌండేషన్, జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ అలాగే శ్రీ ప్రగతి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలయన్స్ ప్రతినిధులు పులాల శ్యామ్, గాలిపెల్లి నాగేశ్వర్, చరిమెల వెంకటేశ్వర్లు, హైమవతి మహేష్, అల్లాడి ఆనంద్ కుమార్, సుద్దపల్లి ప్రసాద్, డాక్టర్ ఎం. వసంతరావు, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ అరుణ్ కటారి, డాక్టర్ రమణాచారి, డాక్టర్ నగేష్, డాక్టర్ బి. సునీల్ రాజ్, డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ సౌమ్య, డాక్టర్ సాయి మేఘన, డాక్టర్ సాయి ప్రీతం, తెలంగాణ రాష్ట్ర తానా అసోసియేషన్ ప్రతినిధులు, అవార్డు గ్రహీతలకు శుభాభినందనలు తెలిపారు.




# అధికారుల నిర్లక్ష్యంతో అక్రమాల జోరు

## అధికారులు, అక్రమ నిర్మాణదారులు కలిసి కుమ్మక్కయ్యారా?

## ఓపెనింగ్‌తో అక్రమం సక్రమమవుతుందా?

- కేపీహెచ్‌బీ డివిజన్‌లో అడ్డగోలుగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలు
- అనుమతులకు మించి నిర్మిస్తున్న అదనపు అంతస్తులు
- మూసాపేట్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అసమర్థ అధికారుల విధి నిర్వహణపై ప్రజల ఆగ్రహం
- ఫుట్‌పాత్‌ను ఆక్రమించిన షెడ్ నిర్మాణంపై చర్యలు లేవు
- ప్రజా ప్రతినిధుల పేర్లు, ఫోటోలను వాడుకుని అక్రమ నిర్మాణదారుల దందా
- ఆకాశాన్ని తాకేలా ఎగసిపడుతున్న భారీ అక్రమ భవనాలు



**కూకట్‌పల్లి, జూన్ 09 (జనంసాక్షి):**
మూసాపేట్ సర్కిల్‌లో అధికారుల నిర్లక్ష్యంతో అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్‌లు, అనుమతులకు మించిన అంతస్తుల నిర్మాణాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగం నిద్రమత్తులో ఉన్నట్లు కనిపిస్తోంది, ఈ అక్రమాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్‌లో అక్రమ షెడ్‌లు, నిబంధనలకు విరుద్ధమైన నిర్మాణాలు అడ్డుకట్ట లేకుండా కొనసాగుతున్నాయి. కమర్షియల్ ఏరియాలో హాస్టళ్లు, కార్యాలయా లతో రద్దీగా ఉండే ఈ ప్రాంతం లో వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా లాభదాయకంగా సాగుతున్నాయి. దీన్ని అదనుగా తీసుకుని కొందరు వ్యాపారవేత్తలు నిబంధన లకు విరుద్ధంగా ఇనుము షెడ్‌లు నిర్మించి, హోటళ్లు ప్రారంభిస్తూ డ్రైనేజీ, ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి, స్థానిక ప్రజా ప్రతినిధుల పేర్లు, ఫోటోలను ఉపయోగించి అక్రమ నిర్మాణదారులు అడ్డగోలుగా భవనాలు కట్టి, వాటిని అమాయకులకు అమ్మి భారీగా సంపాదిస్తున్నారు.
ముఖ్యంగా 23వ సర్కిల్‌లో ఈ అక్రమ నిర్మాణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చోద్యం చూస్తున్నారన్న అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నాయి. అధికారులు, అక్రమ నిర్మాణదారులు కుమ్మక్కయ్యారా? ప్రజా ప్రతినిధుల పేర్లు, ఫోటోలకు భయపడుతున్నారా? లేక లావాదేవీలకు అలవాటు పడ్డారా? అని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.
అక్రమ షెడ్‌లపై అధికారుల దృష్టికి తీసుకెళితే, "ఓపెన్ అయిపోయింది కదా" అంటూ తప్పించుకుంటున్నారు. అధికారులను మేనేజ్ చేసి ఓపెనింగ్ చేస్తే అక్రమం సక్రమమవుతుందా అని ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఉదాహరణ కు, కేపీహెచ్‌బీ 5వ ఫేజ్‌లో జగన్ గురూజీ ఆశ్రమం పక్కన ఇటీవల ఓపెన్ అయిన నేలవల్లి కిచెన్ హోటల్ ఒక అక్రమ షెడ్‌లో ప్రారంభమైంది.
అనుమతి పొందిన ఐదు అంతస్తులకు బదులు ఆరు అంతస్తులు నిర్మిస్తున్నా, టౌన్ ప్లానింగ్ అధికారులు "తమకేమీ తెలియదు" అని సమాధానమిస్తు న్నారు. వందలాది అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా, ఇంకా జరుగుతున్నా, ఎలాంటి చర్యలూ లేకపోవడం అధికారుల పనితీరును ప్రశ్నార్థకం చేస్తోంది. ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా, ఈ అక్రమ నిర్మాణాలు ఆగడం లేదు.

> 'అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు, నిబంధనలకు విరుద్ధంగా కట్టితే కూల్చేస్తాం' అని టౌన్ ప్లానింగ్ అధికారులు గొప్పలు చెబుతున్నారు. కానీ, క్షేత్రస్థాయిలో మూసాపేట్ సర్కిల్‌లో అక్రమ షెడ్‌లు, అనుమతులకు మించిన అంతస్తులు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన నిర్మాణాలు విచ్చలవిడిగా జరుగుతున్నా చర్యలు శూన్యం. కేపీహెచ్‌బీ కాలనీలో నిబంధనలను ఉల్లంఘిస్తూ హోటళ్లు, భవనాలు నిర్మిస్తున్నారు. అధికారులు నోటీసులతో సరిపెట్టి, పెద్ద నిర్మాణదారులకు కొమ్ము కాస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక ప్రజా ప్రతినిధుల పేర్లు, ఫోటోలతో అమాయకులను మోసం చేస్తూ అక్రమ నిర్మాణదారులు లాభాలు గడిస్తున్నారు. పేదలపై కఠినంగా వ్యవహరించే అధికారులు, భారీ అక్రమాలను ఎందుకు విస్మరిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చట్టపరమైన చర్యలు లేకుంటే వ్యవస్థపై నమ్మకం క్షీణిస్తుందని ఆందోళన వ్యక్తమవుతోంది.

దీంతో ప్రజలు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.
ఇప్పటికైనా అధికారులు స్పందించి, అక్రమ నిర్మాణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే, ప్రజలకు వ్యవస్థపై నమ్మకం పెరుగుతుంది. లేకపోతే, ఒకరిని చూసి మరొకరు ఇలాగే అక్రమ నిర్మాణాలకు పాల్పడి, వ్యవస్థ మరింత చెడిపోయే ప్రమాదం ఉంది.

**పేదలపైనే ఉక్కుపాదం, ధనికులపై ఉదాసీనత**
మూసాపేట్ టౌన్ ప్లానింగ్ అధికారులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ప్రమాదకరమైన షెడ్‌లు, భారీ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా, పేదలు, బలహీన వర్గాలు చేపట్టే చిన్న నిర్మాణాలపై మాత్రం కఠినంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. పెద్ద అక్రమ నిర్మాణదారులను వదిలేసి, పేదలపై ప్రతాపం చూపడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు? లావాదేవీలు అడ్డువస్తున్నా యా లేక ఇంకా జరగాల్సి ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి.

# ప్రజాప్రయోజనాల్లో కేంద్రం ప్రధాన భాగస్వామి

- మల్కాజ్గిరిలో రైల్వే ప్రాజెక్టులకు 100% కేంద్ర నిధులు
- పట్టణ అభివృద్ధిలో కేంద్రం కీలక పాత్ర
- కేంద్రం ఏమిచ్చిందని ప్రశ్నించడం విడ్డూరం : ఎంపీ ఈటల




**అల్వాల్, జూన్ 9 (జనం సాక్షి):** "రాష్ట్ర అభివృద్ధే దేశాభివృద్ధికి పునాది" అన్న లక్ష్యంతో బీజేపీ పనిచేస్తోందని, అలాంటి పార్టీని "రాష్ట్రానికి ఏమిచ్చింది?" అని ప్రశ్నించడం అసమంజసమని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం అల్వాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర నిధులే ప్రధాన వనరుగా ఉన్నాయని స్పష్టం చేశారు. "సీసీ రోడ్లు, గ్రామీణ నీటి సరఫరా, మురుగు కాలువలు, అంగన్‌వాడీ కేంద్రా లు, పాఠశాలలు, స్మశానవాటికలు... ఇవన్నీ కేంద్ర నిధులతోనే సాధ్యమవుతున్నాయి" అని వివరించారు. మల్కాజ్గిరి నియోజకవర్గం లో తుర్కపల్లి మినహా, అన్ని రైల్వే ప్రాజెక్టులకు 100% కేంద్ర నిధులు కేటాయించామన్నారు. బొల్లారం గేట్ వద్ద 1996లో ఆర్‌యుబీ నిర్మాణానికి రూ.36 లక్షల పరిహారం చెల్లించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పనులు ప్రారంభం కాలేదని ఆరోపించారు. తుర్కపల్లి, జనప్రియ వద్ద రూ.6.6 కోట్లతో ఆర్‌యుబీ నిర్మాణం త్వరలో ప్రారంభమవు తుందని తెలిపారు. మెదక్, మేడ్చల్, నేరేడ్మెట్, గౌతమ్ నగర్, భూదేవి నగర్‌లో రైల్వే బ్రిడ్జులు, ఆర్‌యుబీల నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించింద న్నారు. వరంగల్ జాతీయ రహదారిపై ప్రమాదకర రైల్వే ట్రాక్‌ల వద్ద రూ.102 కోట్లతో బ్రిడ్జుల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశామని, ఫతేనగర్ ఘటన తర్వాత నగరంలో రైల్వే పట్టాల వద్ద ప్రమాద నివారణకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. చర్లపల్లి, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కోట్లాది రూపాయలు, ఎల్బీనగర్‌లో రూ.650 కోట్లతో ప్రారంభించిన పనులకు అదనంగా రూ.250 కోట్లు కేటాయించామన్నారు.

*మాదాపూర్ : అక్రమంగా డిఫెన్స్ లిక్కర్ బాటిల్, 100 పేపర్ విస్కీ బాటిళ్లను రవాణా చేస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్న సంఘటన శేరిలింగంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శేరిలింగంపల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి లక్ష్మణ్ గౌడ్ వివరాల ప్రకారం డీసీఆర్ఆర్, శంషాబాద్ డీపీఈవో ఆదేశాల మేరకు శంషాబాద్ ఏఈఎస్ ఆధ్వర్యంలో మియాపూర్ నుంచి బాచుపల్లి వరకు రూట్‌వాచ్‌ను నిర్వహించామని తెలిపారు.*

# నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలి

**ములుగు ప్రతినిధి, జూన్ 09(జనంసాక్షి) :**
రాష్ట్రవ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణాన్ని నవంబర్ నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి సీఎస్ కె. రామకృష్ణ రావుతో కలిసి, బడి బాట మరియు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.
మంత్రి సీతక్క మాట్లాడుతూ, గత నవంబర్‌లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరా మహిళా శక్తి భవనాలకు శంకుస్థాపన జరిగినప్పటికీ, చాలా జిల్లాల్లో నిర్మాణ పురోగతి సంతృప్తికరంగా లేదని తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయంతో నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి చేయాలని సూచించారు. మహిళా సంఘాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తుల కుట్టు పనులను వేగంగా పూర్తి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభోత్సవాన్ని పండగ వాతావరణంలో నిర్వహించి, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశించారు.
పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాల పరిసరాలను శుభ్రం చేయాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. అంగన్‌వాడీలను బలోపేతం చేయాల ని, ఈ విద్యా సంవత్సరంలో అంగన్‌వాడీలను పండగ వాతావరణంలో ప్రారంభించాలని, తల్లిదండ్రులను ఆహ్వానించాలని తెలిపారు. వర్షాకాలం వల్ల కూలిపోయే ప్రమాదంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను తక్షణం వేరే చోటికి మార్చాలని, అన్ని అంగన్‌వాడీలలో మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్రంలో త్వరలో 1,000 అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని, మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంపులు, రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టీసీకి అద్దె బస్సుల నిర్వహణ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పెట్రోల్ పంపు ఏర్పాటుకు 6-10 గుంటల అనువైన భూమిని జిల్లాల్లో




గుర్తించాలని, ఒక పెట్రోల్ పంపు వల్ల 10 కుటుంబాలు ఆర్థికంగా బలోపేతమవుతాయని ఆదేశించారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు సబ్‌స్టేషన్ పరిధిలో 8 ఎకరాల భూమిని 10 రోజుల్లో గుర్తించి, గాంధీ జయంతి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.
2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందించాలంటే మహిళల భాగస్వామ్యం కీలకమని సీఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద వివిధ వాణిజ్య యూనిట్లను మహిళల ద్వారా గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. ఏకరూప దుస్తుల కుట్టు పనులకు రూ.75 కూలీగా ప్రభుత్వం విడుదల చేసిన నిధులను మహిళలకు త్వరగా చేరేలా చూడాలని సూచించారు. 22 జిల్లాల్లో రూ.110 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం జరుగుతోందని, ఇందుకు రూ.19 కోట్లు విడుదలైనట్లు, నవంబర్ 19 నాటికి నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు.
నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంపు ఏర్పాటు చేసినట్లు, ఇతర జిల్లాల్లోనూ 6-10 గుంటల అనువైన భూమిని గుర్తించాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తుల కుట్టు పనులు చివరి దశలో ఉన్నాయని, పెండింగ్‌లో ఉన్న పనులు వేగంగా పూర్తవుతున్నాయని, నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పేదవారి వైద్యానికి పెద్దపీట వేస్తున్న ప్రజాప్రభుత్వం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**రుద్రంగి జూన్ 9 (జనం సాక్షి) :** మండల కేంద్రంలో 20 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్థానిక రైతు వేదికలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదల ఆరోగ్యానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, పేదల అనారోగ్యానికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, ఎమ్మార్వో పుష్పలత



ఎంపీడీవో నటరాజ్ ఏవో ప్రియదర్శిని కార్యదర్శి రాందాస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఇంజక్షన్ వికటించి యువకుడు మృతి

**మహాదేవపూర్ :జూన్ 9 (జనం సాక్షి) :** మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు వైద్యం కొరకు తన తల్లిని తీసుకువచ్చాడు కానీ తల్లి వైద్యం చేసుకుంది. కుమారుడు రాళ్ల బండి నాగరాజు తాను కూ డా ఆరోగ్యం బాగాలేదని ఇంజక్షన్ తీసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే మహాదేవపూర్ మండల పరిధిలోని ఎలికేశ్వరం గ్రామానికి చెందిన రాళ్ల బండి నాగరాజు (20 ) తన తల్లి ఆరోగ్యం బాగాలేక ప్రభుత్వ దవాఖానకు మహాదేవపూర్ కేంద్రంలోని ఆసుపత్రికి తీసుకువచ్చారు. తల్లికి ఆరోగ్యం కుర్చబడింది.కానీ నాగరాజుకు సెలూన్‌లో డాక్టర్లు ఇంజిన్ వేశారు.వికటించి కొద్దిసేపటికి నురుగు కక్కుతూ కోమలోకి వెళ్లిపోయాడు. తల్లికి నాగరాజుని అప్పగించి తొందరగా 100 పడకల ఆసుపత్రికి తీసుకువెళ్లాలని తల్లిదండ్రు లకు చెప్పడంతో అంబులెన్స్ లో తీసుకువెళ్లారు. అక్కడున్న వంద పడకల వైద్యులు అప్పటికే చనిపోయినాడు అని నిర్ధారించారు. కొంత సమయం తీసుకుని బంధువులు తల్లిదండ్రులు కలిసి ముందు ధర్నాకు దిగారు. మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆసుపత్రి సిబ్బంది అజాగ్రత్త వల్ల నాగరాజు వివిధ జీవుడుగా మారిపోయాడు. అతని తల్లి తల్లడిల్లుతూ ఆసుపత్రి తరలించి లోపే మార్గమధ్యలోనే పూర్తిగాప్రాణం పోయినదని



వంద పడకల హాస్పటల్ వైద్యులు చెప్పినారని నాగరాజు కుటుంబ సభ్యులు మహాదేవపూర్ ఆస్పత్రిలో ఉన్న సిబ్బంది అజాగ్రత్త వల్ల నిండు ప్రాణం బలైంది మారుమూల పల్లె ప్రాంతాలకు జీవనధారంగా ఉన్న మహాదేవపూర్ ఆస్పత్రిలో నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నవి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్రంలో మహారాష్ట్ర ఆనుకొని ఉన్న చివరి ప్రాంతాన్ని ఆదుకొని పేద ప్రజల ప్రాణాలు కాపాడాలని ఈ ప్రాంతం పేద ప్రజానీకం కోరుతున్నారు.

# హైకోర్టును ఆశ్రయించిన ఆర్‌సీబీ




బెంగళూరు ఎం. చిన్నస్వామి స్టేడియం వెలుపల ఐపీఎల్ 2025 విజయోత్సవ సందర్భంగా జరిగిన తొక్కిసలాట దుర్ఘటన దేశవ్యాప్త ఆందోళన కలిగించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) తొలి టైటిల్ సాధన సంబరాల్లో 11 మంది మరణించగా, 50 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఆర్‌సీబీ, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ), ఈవెంట్ నిర్వాహక సంస్థ డీఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్‌పై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో, ఆర్‌సీబీ యాజమాన్యం కర్ణాటక హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, తమపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరింది.

ఆర్‌సీబీ తరఫు సంస్థ రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీఎస్ఎల్) తమను తప్పుడు ఆరోపణలతో ఇరికించారని వాదించింది. ఉచిత పాస్‌లను పరిమితంగా జారీ చేసినట్లు, ముందస్తు రిజిస్ట్రేషన్ తప్పనిసరని సోషల్ మీడియాలో ప్రకటించినట్లు తెలిపారు. స్టేడియం గేట్లు షెడ్యూల్ కంటే ఆలస్యంగా తెరవడం, పోలీసుల గుండె నిర్వహణ వైఫల్యమే దుర్ఘటనకు కారణమని ఆర్‌సీబీ పేర్కొంది. డీఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్ కూడా తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను సవాలు చేస్తూ పిటిషన్ వేసింది, పోలీసుల నిర్లక్ష్యమే గందరగోళానికి దారితీసిందని వాదించింది.

కేఎస్‌సీఏ అధికారులు రఘురామ్ భట్, ఎ. శంకర్, ఈఎస్ జయరాం కూడా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాము స్టేడియం స్థలాన్ని అద్దెకు ఇచ్చినట్లు, నిర్వహణలో నేరుగా పాల్గొనలేదని వాదించారు. హైకోర్టు వారిపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని ఆదేశించి, విచారణను జూన్ 13, 2025కి వాయిదా వేసింది. పోలీసులు నిఖిల్ సోసలే సహా నలుగురిని అరెస్టు చేయగా, కర్ణాటక ప్రభుత్వం రిటైర్డ్ జడ్జి మైఖేల్ డి'కున్హా నేతృత్వంలో విచారణ కమిషన్‌ను నియమించింది. బాధితులకు ఆర్‌సీబీ, ప్రభుత్వం తలో రూ.10 లక్షల సహాయం ప్రకటించాయి. ఈ ఘటన భవిష్యత్ ఈవెంట్‌లకు మెరుగైన భద్రతా ఏర్పాట్ల అవసరాన్ని హైలైట్ చేసింది.

## ప్రాక్టీస్ సెషన్‌లో రిషభ్ పంత్ గాయం

భారత క్రికెట్ జట్టు ఇంగ్లాండ్‌తో 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జూన్ 20న ప్రారంభం కానుంది. టీమ్ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో లార్డ్స్‌లో ప్రాక్టీస్ సెషన్ మొదలయ్యింది. ఈ ప్రాక్టీస్ సెషన్ నుంచి భారత క్రికెట్ అభిమానులకు బ్యాడ్ న్యూస్. భారత క్రికెట్ టెస్టు జట్టు వైస్ కెప్టెన్ రిషభ్ పంత్ ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డాడు. నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా, బంతి పంత్ ఎడమ చేతికి తగిలింది. దీంతో పంత్ గాయపడ్డాడు. నొప్పితో బాధపడుతున్నాడు. వెంటనే ఫిజియో రంగంలోకి దిగి చికిత్స అందించారు. ఆ గాయం తర్వాత పంత్, మళ్లీ ప్రాక్టీస్ చేయలేదు. అలాగే పంత్ కోలుకున్నట్లుగా ఎటువంటి సమాచారం అధికారికంగా రాలేదు. దీంతో పంత్ తొలి టెస్ట్ ఆడతాడా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## చాహల్ ఫ్రాక్చర్స్‌తో ఐపీఎల్ ఆడాడు

### ఆర్జే మహ్వాష్ భావోద్వేగ పోస్ట్

2025లో యుజ్వేంద్ర చాహల్ జట్టు పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు చేరుకుంది. కానీ విరాట్ కోహ్లీ జట్టు ఆర్‌సీబీ వారిని 6 పరుగుల తేడాతో ఓడించింది. 17 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆర్‌సీబీ ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకుంది. అందువల్ల, దేశవ్యాప్తంగా సంబరాలు జరిగాయి. ఇంతలో, యుజ్వేంద్ర జట్టు ఓటమిపై గర్ల్‌ఫ్రెండ్ ఆర్‌సీబీ మహ్వాష్ తన బాధను వ్యక్తం చేసింది. మహ్వాష్ సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్‌ను షేర్ చేసింది. ఇప్పుడు ఈ పోస్టు వైరల్ అవుతోంది. చాహల్ మొత్తం సీజన్ గాయాలతో ఆడిన సంగతి చెప్పుకొచ్చింది. మహ్వాష్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఐపీఎల్ నుంచి ఇప్పటి వరకు చూడాని చాలా ఫొటోలను పంచుకున్నారు. ఈ చిత్రాల్లో ఆమె యుజ్వేంద్ర చాహల్, ప్రీతి జింటా, పంజాబ్ కింగ్స్ జట్టు ఆటగాళ్లతో వేర్వేరు ప్రదేశాల్లో దిగిన ఫొటోలు ఉన్నాయి. ఒక చిత్రంలో, ఆమె చాహల్, ప్రీతి ఇద్దరితో కనిపించింది.. ఈ చిత్రాలతోపాటు చాహల్ గురించి సోషల్ మీడియాలో ఆర్‌సీబీ మహ్వాష్ సుదీర్ఘమైన పోస్టు పెట్టారు. 'అతను పోరాడాడు, గట్టిగా నిలబడ్డాడు. చివరి మ్యాచ్ వరకు ఆడాడు. రెండో మ్యాచ్‌లోనే అతని పక్కటెముకలకు గాయాలు అయ్యాయి తరువాత బౌలింగ్ చేస్తున్నప్పుడు అతని వేలు విరిగిపోయిందని ప్రజలకు తెలియదు. కాబట్టి యుజ్వేంద్ర చాహల్ కోసం ప్రత్యేక పోస్ట్, ఈ వ్యక్తి మొత్తం సీజన్‌లో 3 ఫ్రాక్చర్లతో ఆడాడు. అతను నొప్పితో అరుస్తూ బాధపడుతున్న మనమందరం చూశాము కానీ అతను వెనక్కి తగ్గడం ఎప్పుడూ చూడలేదు.'మహ్వాష్ ఇంకా ఏం రాశారంటే, 'మీ వెంట పెద్ద యోధుడు ఉన్నాడు. జట్టు చివరి బంతి వరకు పోరాడుతూనే ఉంది.




# కెప్టెన్సీని ఇష్టపడుతా

నాయకుడంటే ముందుండి నడిపించేవాడు. అనామక ఆటగాళ్ల బృందాన్ని అద్భుతంగా తీర్చిదిద్ది, ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఉంటూ అందరినీ సమన్వయం చేసుకుని, మునిగిపోతున్న నావను ఒడ్డుకు చేర్చేవాడే నిజమైన కెప్టెన్. ఈ విషయంలో శ్రేయాస్ అయ్యర్ పేరు ఖచ్చితంగా సరిపోతుంది. తన నాయకత్వ పటిమతో ఐపీఎల్ 18వ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లిన అయ్యర్, ఇటీవల 'టీ20 ముంబై లీగ్'లోనూ తన సత్తా చాటాడు. సొబో ముంబై ఫాల్కన్స్ జట్టును తన సారథ్యంతో సెమీఫైనల్‌కు చేర్చాడు. లీగ్ ఏదైనా, తన నాయకత్వం ఎప్పుడూ తిరుగులేనిదని నిరూపిస్తూ, కెప్టెన్సీని ఎంతగానో ఇష్టపడతానని అయ్యర్ చెబుతున్నాడు.

**ఈ సొగసైన బ్యాటర్ ఇంకా ఏమన్నాడంటే...**

"కెప్టెన్సీ నాకు ఇష్టం. నాయకత్వం వహిస్తున్నప్పుడు నాలోని అత్యుత్తమ సామర్థ్యం బయటపడుతుంది. సారథ్యం అనేది పరిణతితో కూడిన బాధ్యత. జట్టు కోసం ప్రతిసారీ ఉత్తమంగా ఆడాలి. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు అందరి దృష్టి కెప్టెన్‌పైనే ఉంటుంది. అందుకే నేను నాయకుడిగా ఉండటానికి ఇష్టపడతాను. 22 ఏళ్ల వయసులోనే తొలిసారి జట్టు సారథ్యం చేపట్టాను. ఆ సమయంలో నాయకుడిగా ఎదురయ్యే సవాళ్లను నేర్పుగా అధిగమించాను.

'నీ కెప్టెన్సీ రహస్యం ఏమిటి?' అని అడిగితే, నేను చెప్పేది ఒక్కటేనేను ప్రశాంతంగా ఉంటాను. నా వద్ద ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవడంపై దృష్టి పెడతాను. మ్యాచ్ జరుగుతున్నంత సేపు ఏకాగ్రతతో ఉంటాను. పరిస్థితులకు తగ్గట్టు వర్తమానంలో ఉంటూ నడుచుకుంటాను. అభిమానులు స్టాండ్స్‌లో ఉత్సాహంగా నా పేరు అరుస్తుంటే ఆ హుషారు నన్ను మరింత స్ఫూర్తివంతం చేస్తుంది," అని అయ్యర్ వెల్లడించాడు.

### అజేయ అర్ధ శతకంతో...

ఐపీఎల్‌లో విజయవంతమైన కెప్టెన్‌గా ఎదుగుతున్న శ్రేయాస్ అయ్యర్, జట్టు మారినా తన జోరు తగ్గలేదని చాటాడు. గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను ఛాంపియన్‌గా నిలిపిన అతడు, 17 ఏళ్లుగా ప్లే ఆఫ్స్‌కు చేరని పంజాబ్ కింగ్స్ రాతను మార్చాడు. ప్రశాంతంగా ఉంటూ ఆటగాళ్లలో స్ఫూర్తి నింపిన అయ్యర్, క్వాలిఫయర్ 2లో అజేయ అర్ధ శతకంతో జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లాడు. అయితే, ఫైనల్‌లో నిరాశపరిచినప్పటికీ, గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్‌గా జట్టును ఫైనల్‌కు చేర్చిన అతడు, పంజాబ్‌ను రన్నరప్‌గా నిలిపాడు.

ఎంఎస్ ధోనీలా 'మిస్టర్ కూల్' కెప్టెన్‌గా ప్రశంసలు అందుకుంటున్న అయ్యర్, త్వరలో భారత జట్టుకు నాయకుడవుతాడనే అంచనాలను కొట్టిపారేయలేం. గత ఏడాది సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయినప్పటికీ, దేశవాళీ క్రికెట్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో ఫామ్‌లో ఉన్నాడు. అయినప్పటికీ, సెలెక్టర్లు అతడిని ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేయలేదు. తనను పక్కనపెట్టారన్న కసితోనే ఐపీఎల్ 18వ సీజన్‌లో అయ్యర్ సింహంలా గర్జించాడు. నాయకుడిగా పంజాబ్‌ను విజయపథంలో నడిపించిన అతడు, 604 రన్స్‌తో బ్యాటర్‌గానూ రాణించాడు.



## లార్డ్స్‌లో ఆస్ట్రేలియాకు అవమానం

ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2025 ఫైనల్‌కు ముందు ఊహించని వివాదం చెలరేగింది. 2023–25 డబ్ల్యూటీసీ సైకిల్‌లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు ఫైనల్‌కు అర్హత సాధించాయి. ఈ టైటిల్ పోరు జూన్ 11 నుంచి లార్డ్స్‌లో ప్రారంభం కానుంది. ఈ కీలక మ్యాచ్ కోసం ఆస్ట్రేలియా జట్టు శనివారం (జూన్ 8) లార్డ్స్‌లో శిక్షణ సెషన్‌ను ప్లాన్ చేసింది. కానీ, మైదానం అందుబాటులో లేదని చెప్పి వారికి అనుమతి నిరాకరించారని ఆస్ట్రేలియా మీడియా 'ఫాక్స్ క్రికెట్' పేర్కొంది. అదే సమయంలో, ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ కోసం లండన్‌లో ఉన్న భారత జట్టు లార్డ్స్‌లో ప్రాక్టీస్ చేస్తూ కనిపించడం వివాదాన్ని రేకెత్తించింది.

వాస్తవానికి, డబ్ల్యూటీసీ ఫైనల్‌లో భారత్ ఆడటం లేదు. ఇంగ్లండ్‌తో భారత్ ఆడనున్న సిరీస్‌లో మూడో టెస్టు జులై 10న లార్డ్స్‌లో జరగనుంది. ఫైనల్ ఆడే జట్టును కాదని, సంబంధం లేని జట్టుకు ప్రాధాన్యత ఇవ్వడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ పరిణామంతో ఆస్ట్రేలియా ఆటగాళ్లు శిక్షణ కోసం లండన్‌లోని బెక్స్‌హామ్‌కు మూడు గంటల ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఇది ఆసీస్ శిబిరంలో అసంతృప్తికి కారణమైందని తెలుస్తోంది. ఆదివారం ఆస్ట్రేలియాకు లార్డ్స్‌లో ప్రాక్టీస్‌కు అనుమతి లభించినప్పటికీ, శనివారం జరిగిన సంఘటన వివాదాన్ని చల్లార్చలేకపోయింది. ఈ వ్యవహారంపై ఐసీసీ లేదా ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్‌బోర్డు ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. మొత్తంగా, క్రికెట్ ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మక మ్యాచ్‌కు ముందు ఇలాంటి వివాదం చోటుచేసుకోవడం క్రీడాస్ఫూర్తికి విఘాతమని పలువురు అభిప్రాయపడుతున్నారు.


### చిన్నస్వామి స్టేడియాన్ని తరలిస్తాం

**సీఎం సిద్ధరామయ్య సంచలన వ్యాఖ్యలు**

బెంగళూరులోని చిన్నస్వామి క్రికెట్ స్టేడియాన్ని నగర శివార్లోకి తరలించే విషయాన్ని తమ ప్రభుత్వం పరిశీలిస్తోందని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తెలిపారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) నిర్వహించిన విజయోత్సవ వేడుకల్లో తొక్కిసలాట ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. చిన్నస్వామి స్టేడియం బటయ జరిగిన ఈ సంఘటనలో 11 మంది మృతి చెందడంతో పాటు మరో 50 మంది గాయపడ్డారు.ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన సిద్ధరామయ్య.. నగరం మధ్యలో ఉన్న చిన్నస్వామి స్టేడియాన్ని శివార్లలోకి తరలించాలనుకుంటున్నామని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకే ఈ నిర్ణక్షం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం చిన్నస్వామి స్టేడియాన్ని మరొక ప్రదేశానికి తరలించడానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తుంది.

# డబ్ల్యూటీసీ ఫైనల్ ఎందుకు ఇంగ్లండ్‌లోనే?

**ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఫైనల్ ఆతిథ్యంపై ఆసక్తికర వ్యాఖ్యలు**




ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్‌కు కౌంట్‌డౌన్ షురూ అయింది. మరో రెండు రోజుల్లో లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య టెస్టు గద కోసం హోరాహోరీ పోరు జరగనుంది. ఇప్పటికే లండన్ చేరుకున్న రెండు జట్లూ తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న ఆస్ట్రేలియాకు గట్టి పోటీ ఇచ్చేందుకు సఫారీ ఆటగాళ్లు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఈ నేపథ్యం లో చేశాడు. డబ్ల్యూటీసీ ఫైనల్‌ను ఇంగ్లండ్‌లోనే నిర్వహించడం సరికాదని, దీనిలో అర్థం లేదని అతడు అన్నాడు.

టెస్టు క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ఐసీసీ 2021లో టెస్టు ఛాంపియన్‌షిప్‌ను ప్రారంభించింది. తొలి సీజన్‌లో భారత్, న్యూజిలాండ్‌లు నంబర్ 1, నంబర్ 2 స్థానాల్లో నిలిచాయి. ఆ ఫైనల్ మ్యాచ్‌ను ఇంగ్లండ్‌లోని సౌథాంప్టన్‌లో నిర్వహించారు. రెండో సీజన్ ఫైనల్ కూడా ఇంగ్లండ్‌లోని ఓవల్ మైదానంలో జరిగింది, అక్కడ ఆస్ట్రేలియా టీమిండియాను ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు మూడో ఫైనల్ కూడా ఇంగ్లండ్‌లోని లార్డ్స్‌లో జరుగుతోంది. ఈ విధానంపై అసంతృప్తి వ్యక్తం చేసిన కమిన్స్, ఒకే దేశానికి ఫైనల్ ఆతిథ్య హక్కులు కట్టబెట్టడం కంటే, గత సీజన్ విజేతకు ఆ హక్కు ఇవ్వడం మంచిదని అభిప్రాయపడ్డాడు.

## మహిళా అంపైర్‌పై రవిచంద్రన్ అశ్విన్ ఆగ్రహం

అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్మెంట్ తీసుకున్న రవిచంద్రన్ అశ్విన్ ప్రస్తుతం లీగ్ క్రికెట్ ఆడుతున్నాడు. తమిళనాడు ప్రీమియర్ లీగ్ డిండిగల్ డ్రాగన్స్ జట్టుకు కెప్టెన్ గా ఉన్నాడు. ఒక మ్యాచ్ సందర్భంగా అశ్విన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అతన్ని ఎల్బీడబ్ల్యూగా ప్రకటించిన మహిళా అంపైర్ పై సీరియస్ అయ్యాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైరైన అశ్వినేనా అని అభిమానులు సైతం షాకవుతున్నారు.. స్టార్ స్పోర్ట్స్ తమిళ్ ఈ వీడియోను షేర్ చేసింది. అశ్విన్ అంపైర్ పై కోపంగా ఉన్నట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది, ఎందుకంటే అంపైర్ తనను ఎల్బీడబ్ల్యూగా అవుట్ ఇచ్చారు. అశ్విన్ సీరియస్ గా ఉన్న వీడియోపై అభిమానులు విభిన్నంగా స్పందిస్తున్నారు. తమిళనాడు ప్రీమియర్ లీగ్ లో డిండిగల్ డ్రాగన్స్, ఐడ్రీమ్ తిరుపూర్ తమిజాన్స్ మధ్య ఆదివారం నాడు మ్యాచ్ జరిగింది. గ్రూప్ స్టేజ్ లో జరిగిన ఈ మ్యాచ్ లో అశ్విన్ ఓపెనర్ గా బ్యాటింగ్ కు వచ్చాడు. అయితే అశ్విన్ సాధారణంగా లోయర్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేస్తాడు, కానీ ఈ మ్యాచ్ లో ఇన్నింగ్స్ ప్రారంభించాడు. అతను 11 బంతుల్లో 18 పరుగులు చేసి ఔటయ్యాడు. కానీ తాను ఔటైన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. అశ్విన్ ఈ బంతిని స్వీప్ చేయాలనుకున్నాడు, కానీ బంతి మిస్ అయి ప్యాడ్లకు తగిలింది. దాంతో అంపైర్ అశ్విన్‌ను ఎల్బీడబ్ల్యూ ఔట్‌గా ప్రకటించారు. అశ్విన్ వెంటనే అంపైర్ దగ్గరకు వెళ్లి ఏదో చెప్పడానికి ప్రయత్నించాడు. అంపైర్ అతని మాటలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లిపోయారు.





# భారత జట్టు ముమ్మర సాధన

- ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటన
- జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా తొలి టెస్ట్

ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత జట్టు ముమ్మరంగా సాధన చేస్తోంది. జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తో డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌కు తెరలేవనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్‌లు టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. స్టార్ ఆటగాళ్లు లేకుండా శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు ఎలా ఆడుతుందా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇంగ్లండ్ గడ్డపై విజయం సాధించాలంటే.. భారత జట్టు ఏం చేయాలనే విషయాలను మాజీ క్రికెటర్లు సూచించారు. ఓ టీవీ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న చతేశ్వర్ పుజారా, ఇర్ఫాన్ పఠాన్, ఆశిష్ నెహ్రా, మైకేల్ వాన్.. నయా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు విలువైన సలహాలు ఇచ్చారు. ఇంగ్లండ్ పరిస్థితులకు తగ్గట్లు ఆడాలని సూచించారు. స్టార్ ఆటగాళ్ల రిటైర్మెంట్‌తో భారత జట్టు సంధి దశను ఎదుర్కొంటుందని, జట్టులోని ప్రతీ ఆటగాడు విజయం కోసం కృషి చేయాలని చతేశ్వర్ పుజారా అన్నాడు.'ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత జట్టు అక్కడి పరిస్థితులకు త్వరగా అలవాటు పడాలి. అక్కడి కండిషన్స్‌కు తగ్గట్లు ఆడాలి. ఇంగ్లండ్ కండిషన్స్‌లో బ్యాటింగ్ చేయడం అంత సులువు కాదు. చాలా ఓపికగా ఆడాలి. ఒకరికొకరు అండగా నిలవడం చాలా ముఖ్యం. ప్రతీ ఆటగాడు ఎదురయ్యే సవాళ్లను గౌరవించి అధిగమించే ప్రయత్నం చేయాలి. ఈ పర్యటన ప్రతీ ఆటగాడికి కెరీర్‌లో ఎదగడానికి, విజయం సాధించడానికి ఒక గొప్ప అవకాశం'అని పుజారా చెప్పుకొచ్చాడు. భారత మాజీ పేసర్ ఆశిష్ నెహ్రా సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.'నాకు ఇంగ్లండ్ పర్యటన ఎప్పుడూ సవాల్‌గానే అనిపించేది. చాలా సరదాగా కూడా అనిపించేది. అక్కడ పరిస్థితులను అందిపుచ్చుకోవడం చాలా కీలకం. భారత ఆటగాళ్లపై పూర్తి విశ్వాసం ఉంది. బౌలింగ్ విభాగంలో స్థిరత్వంతో పాటు అనుభవం ఉంది.'అని నెహ్రా పేర్కొన్నాడు. ఇంగ్లండ్ పర్యటన శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టుకు కఠిన సవాలేనని ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డాడు. 'ఇంగ్లీష్ కండిషన్స్ ఆటగాడి నైపుణ్యానికి పరీక్షగా నిలుస్తాయి. స్వింగ్, సీమ్ కండిషన్స్ భారత ఆటగాళ్లకు సవాల్‌గా ఉంటాయి.

# ఇంటింటికీ నీళ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

- చొప్పదండిలో రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' పథకము శిలాఫలకాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**చొప్పదండి, జూన్ 6 (జనంసాక్షి):** అమృత్ 2.0 పథకం కింద దేశవ్యాప్తంగా పట్టణాల్లో నివసించే ప్రజలకు సురక్షిత నీటిని అందించేందుకు రూ.2,99,000 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. చొప్పదండి పట్టణంలోని నల్లాల బావి వద్ద, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభలతో కలిసి, రూ.36.3 కోట్లతో నిర్మించే వాటర్ ఇంప్రూవ్‌మెంట్ పథకం పనులకు బండి సంజయ్ భూమి పూజ, శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, అమృత్ పథకం కింద కేంద్ర వాటాగా రూ.76,760 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు, నగర పాలక సంస్థలు సమకూర్చుకుంటున్నాయని చెప్పారు. తెలంగాణలో అమృత్ 1, అమృత్ 2.0 పథకాల కింద మొత్తం రూ.6,876 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు.

2015 జూన్ 25న ప్రారంభమైన అమృత్ 1 పథకం (2015–16 నుంచి 2019–20 వరకు) కింద కేంద్రం రూ.50,000 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 1.34 కోట్ల నీటి కనెక్షన్లు, 1.02 కోట్ల మురుగునీటి కనెక్షన్లు, 2,411 ప్రాజెక్టులను పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణలో అమృత్ 1, 2.0 కింద రూ.6,876 కోట్లు ఖర్చు చేస్తున్నామని, ఇందులో కేంద్ర వాటా రూ.3,591.72 కోట్లు, రాష్ట్ర వాటా రూ.2,614.82 కోట్లు, మున్సిపాలిటీల వాటా రూ.669.85 కోట్లని వివరించారు. అమృత్ 1 కింద రూ.1,153 కోట్లు, అమృత్ 2 కింద రూ.2,438 కోట్లను కేంద్రం కేటాయించిందని చెప్పారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అమృత్ 1, 2 కింద రూ.852.11 కోట్లు కేటాయించగా, ఇందులో కేంద్ర వాటా రూ.481.19 కోట్లు, రాష్ట్ర వాటా రూ.297.55 కోట్లు, మున్సిపాలిటీల వాటా రూ.73.37 కోట్లని తెలిపారు. చొప్పదండి మున్సిపాలిటీలో అమృత్ 2 కింద రూ.36.3 కోట్లతో ఇంటింటికీ నీటి సరఫరా లక్ష్యంగా పనులు చేపడుతున్నామని, ఇందులో కేంద్ర వాటా రూ.17.89 కోట్లు, రాష్ట్ర వాటా రూ.15.11 కోట్లు, మున్సిపాలిటీ వాటా రూ.3.3 కోట్లని వెల్లడించారు.

చొప్పదండిలో ఈ పథకం గతంలోనే ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం సహకరించకపోవడంతో భూమి కేటాయింపు జరగలేదని బండి సంజయ్ ఆరోపించారు. అన్ని అడ్డంకులను అధిగమించి, ఈ రోజు ఈ పథకం పనులకు శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందని, వచ్చే ఏడాది చివరి నాటికి ఈ పనులను పూర్తి చేసి చొప్పదండి ప్రజలకు ఇంటింటికీ సరిపడా నీటిని అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో స్మార్ట్ సిటీ, అమృత్ నిధులతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే అవకాశం లభించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.



**చొప్పదండిని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం**

చొప్పదండి నియోజకవర్గాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధికి రోల్ మోడల్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో చొప్పదండి పట్టణ ప్రజలకు ఇంటింటికీ నీటిని సరఫరా చేస్తామని, త్వరలోనే ప్రజల దాహార్తిని తీర్చబోతున్నామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, రాజన్నల రాజు, బత్తిని ప్రశాంత్, మా ఊరం రాములు, ముద్దం తిరుపతి, పెరుమళ్ల గంగయ్య, రాపల్లి ఐలయ్య పాల్గొన్నారు.



## మూతపడిన పాఠశాలను తెరిపించిన అధికారులు

**బోధన్, జూన్ 9 ( జనంసాక్షి ) :** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా బోధన్ మండలం భవానిపేట్ గ్రామంలో గత పది సంవత్సరాల నుండి మూతపడిన పాఠశాలను సోమవారం నిర్వహించిన బడిబాటలో తిరిగి తెరిపించారు. బడిబాటలో భాగంగా గ్రామంలో మండల విద్యాశాఖ అధికారితో పాటు ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి మొత్తం 21 మంది విద్యార్థిని విద్యార్థులను చేర్పించడం జరిగింది. దాంతో విద్యార్థులకు బోధనతో పాటు మధ్యాహ్న భోజనం అందించేందుకు ఏజెన్సీని సైతం అధికారులు ఏర్పాటు చేయడం జరిగింది. బడిబాటలో భాగంగా బోధన్ మండలంలో నేటి వరకు 155 మంది విద్యార్థినీ విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించడం జరిగిందని బోధన్ మండల విద్యాధికారి నాగయ్య తెలిపారు. భవానిపేట్ గ్రామంలో బడిబాటలో పెంటాకుర్దు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రత్నాకర్, ఉపాధ్యాయుడు కార్తీక్, సిఆర్పి విజయ్, గ్రామంలోని పెద్దలు కిషోర్, యువకులు భూమేష్, రాజు పాల్గొన్నారు.

# అర్చకుల చిరకాల కోరికను నేరవేర్చిన దేవాదాయ శాఖ మంత్రి సురేఖ

**అర్చక, ఉద్యోగులకు గ్రాట్యుటీ రూ.4 లక్షల నుండి రూ.8 లక్షలకు పెంపు**

**అర్చక, ఉద్యోగ సంక్షేమ నిధి ఏర్పాటు... వారి సేవలను గుర్తిస్తూ ప్రభుత్వ కీలక నిర్ణయం**

**అర్చక సంక్షేమ నిధి పోస్టర్ రిలీజ్**



**హైదరాబాద్, జూన్ 9 (జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాయాలయాల్లో పని చేస్తున్న అర్చకుల చిరకాల కోరికను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీర్చారు. అన్ని ఆలయాల్లో సుదీర్ఘ కాలంగా సేవలు అందిస్తున్న అర్చక, ఉద్యోగ సంక్షేమ నిమిత్తం ప్రత్యేకంగా నిధిని ఏర్పాటు చేశారు. సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎండోమెంటు ప్రిన్స్‌పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ వెంకటరావు తదితర అధికారులతో అర్చక, ఉద్యోగ సంక్షేమ నిధి పోస్టరును రిలీజ్ చేశారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ... అర్చక, ఉద్యోగుల కోసం తమ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని వివరించారు. ఈ సంక్షేమ ట్రస్టు ద్వారా దేవాదాయ శాఖ పరిధిలో గల సహాయ కమీషనర్ స్థాయి వరకు గల దేవాలయాలలో పని చేసే సుమారు 13,700 మంది అర్చకులు, ఇతర ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుందని ఆమె వ్యాఖ్యానించారు. అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యూటి ఇవ్వడం జరుగుతుందన్నారు. ధూపదీప నైవేద్య అర్చకులకు మరణానంతరము చెల్లించు గ్రాట్యూటి నిర్ధారించినట్టు చెప్పారు. మరణానంతరం చెల్లించు ఎక్స్ గ్రేషియా, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తము చెల్లింపు ఈ నిధి ఉపయోగపడుతుందన్నారు. ఈ నిధి కింద ఉద్యోగులకు.... మెడికల్ రీయింబర్స్ మెంట్, వివాహ నిమిత్త పథకం, ఉపనయన పథకం, గృహ నిర్మాణ, కొనుగోలు మరియు మరమ్మత్తుల నిమిత్త పథకం, విద్యా పథకం, విధులు నిర్వహించలేని వికలాంగులైన ఉద్యోగులకు ఆర్థిక సహాయ పథకం అందజేయడం జరుగుతుందన్నారు. పైన పేర్కొన్న పథకాలలో రెగ్యులర్ అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యూటి పథకానికి 28.05.2025 రోజున అర్చక సంక్షేమ బోర్డు వారు గతంలో చెల్లించిన గ్రాట్యుటీ రూ 4 లక్షల నుండి రూ 8 లక్షలకు పెంచినట్టు చెప్పారు. ఇట్టి గ్రాట్యుటీ మొత్తమును సదరు ఉద్యోగి యొక్క బ్యాంకు ఖాతాలో ఏక మొత్తములో వారి సర్వీసు కాలమునకు లోబడి చెల్లిస్తామన్నారు. ఎవరైనా అకాలం చనిపోతే, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ20,000/- ల నుండి రూ 30,000/- లకు పెంచినట్టు చెప్పారు. కాగా, ఈ అంశానికి సంబంధించి ప్రాంతీయ, జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులు అర్చక, ఉద్యోగ సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేస్తారని మంత్రి వివరించారు. ఈ నిర్ణయంతో అర్చకులు, దేవాదాయ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున లబ్ది జరుగుతుందని మంత్రి కొండా సురేఖ ఆశాభావం వ్యక్తం చేశారు.


# రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

**ప్రభుత్వ ఉద్యోగులపై ముమ్మాటికీ తప్పుడు కేసే**

**ఫ్యాక్టరీ వెనక రాజోలి ఎస్ఐ హస్తం ఉందని జిల్లా అధికారులకు ఫిర్యాదు**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ముందస్తు అరెస్ట్**

**జైల్లో రైతులను పరామర్శించిన గడ్డం భరత్ బాబు**





**రాజోలి, జూన్ 9 (జనంసాక్షి) :** అడుగు తీసి అడుగేస్తే కేసు! నోరు తెరిస్తే కేసు..నిరసన తెలిపితే కేసు! ప్రజల తరఫున నిలబడితే కేసు ! ఇలా అక్రమ కేసులపై పోలీసుల వైఖరితో ఆ వ్యవస్థను నమ్మే పరిస్థితి లేకుండా పోతోందని అఖిలపక్షం నాయకులు వ్యాఖ్యానించారు. పెద్ద ధన్వాడ ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన ఆందోళనలో 12 మందిని విడుదల చేయాలని వారి కుటుంబ సభ్యులు అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఎలాంటి సంబంధంలేని ప్రముఖుల పేర్లను తొలగించి, రైతులపై వేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. ఒక సంఘటనను యథాతథంగా వాస్తవాలతో ప్రచురించడం తప్పా ? నిజాలు రాస్తే గొంతు నొక్కేస్తారా ? పెద్ద ధన్వాడ గ్రామస్తుల ఆందోళనకారులకు సంఘీభావంతో "జనంసాక్షి పత్రిక" మద్దత్తు తెలిపింది. ఇందుకు సంబందించి ఎడిటర్ రెహమాన్ సంఘటన స్థలంలో లేకపోయిన ఆయనపై అక్రమ కేసు నమోదు చేయడం దుర్మార్గం. ఇది ముమ్మాటికీ స్వేచ్ఛకు సంకెళ్ల వేయడమే. జైలర్ ఎస్ఐ నాగరాజు నిరుపేద కుటుంబంలో పుట్టి అనేక కష్టాలు పడి పోలీస్ శాఖలో ఎస్ఐ జాబ్ సాధించి ఆదర్శంగా నిలిస్తున్నాడు. దీంతో ఆయనపై కొందరు వ్యతిరేక దుష్ప్రచారానికి ఆరోపణలు చేయడంతో ఈ మాత్రం ఇంగిత జ్ఞానం లేకుండా కేసు పెట్టడం అంటే ముమ్మాటికీ కక్ష సాధింపే. ప్రభుత్వ టీచరుగా పనిచేస్తున్న కేఎంఎస్ శ్రావణ్ కుమార్ ఆందోళనలో ఎలాంటి సంబంధం లేకుండా అక్రమ కేసు పెట్టడంపై మండిపడ్డారు. తక్షణమే ఆ కేసులనును ఎత్తివేయాలని అఖిల పక్షం నాయకులు డిమాండ్ చేశారు.

**ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు ఫిర్యాదు**

మొదటి నుంచి రాజోలి ఎస్ఐ జగదీశ్వర్ తీరు వివాదాస్పదమే. పెద్ద ధన్వాడ భాదితులు మరోసారి ఎస్ఐ పై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి సహకారం అందిస్తూ రైతులను రెచ్చకొడుతూ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావుకు వినతి పత్రాలు అందజేశారు. గతంలో ఇసుక మాఫియాతో కుమ్మక్కై ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణాకు సహాయ సహకారాలు ఉన్నట్లు వెల్లడించారు. సివిల్ పంచాయతీలో భాదితులపై బెదిరింపులు, కులం పేరుతో దూషించడం, దాడి చేయడం జరిగిందన్నారు. ఎస్ఐపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, ఆ ప్రాంతం నుండి బదిలీ చేయాలనీ డిమాండ్ చేశారు.



**పరామర్శకు వెళ్తే అరెస్టులా ?**

ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ రిమాండ్ కు వెళ్లిన 12 మంది కుటుంబ సభ్యులను పరామర్శించెందుకు వెళ్తున్న సిపిఎం నాయకులను గద్వాల జిల్లా వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేసేంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని, రిమాండ్ వెళ్లిన రైతులను విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, శ్రీరామ్ నాయక్, జోగులాంబ గద్వాల జిల్లా సీపీఎం కార్యదర్శి వెంకటస్వామి, నాయకులు డిమాండ్ చేశారు.

## జైల్లో రైతులకు పరామర్శ

బీఆర్‌ఎస్వి పాలమూరు యూనివర్సిటీ కన్వీనర్ గడ్డం భరత్ బాబు నాయకులతో కలిసి మహబూబ్ నగర్ జైల్లో ఉన్న పెద్ద ధన్వాడ గ్రామ బాధితులను కలవటం జరిగిందన్నారు. జైల్లో 12 మంది రైతులను కలిశాం, వాళ్ల బాధ చెప్పలేని విధంగా ఉందన్నారు. వెంటనే రైతులపై ఉన్న అక్రమ కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ నాయకులు శేఖర్,ఆంజనేయులు, మహేష్, శివాజీ, రమేష్ గ్రామ రైతులు శేఖర్, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సోనమ్‌కు వివాహేతర సంబంధం

**సుపారీ ఇచ్చి భర్త హత్యకు ప్లాన్**

**మేఘాలయ పోలీసులు వెల్లడి**



**ఇండోర్, జూన్ 9 (జనంసాక్షి) :** మేఘాలయా మర్డర్ కేసులో కొత్త కోణం బయటకు వచ్చింది. ఇండోర్‌కు చెందిన కొత్త జంట .. హనీమూన్‌కు వెళ్లి గల్లంతయన విషయం తెలిసిందే. భర్త రాజా రఘువంశీనీ .. భార్యే హత్య చేయించినట్లు మేఘాలయా పోలీసులు చెబుతున్నారు. సోనమ్‌కు వివాహేతర సంబంధం ఉందని, దాని వల్ల ఆమె కాంట్రాక్టు హంతకులతో భర్తను హత్య చేయించి ఉంటుందని మేఘాలయా పోలీసులు పేర్కొన్నారు. రఘువంశీ, సోనమ్‌లు మే 23వ తేదీన చిరంపుంజి వద్ద మిస్సైయ్యారు. వారం రోజుల తర్వాత రాజా మృతదేహాన్ని ఓ లోయలో గుర్తించారు. కానీ సోనమ్ కోసం వేట కొనసాగింది. వారం తర్వాత ఆమె తన స్వంత ఊరిలో ప్రత్యక్షమైంది. రాజా రఘువంశీ మర్డర్‌కు వివాహేతర సంబంధమే కారణమని మేఘాలయా పోలీసులు నమ్ముతున్నారు. బాయ్‌ఫ్రెండ్ రాజ్ కుశ్వాతో కలిసి భర్త మర్డర్‌కు ఆమె ప్లాన్ చేసిందన్నారు. కానీ కేసు వత్తిడి వల్ల జూన్ 8వ తేదీన వాళ్లు సరెండర్ అయినట్లు పోలీసులు చెబుతున్నారు. ఈ కేసులో సోనమ్ భాయ్‌ఫ్రెండ్ రాజ్ కుష్వా గురించి బాధిత కుటుంబీకులు మౌనం వీడారు. సోనమ్ వద్ద రాజ్ పనిచేసేవాడని, వాళ్లు ఎక్కువగా ఫోన్‌లో మాట్లాడుకునేవాళ్లు అని రఘువంశీ సోదరుడు విపుల్ పేర్కొన్నారు. కానీ రాజ్ కుష్వాను ఎప్పుడూ చూడలేదని, కేవలం అతని గురించి విన్నట్లు విపుల్ తెలిపాడు. బహుశా రఘువంశీ మర్డర్ కేసులో సోనమ్ పాత్ర ఉండి ఉంటుందని విపుల్ తెలిపారు. కొత్త జంట ముందుగా గౌహతిలోని కామాఖ్యా ఆలయానికి వెళ్లాలని ప్లాన్ చేశారు. కానీ ప్లాన్‌ను మార్చుకుని ఎందుకు మేఘాలయా వెళ్లారో తెలియదని విపుల్ తెలిపాడు. హనీమూన్‌కు వెళ్లిన జంట అదృశ్యమైనా.. సోనమ్ ఎలా బ్రతికి ఉందన్న దానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మే 11వ తేదీన రాజా, సోనమ్‌లు పెళ్లి చేసుకున్నారు. మే 20వ తేదీన వాళ్లు హనీమూన్‌కు వెళ్లారు. ఆ తర్వాత రోజు వాళ్లు షిల్లాంగ్‌లో కనిపించారు. మే 23వ తేదీన పాపులర్ పిక్నిక్ స్పాట్‌కు వెళ్లారు. జూన్ రెండో తేదీన రఘువంశీ మృతదేహాన్ని గుర్తించారు. అక్కడ ఓ మచ్చుకత్తి దొరికింది. కానీ జూన్ 8వ తేదీ వరకు సోనమ్ ఆచూకీ చిక్కలేదు. చివరకు యూపీలో ఓ దాబా వద్ద ఆమెను పట్టుకున్నారు.

# నాలాలనూ వదలని కబ్జాలు

- ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ



**హైదరాబాద్, జూన్ 09 (జనంసాక్షి) :** నగరంలో నాలాల కబ్జాలపైనా ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 58 ఫిర్యాదులందగా ఇందులో 60 శాతానికి పైగా నాలాల కబ్జాలపైనే ఉన్నాయి. నగరంలో ఏ నాలాను పరిగణనలోకి తీసుకున్నా.. వాస్తవ వెడల్పునకు 50 శాతానికి పైగా కబ్జా అయినట్టు పలువురు పేర్కొన్నారు. నాలాలను పూర్తిస్థాయిలో విస్తరించినట్టయితే.. వరదలకు చాలావరకు అడ్డుకట్ట వేయవచ్చునని పలువురు పేర్కొన్నారు. నాలాలు పొంగి ఇళ్లలోకి, అపార్టుమెంట్ల సెల్లార్లలోకి వరద నీరు చేరి విలువైన వస్తువులు కరాబౌతున్నాయని పలువురు వాపోయారు. కార్లు నీట మునగడంతో తూకానికి అమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడితే కంటిమీద కునుకు లేకుండా గడపాల్సి వస్తోందని.. వరద ముంచెత్తిన తర్వాత మళ్లీ సాధారణ స్థితికి ఇళ్లను తీసుకురాడానికి రోజులు పడుతోందని వాపోయారు. రసూల్‌పురా వద్ద ప్యాట్నీ నాలా మాదిరే.. చికోటి గార్డెన్స్‌తో పాటు.. ప్రకాష్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద నాలా వెడల్పును పెంచాలని పలువురు ఫిర్యాదులో పేర్కొన్నారు. నాలాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కుల ఆక్రమణలపై ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య పరిశీలించారు.

# టీవీ చర్చలో మహిళలపై అసభ్య విమర్శలు

**యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్**

**సాక్షి కార్యాలయంపై అమరావతి మహిళల దాడియత్నం**


**మహిళల పట్ల గౌరవంగా ఉండాలని వెంకయ్య సూచన**




**విజయవాడ, జూన్9 (జనంసాక్షి) :** టీవీ చర్చలో అమరావతి మహిళలను వేశ్యయలతో పోల్చడంపై ఉద్రిక్తత కొనసాగుతోంది. ఈ క్రమంలో టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావును ఎపి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. హైదరాబాద్‌లోని జర్నలిస్టు కాలనీలో ఉన్న ఆయన ఇంటికి వెళ్లి శ్రీనివాసరావును అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుండి గుంటూరుకు తీసుకొస్తున్నారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ ... సాక్షిలో కొమ్మినేని నిర్వహించిన చర్చలో జర్నలిస్టు క్రిష్ణంరాజు చేసిన వ్యాఖ్యల పైన పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. దీనిపై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో రాజధాని రైతులు, మహిళలు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీనివాసరావును అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడ ఆటోనగర్‌లోని సాక్షి కార్యాలయం వద్ద అమరావతి మహిళలు ఆందోళనకు దిగారు. కార్యాలయం బోర్డును తొలగించారు. ఈ క్రమంలో సాక్షి యాజమాన్యం కార్యాలయం గేటుకు తాళాలు వేసింది. దీంతో మహిళా నేతలు గేటు ఎక్కి నిరసన తెలిపారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యల పట్ల జగన్, భారతి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని వాసులు, మహిళలు సాక్షి కార్యాలయంలోకి కోడిగుడ్లు విసిరారు. మరోవైపు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో సాక్షి దినపత్రిక కార్యాలయం వద్ద మహిళలు ఆందోళన చేశారు. తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్, తెలుగు మహిళలు ఇందులో పాల్గొన్నారు. సాక్షి కార్యాలయం బోర్డును కూల్చి నిరసన తెలిపారు. ఇదిలావుంటే అమరావతి మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. భూములిచ్చిన రైతులపై కొందరు నోరు పారేసుకోవడం దారుణమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి, సభ్యసమాజం సహించలేనివని చెప్పారు. ఎకరా భూమి ఉన్న రైతులు కూడా రాజధాని కోసం భూములిచ్చారని గుర్తుచేశారు. భవిష్యత్ తరాల కోసం వారు చేసిన త్యాగాలు నిరుపమానమైనవని కొనియాడారు. ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరమని, బాధ్యులైన ప్రతిఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వెంకయ్యనాయుడు కోరారు.

# శరవేగంగా రహదారుల నిర్మాణం

- జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలి
- రహదారుల నిర్మాణపై సమీక్షలో సిఎం చంద్రబాబు



**అమరావతి, జూన్ 9 (జనంసాక్షి) :** రాష్ట్రంలో శరవేగంగా రహదారుల నిర్మాణం జరగాలని సీఎం చంద్రబాబు అన్నారు. జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది 1,040 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్రంలో రోడ్లపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలని అన్నారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఏ రహదారి నిర్మాణమూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేశారు. ఎన్‌హెచ్ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.11,325 కోట్లతో 770 కిలోమీటర్ల రహదారులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. రూ.20,067 కోట్ల విలువైన 1,040 కిలోమీటర్ల రహదారి పనులు పూర్తి కావాలని సూచించారు. 1,307 కిలోమీటర్ల పొడవైన అత్యంత రద్దీ కలిగిన 18 రహదారుల డీపీఆర్ రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. మిగిలిన 8,893 కిలోమీటర్ల పొడవైన 242 రహదారుల ఫ్రీ విజబిలిటీ అధ్యయనాన్ని రెండు విడతల్లో చేపట్టాట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం సూచనల మేరకు అదనంగా యలమంచిలి - గాజువాక, గాజులమండ్యం శ్రీసిటీ రహదారుల్ని కూడా పీపీపీ విధానంలో అభివృద్ధి జరుగనుంది.

# మహిళలను కించపరిచేలా చర్చలా?

- బేషతుగా భారతి క్షమాపణలు చెప్పాలి
- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్




**చిత్తూరు, జూన్9 (జనంసాక్షి) :** అమరావతి మహిళలను కించపరిచేలా సాక్షి ఛానెల్‌లో చర్చలు దారుణమని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. అమరావతి మహిళలకు సాక్షి టీవీ ఛైర్‌పర్సన్ భారతిరెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం ఆమె చిత్తూరులో మీడియాతో మాట్లాడారు. రాజధానికి వ్యతిరేకంగా సాక్షి ఛానల్‌లో మాట్లాడటం అవమానకరమన్నారు. మహిళలను అవమానించడంపై జగన్ క్షమాపణ కోరితే సంతోషిస్తానని తెలిపారు. సాక్షి పత్రిక, ఛానెల్ ప్రజాసమస్యల్ని విస్మరించి వైకాపాకు ప్రచారం చేస్తున్నాయని, ప్రజా సమస్యల్ని విస్మరించిన మీడియా సంస్థగా సాక్షి చరిత్రకెక్కిందంటూ మండిపడ్డారు. రాజధాని అమరావతికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో క్షమాపణలు చెప్పడం వైఎస్ భారతీరెడ్డి బాధ్యత అని షర్మిల స్పష్టం చేశారు. వైఎస్ జగన్ క్షమాపణలు చెప్పడంలో తప్పులేదన్నారు. రాజధాని అమరావతికి వ్యతిరేకంగా మాట్లాడిన ఏ మాట కూడా క్షమించరానిదని ఆమె అభిప్రాయపడ్డారు. అమరావతిపై వ్యాఖ్యలను తాను ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఏపీ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని చెప్పారు. ఈ అంశంపై ఇప్పటి వరకు వైసీపీ కానీ, సాక్షి మీడియా కానీ క్షమాపణ చెప్పలేదని వైఎస్ షర్మిల గుర్తు చేశారు. ఇంకా ఆమె ఏమన్నారంటే.. ఏపీలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం కానీ.. ప్రస్తుత కూటమి ప్రభుత్వం కానీ కేంద్రంలోని బీజేపీని విమర్శించడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తేనే.. మరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు మంచి జరుగుతోందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు అయినా.. నేటికి ఒక్క విభజన హామీ కూడా నెరవేరలేదన్నారు. మోదీ అధికారంలో ఉన్న ఈ పదేళ్లలో ఒక్క విభజన హామీ అమలుపై ఒక్కరు కూడా పోరాటం చేయలేదని చెప్పారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370